اهدنا الصراط المستقيم

# శాంతిబాట

సంతోషమయ జీవనానికి మార్గదర్శి

సంపుటి 1 సంచిక 4 | నవంబర్ 2009 | రూ. 15/-

బీజగణితానికి (ALGEBRA) పితామహుడు ఎవరు?

జ్ఞానం కలవారు ఎవరికి భయపడతారు?

మానవశరీరంలో అద్భుత ప్రక్రియలు





قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ

చెప్పు : " ఆయనే అల్లాహ్! **ఒక్కడు**

اَللّٰهُ الصَّمَدُ

అల్లాహ్ ఎవరి అక్కరా లేనివాడు.

لَمْ يَلِدْ وَلَمْ يُوْلَدْ

ఆయనకు సంతానం లేదు మరియు
ఆయన ఎవరి సంతానమూ కాడు

وَلَمْ يَكُن لَّهٗ كُفُوًا اَحَدٌ

మరియు ఆయనతో పోల్చదగినది ఏదీ లేదు.

(ఖుర్'ఆన్ 112:1-4)

జిల్ ఖదా - జిల్ హిజ్జా హి.1430

# శాంతిబాట

మాసపత్రిక రూ. 15/-

సంపుటి 1 సంచిక 4 నవంబర్ 2009

2-8-31, కోటబజార్, సామర్లకోట 533 440

Phone:9347046090 Email:velugubaata@gmail.com

**1** **అరబీ భాషలో సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం:** ఖుర్ఆన్ గ్రంథ అధ్యయనానికి ప్రోత్సాహం - తఫ్సీర్ - ఖుర్ఆన్ వ్యాఖ్యాతల పరిచయం

**3** **ప్రపంచ శాంతిదూత 'ముహమ్మద్(స)' వారి బోధనలు, ఆచరణలు :** సమాజంలోని సమస్యలకు పరిష్కార మార్గం - ఈ నెల ప్రత్యేకం : చిన్ని సత్కార్యం - గొప్ప ఫలితం చిన్న చిన్న సత్కార్యాలు కదా! అని నిర్లక్ష్యం చేయకుండా, వాటిని చేస్తే పొందే అనుగ్రహం గురించి...

**6** **తిరిగి గూటికి :** ఏ సృష్టి ధర్మంతో బిడ్డ జన్మించిందో, తిరిగి ఆ ధర్మానికే చేరుకున్న సోదరుడు లేదా సోదరి గురించి (వారి మాటలలో). సోదరి ఫరీనా ఆలమ్ గురించి క్లుప్తంగా ...

**8** **ఖుర్ఆన్ మరియు సైన్స్ :** ఆల్‌జీబ్రా పితామహుడు - అల్-ఖ్వారిజ్మి గురించి ...

**11** **డార్విన్ సిద్ధాంతం - శాస్త్రీయ వాస్తవం కాదు :** సృష్టికర్త యొక్క అద్భుత సృష్టిపై శాస్త్రీయ వర్ణన. అవాస్తవాల ప్రచారంపై ఖండన - కంటిలో అద్భుతం (ఆఖరి భాగం)

**16** **జ్ఞానం - అజ్ఞానం :** జ్ఞానులమనుకొనే వారి అజ్ఞానాన్ని బయటపెట్టడం. ఖుర్ఆన్ వాక్యాల వక్రీకరణను ఖండించి, వివరించే ప్రయత్నం ....

**20** **నాస్తికుని ఓ ప్రశ్న :** ప్రతీ బిడ్డ పుట్టుక వెనుక మిలియన్ల కొద్దీ వీర్యకణాలు ఎందుకు వృధాగా పోతున్నాయి? - శాంతిబాట జవాబు

**23** **ధర్మసందేశ ప్రచారం :** ప్రస్తుతం సమాజంలో అనుసరిస్తున్న కొత్త పోకడల గురించి .... ఖుర్ఆన్ మరియు సున్నత్ వెలుగులో సందేశాన్ని అందించే విధానాల పరిచయం ...

**26** **ఇంటర్‌నెట్‌లో ఇస్లాం కబుర్లు :** 'పదాన్ని ఉపయోగించడం' - 'పదాన్ని ప్రత్యేకంగా చెప్పడం' గేరీ మిల్లర్ (అబ్దుల్ అహద్ ఉమర్)గారి మేథమెటిక్స్ మరియు లాజిక్ విషయాలు....

**30** **టెర్రరిజం :** టెర్రరిజానికి ఏ మతం పేరును అతికించకుండా, 'ఇస్లాం'నే అతికించి ముస్లిములనే టార్గెట్‌గా ఎందుకు పెట్టుకున్నారు? కనులు మూసుకున్న మీడియా యొక్క కనులు తెరిపించే ప్రయత్నం. 20వ శతాబ్దంలో జరిగిన కొన్ని తీవ్రవాద దాడుల వివరాలు - పరిశోధనాత్మక వ్యాసం

**33** **బాలబాలికలకు ప్రత్యేకం :** ఇస్లాం పరిచయం. పాఠ్య పుస్తకాలలో సైన్స్ డిస్కవరీల గురించి నేర్చుకున్న అసత్యాలను ఎత్తిచూపడం మరియు వాస్తవాల వివరణ

**35** **ఖుర్ఆన్‌ను అర్థం చేసుకుంటూ చదువుదాం :** నెలకు 24 అరబీ పదాల చొప్పున 30 నెలలలో ఖుర్ఆన్‌లోని 80 శాతం పదాలను నేర్పించాలని..

**36** **ముస్లిం యువత - ఆలోచించండి! :** గుడ్డి నమ్మకాలు

ఎడిటర్:
**ఎమ్‌డి. అతహరుల్లా**

**ఎడ్వయిజరీ బోర్డ్:**
డా॥ సలీమ్ పాషా
డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు
ఎమ్‌డి. అఫ్ఫాన్ ఉమ్రీ

**సహాయకులు:**
**వెలుగుబాట**
ఎడ్యుకేషనల్ సొసైటీ
మరియు
**ట్రూవిజన్**
ఎడ్యుకేషనల్ సొసైటీ
సభ్యులు

**Printed by**
Md. Athaharullah

**Published by**
Md. Athaharullah

**Owned by**
Velugubaata Educational Society
(R.No. 569/2008), Samalkot-533440
and
**Printed at**
'*Akash Industries*',G-14, Industrial Estate, Samalkot - 533440
and
**Published at**
2-8-31, Kota Bazar,
Samalkot - 533440,

**Editor:** Md. Athaharullah
Phone : 9347046090,
Email: velugubaata@gmail.com
RNI Title Code APTEL11019

ఈ పత్రికలో ప్రచురించిన వ్యాసాల గురించిగాని, లేదా ఇతర వివరాలకుగాని సంప్రదించండి

**డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు,** *M.Sc.,Ph.D.*
**Cell : 9491103017**

'శాంతిబాట' చందాదారులుగా చేరగోరువారు మీ పూర్తి ఎడ్రస్ మరియు ఫోన్ నెంబర్లతో సహా **రూ. 180/-** M.O. చేయవలసిన చిరునామా: **వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ**, 2-8-31, కోట బజార్, సామర్లకోట-533440

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ (అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో)

# అశాంతి

'అశాంతి' అనే పదం నుండి 'అ' అనే అక్షరాన్ని చెరిపేస్తే, అది సులభంగా 'శాంతి' అయిపోతుంది. మరి మన జీవితంలో కూడా ఇంత సులభంగా 'అశాంతి'ని 'శాంతి'గా మార్చుకోగలమా?

నిజమైన ఆరాధ్యుడు ఎవరో తెలుసుకుని, ఏ రోజైతే ఇస్లాం (శాంతి) ధర్మంలో నడక ప్రారంభమైనదో ఆ రోజే 'అశాంతి' దూరమై పోయి 'శాంతి'తో మనస్సు నిండిపోతుంది. ఇది అసాధారణమైన విషయమేమీ కాదు. ముహమ్మద్(స)వారి సమక్షంలో ఇస్లాం స్వీకరించిన వారి దగ్గరి నుండి నేటి నవముస్లిముల వరకూ ప్రతి ఒక్కరి నోట ఇదే మాట వినబడుతూ వస్తుంది.

10వ తరగతి చదివిన వారికి, 10వ తరగతి సిలబస్‌తోనే పరీక్ష పెట్టడం జరుగుతుంది. M.Sc. చదివేవానికి అతని సిలబస్‌లోనే పరీక్ష పెట్టడం జరుగుతుంది. వారు ఉత్తీర్ణులైతే ఇద్దరికీ ఒకేలాంటి ఉద్యోగాలు రావు కదా! వారి చదువును బట్టి, ఆ స్థాయికి సరిపోయే ఉద్యోగాలు మాత్రమే వస్తాయి. దైవవిశ్వాసం గలవారికి అల్లాహ్ కూడా వారి విశ్వాసబలానికి తగిన పరీక్షలనే పెడతాడు. వారు మోయలేని భారాన్ని వారిపై ఉంచడు. కాబట్టి మానసిక ప్రశాంతత కూడా వారి విశ్వాస బలస్థాయిపైనే ఆధారపడి ఉంటుంది. సంపూర్ణ విశ్వాసం గలవారికి సంపూర్ణ మానసిక శాంతి ఉంటుంది.

అయితే ఇక్కడ ఓ ముఖ్యవిషయాన్ని మర్చిపోకూడదు. విశ్వాసబలం పెరిగేకొద్దీ, అతనిని అధర్మం వైపు లాగడానికి షైతాన్ కూడా ప్రయత్నాలు ఎక్కువ చేస్తాడు. దైవవిశ్వాసి ప్రశాంతంగా లేకుండా చేయడానికి, మానసికంగా బాధించడానికి షైతాన్ చేసే ప్రయత్నాలలోని ఓ ప్రయత్నం ఏమిటంటే, ఇస్లాం ధర్మంపై, ఆ ఇస్లాం ధర్మాన్ని పాటించేవారిపై, అంతేకాకుండా వారు ఎంతగానో ప్రేమించే ముహమ్మద్(స)వారిపై చెడు ప్రచారం చేయించడం.

ఈ చెడు ప్రచారానికి ముస్లిములందరూ ఒకేలా స్పందించక పోవచ్చు. కొందరు వీటిని షైతాన్ చేష్టలుగా గుర్తించి వాటిని పట్టించుకోరు. ఇది ఎలాగంటే, ఖుర్'ఆన్ గ్రంథంపై పెద్దగా అవగాహనలేని వ్యక్తితో, 'ఈ చిన్ని సీసాలో అల్లాహ్ భూమిని ఉంచగలడా?' అని అడిగితే, సాధ్యం కాదని చెప్పవచ్చేమోగాని, ఖుర్'ఆన్‌పై అవగాహన ఉన్న వ్యక్తి మాత్రం, 'ఈ చిన్ని సీసాలో భూమినే కాదురా, మొత్తం విశ్వాన్నే అల్లాహ్ ఉంచగలడు' అని ప్రశ్న అడిగేవానికి 'షాక్' తగిలేలా సమాధాన మివ్వగలడు. కాబట్టి ఖుర్'ఆన్‌పై అవగాహన ఉన్నవారిలో కొందరు వీటిని పెద్దగా పట్టించుకోరు.

కొందరు కోపంతో, అటువంటి చెడుప్రచారం చేసేవారిని తీవ్రంగా శిక్షించాలని ఊగిపోతారు. మరికొందరయితే "అబ్బే! మేము ముస్లిములమే గాని, ఆధునిక భావాలున్న వాళ్ళము, మాకూ ఇస్లాంకు పెద్దగా సంబంధమేమీ లేదండి" అని (అ)నాగరికంగా తప్పించుకునేలా సమాధానమిస్తారు. వీరిది గోడమీది పిల్లివాటం. అయితే సున్నితమైన మరొక వర్గం ఉంది. వారు ఇలాంటి చెడు ప్రచారాన్ని తట్టుకోలేక తీవ్ర అశాంతికి గురిఅయ్యి, మత పెద్దల దగ్గరికెళ్ళి ఇలాంటివి ఆపించమని కోరతారు. సాధారణంగా ఆ పెద్దలు ఆ మాటలను పట్టించుకోరు. వారికి చీమ కుట్టినట్టు కూడా ఉండదు. ఇవన్నీ ఎప్పుడూ ఉండేవే అని కొట్టి పారేస్తారు. సమాధానం చెప్పలేకపోతున్నామనే బాధ అధికం కావడం వలన, ఇలాంటి సున్నితమైన వారిలోని అశాంతిని దూరం చెయ్యాలంటే వీరికి ఖుర్'ఆన్ మరియు హదీస్‌లపై సరియైన అవగాహన కలిగించాలి. అదే గనుక జరిగితే, వీరే స్వయంగా జవాబు చెప్పి, అటువంటి చెడు ప్రచారాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నిస్తారు.

'శాంతిబాట' ద్వారా సంతోషమయ జీవనానికి మార్గాన్ని పొందినవారు, వారి బాటలో ఎవరో వేసే ముళ్ళ కొమ్మలను సునాయాసంగా, ఏ హాని జరుగకుండా తొలగించగలుగుతారు. వారి ప్రవర్తన చూసి, ముళ్ళు విసిరిన వారు సిగ్గుపడాలి.

ఇలాంటి వారి కొరకే **'జ్ఞానం-అజ్ఞానం'**, **'నాస్తికుని ప్రశ్న'**, **'టెర్రరిజం'** శీర్షికలను అందించడం జరుగుతుంది. 'శాంతిబాట' పత్రిక అన్ని వర్గాల వారిని దృష్టిలో పెట్టుకుని తయారైంది.

మన సోదరుడు ఓ వస్తువును కొనడానికి షాపుకు వెళ్తున్నాడనుకోండి. 'జాగ్రత్త! డూప్లికేట్ (నకిలీ) వస్తువును కొనవద్దు. ఒరిజినల్ వస్తువయితే ఇలా వుంటుంది' అంటూ వివరించి జాగ్రత్తలు చెప్పి పంపితే, ఆ విషయంలో మన సంకల్పం ఏమై ఉంటుంది? 'జాగ్రత్త! బ్యాంకులో జేబుదొంగలుంటారు' అని చెబితే మన ఉద్దేశ్యం ఏమై ఉంటుంది? మనం ఇలా చెప్పడం వలన, ప్రతి వస్తువునూ నకిలీ వస్తువేమోనని అతను అనుమానించాలనా? లేక జాగ్రతపడి సరియైన వస్తువును కొంటాడనా? ప్రతీ మనిషిని జేబుదొంగేమోనని అనుమానించేలా చేసి, మనవాడిని భయపెట్టాలనా? లేక జేబుదొంగ నుండి జాగ్రత్త పడమనా? మనం ఏ విషయమూ చెప్పకపోతే ఎటువంటి అనుమానాలు లేకుండా హాయిగా, ప్రశాంతంగా ఉండేవాడు కదా! అని అనుకోవచ్చు. కాని మన సోదరునికి మేలు కలగాలని కోరుకోవడం మంచిదని మా భావన.

ఎవడో వేసిన అపనిందను మాత్రమే చెబితే, దానిగురించి తెలియని కొందరిలో అనుమానాన్ని కలుగజేసిన వారమవుతాం, నిజమే! కాని అదే విషయంపై మరికొందరిలో ఆలోచన మొదలవుతుంది. కాని ఆ అపనిందను పూర్తిగా తప్పు అని, ప్రామాణిక వాక్యాల ద్వారా మనం స్పష్టంగా వివరించగలిగేటప్పుడు మాత్రమే వాటిని మనం చెప్పవలసి ఉంటుంది. లేకపోతే వాటిని ప్రస్తావించడం సరికాదు.

హెల్మెట్ - స్కూటర్ నడిపేవానికి రక్షణ. కవచం - యుద్ధం చేసేవానికి రక్షణ. ఖుర్'ఆన్ మరియు హదీస్‌లపై అవగాహన - కపట ముస్లిముల నుండి మరియు దుష్ప్రచారకుల నుండి రక్షణ. ఖుర్'ఆన్ వాక్యాలను వక్రీకరించినప్పుడు, మరియు అనువాదలోపాలు జరిగినప్పుడు, వాటిని సవివరంగా చెప్పగలిగినప్పుడే, వాటిని 'శాంతిబాట'లో ఇన్షాఅల్లాహ్ అందిస్తాము - అనుమానాలను కలుగజేయడానికి కాదు, ఆలోచింపజేయడానికి మరియు **అశాంతిని దూరం చేయడానికే!**

**- శాంతిబాట టీమ్**



# అరబీ భాషలో సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

4

**ఖుర్'ఆన్ వ్యాఖ్యాతలు :**

ఖుర్'ఆన్ గ్రంథ అవతరణ పూర్తయిన కాలం నుండి ఇప్పటి వరకూ ఎందరో వ్యాఖ్యాతలు ఖుర్'ఆన్ గ్రంథంపై వ్యాఖ్యానాలు చేస్తూ వివరణలిచ్చారు. వారి నందరినీ ఈ శీర్షికలో పరిచయం చేయడం లేదు. అయితే ఈ శీర్షికయొక్క అవసరాన్ని బట్టి, కొందరి గురించైనా క్లుప్తంగా తెలియజేయవలసి ఉంది.

**తఫ్సీర్ ఇబ్నె జరీర్ :** ఈ తఫ్సీర్ యొక్క అసలు పేరు 'జామి అల్-బయాన్'. ఇబ్నె జరీర్‌గారి పూర్తి పేరు : అబూ జాఫర్ ముహమ్మద్ ఇబ్నె జరీర్. ఈయన హిజ్రీ శకం 310లో మరణించారు. ఈయన మంచి వ్యాఖ్యాత మరియు ముహద్దిస్ (హదీస్‌లపై మంచి ప్రావీణ్యం గలవారు). అంతేకాకుండా ఈయన చరిత్రకారులు. ప్రతీరోజూ 40 పేజీల చొప్పున 40 సంవత్సరాల పాటు నిరంతరంగా వ్రాసారని చెప్పబడుతుంది.

30 సంపుటాలతోనున్న ఈ తఫ్సీర్, తరువాతి కాలంలోని వ్యాఖ్యాతలకు ప్రాథమిక మూలం (source)గా ఓ మంచి స్థానాన్ని సంపాదించుకుంది. ఈయన విభిన్న విద్వాంసులను కూడా రిఫర్ చేసి ఆధారాలను అందించారు. కాని అందులో బలమైనవి (సహీహ్) మరియు బలహీనమైన ఉల్లేఖనాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఈ ఉల్లేఖనాల ద్వారా చెప్పబడిన ప్రత్యేక విషయంపై ఆధారపడలేము. ఈ తఫ్సీర్‌లో ఆయన యొక్క ముఖ్యోద్దేశం తనకు అందుబాటులో నున్న అన్ని ఉల్లేఖనాలని సేకరించి మనకి అందివ్వడం. ఆ విధంగా సమీకరించిన వాటిని తరువాత కాలం వారు ఉపయోగించు కోవడానికి వీలుగా పొందుపరచబడ్డాయి. ఉల్లేఖనాలలోని ఉల్లేఖకుల పరంపర (చైన్)ను పూర్తిగా ఇవ్వడంతో, వారి వివరాలను పరిశోధించి, అవి బలమైనవో లేదా బలహీనమైనవో తెలుసుకునే వీలును కల్పించారు.

**తఫ్సీర్ ఇబ్నె కసీర్ :** ఈ తఫ్సీర్ చాలామందికి సుపరిచితం. ఈ తఫ్సీర్ అందించిన వారి పూర్తి పేరు: హాఫిజ్ ఇమాదుద్దీన్ అబూ అల్-ఫిదా ఇస్మాయిల్ **ఇబ్నె కసీర్** అద్దమాష్కి అష్షఫీ. ఈయన హిజ్రీ శకం 774లో మరణించారు. ఈయన ఆ కాలపు ఘనత పొందిన పరిశోధక విద్వాంసుడు. ఈ తఫ్సీర్ 4 సంపుటాలుగా వెలువడింది. తఫ్సీర్ ఇబ్నె కసీర్ Abridged Version ఇంటర్‌నెట్‌లో అందుబాటులో ఉంది ఇంటర్‌నెట్ సదుపాయం గలవారు ఈ తఫ్సీర్‌ని ఫ్రీగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ తఫ్సీర్‌లో వివరణలతో కూడిన ఉల్లేఖనాలకు ఎక్కువ ప్రాముఖ్యత నివ్వడం జరిగింది. హదీస్ నిపుణుడిగా విభిన్న ఉల్లేఖనాలపై ఈయన వ్రాసిన ప్రత్యేకాంశం కూడా ఈ తఫ్సీర్‌లో ఉంది. ఈ దృక్కోణంలో చూస్తే తఫ్సీర్ పుస్తకాలన్నింటిలో ఈ పుస్తకానికి విశిష్ఠ స్థానముంది.

**తఫ్సీర్ అల్-ఖుర్తుబీ :** ఈ తఫ్సీర్ పేరు అల్-జామి' లి-అహ్‌కామ్ అల్-ఖుర్'ఆన్. వ్యాఖ్యాత వివేకవంతుడైన వ్యాసకర్తే కాకుండా అండలూశియా (స్పెయిన్) విద్వాంసుడు అబూ అబ్దుల్లాహ్ ముహమ్మద్ బిన్ అహమద్ అబి బక్ర్ బిన్ ఫరా అల్-ఖుర్తుబీ. ఈయన హిజ్రీ శకం 671లో మరణించారు.

ఆయత్‌లపై వివరణ, కష్టతరమైన పదాలపై పరిశోధన, అక్షరాలపై వాడే గుర్తుల వర్ణన మరియు అద్భుతమైన శైలి ఈ తఫ్సీర్ ప్రత్యేకత. ఈ తఫ్సీర్ 12 సంపుటాలతో పదే, పదే ప్రచురించబడింది.

**అత్తఫ్సీర్ అల్-కబీర్ :** ఇమామ్ ఫక్రద్దీన్ అల్-రాజీ వ్రాసిన తఫ్సీర్. ఈయన హిజ్రీ శకం 606లో మరణించారు. ఈ తఫ్సీర్ పేరు : మఫాతిహ్ అల్‌గైబ్. కాని అందరికీ బాగా సుపరిచితమైన పేరు : తఫ్సీర్ అల్ కబీర్. వివేకంతోనూ, పాండిత్యంతోనూ నకిలీ తెగలపై చేసిన చర్చలు కూడా ఈ తఫ్సీర్‌లో పొందుపరచడం జరిగింది. ఈ తఫ్సీర్ ఖుర్'ఆన్ గ్రంథానికి అసమానమైన తాళపు చెవిలాంటిది. ఆహ్లాదకరమైన విధానంలో ఖుర్'ఆన్ యొక్క అర్థాలను స్పష్టంచేస్తూ, ఖుర్'ఆన్ వాక్యాల మధ్య పరస్పర సంబంధాలను (లింక్స్‌ను) ఏర్పాటుచేయడం మెచ్చుకోదగిన విషయం.

ఈ తఫ్సీర్‌లోని సూరహ్ అల్-ఫతహ్ వరకూ ఈయనే వ్రాశారు. ఆ తరువాతి భాగాన్ని పూర్తిచేయలేక పోయారు. ఈ సూరహ్ నుండి చివరి వరకూ పూర్తి చేసినది ఖాదీ షిహబుద్దీన్ బిన్ ఖలీల్ అల్-ఖాల్లీ అద్దిమాష్కి లేదా షేఖ్ నజ్మ్ అద్దీన్ అహమద్ బిన్ ముహమ్మద్ అల్-ఖమూలీగాని వ్రాసి ఉండవచ్చు.

ఆయన కాలంలోని నకిలీ తెగలపై జరిగిన సుదీర్ఘ చర్చను ఈ తఫ్సీర్‌లో ఇవ్వడం వలన, కొంతమంది 'ఇందులో అంతా ఉంది తఫ్సీర్ తప్ప' అని కామెంట్ చేశారు. కాని అలా కామెంట్ చేయడం ఘోర అన్యాయమే! ఖుర్'ఆన్ అర్థాల యొక్క విశ్లేషణకు సంబంధించినంత వరకూ ఈ తఫ్సీర్, మిగతా తఫ్సీర్‌లలో ఓ విశిష్ఠ స్థానాన్ని పొందింది.

**తఫ్సీర్ అల్ బహ్రి అల్ ముహీత్** : అల్లమా అబూహయ్యాన్ అల్ ఘరనాతీ అల్-అండలూసి వ్రాశారు. ఈయన హిజ్రీ శకం 754లో మరణించారు. ఇతర ఇస్లామీయ రంగాలలో ప్రావీణ్యాన్ని సంపాదించడంతోపాటు, వాక్య నిర్మాణం, అలంకార శాస్త్రంపై మంచి పట్టు సాధించిన వ్యక్తి ఈయన. అందుకే వాక్యనిర్మాణం, అలంకార శాస్త్రంలో ఈ తఫ్సీర్ తడిచినట్లుంటుంది. ప్రతీ ఆయత్ యొక్క పదాలపైనా, వాటి నిర్మాణాల లోని తేడాలపైనా, వాగ్ధాటిపైనా పరిశోధనాత్మకమైన శ్రద్ధ తీసుకోబడింది.

ఈ విధంగా ప్రతీ తఫ్సీర్ ఓ ప్రత్యేకమైన విశిష్ఠతను కలిగి ఉంది. ఈ వ్యాఖ్యాతల ఉద్దేశ్యం, సామాన్యులకు ఖుర్'ఆన్ గ్రంథాన్ని సాధ్యమైనంత సులభంగా అర్ధం అయ్యేలా వివరించడం.

ఎంతైనా వీరంతా మనుష్యులే. మానవ తప్పిదాలు సహజం. ఈ వ్యాఖ్యాతల తఫ్సీర్‌లతోపాటు, గత శతాబ్దంలోని వ్యాఖ్యాతల తఫ్సీర్‌లను కూడా తీసుకుని, నేడు మనచుట్టూ ఉన్న సమకాలీన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వాటి ద్వారా ఖుర్'ఆన్ గ్రంథంపై అవగాహన కల్పించడానికి, ఆ గ్రంథంపై పరిశోధనాత్మకమైన ఆలోచనలను కలిగేలా జేయాలని అల్లాహ్ పేరుతో ప్రయత్నం మొదలైంది.

విచారకరమైన విషయమేమిటంటే, ఫలానా వ్యక్తి వ్రాసిన తఫ్సీర్‌లో ఏదో ఒక తప్పు ఉన్నంత మాత్రాన ఆ తఫ్సీర్‌ను చదవకుండా దూరంగా ఉంచడం సరియైన పద్ధతి కాదు. అన్నీ చదువుదాం! ఖుర్'ఆన్‌కి మరియు ముహమ్మద్(స)వారి బోధనలకు వ్యతిరేకంగా పొరపాటున ఏ భాగమైనా లేదా వాక్యమైనా ఉంటే, వాటిని వదిలేద్దాం!

ఈ శీర్షిక గురించి మేము కొన్ని తఫ్సీర్‌లను చదువుతుంటే, మాకు కలిగిన అనుభూతిని మాటలలో వివరించలేము. అంత గొప్పగా వివరించారు. ఈ తఫ్సీర్‌లన్నింటి సారాన్ని, సులభంగా అర్ధమయ్యే విధంగా, మన రాష్ట్ర ప్రజలను, వారి చుట్టూ ఉండే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, అందించాలని అల్లాహ్ పేరుతో ప్రయత్నిస్తున్నాము.

మేము విషయాలను ఏ తఫ్సీర్లనుండి గ్రహించామో, ఆ తఫ్సీర్ల గురించి తప్పనిసరి పరిస్థితులలో తప్ప చర్చించదలచుకోలేదు. ఈ శీర్షికలో మా పాఠకులకు నచ్చే వ్యాఖ్యానాలను ఎవరు చేశారో, వారికి అల్లాహ్ శ్రేయోశుభాలను అనుగ్రహించాలని కోరుకుంటున్నాము.

వచ్చే సంచిక నుండి ఖుర్'ఆన్ గ్రంథంపై ఎందరో వ్యాఖ్యాతల వ్యాఖ్యాన సారం మీకందించబడుతుంది. ఇన్షా అల్లాహ్!

**"దీని (ఈ ఖుర్'ఆన్) అవతరణ అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత తరపునుండి జరిగింది. ఇదొక గ్రంథం. దీని ఆయత్ (సూచన)లు తెలివిగల వారి కొరకు, అరబ్బీ భాషలో స్పష్టమైన ఉపన్యాసం (ఖుర్'ఆన్)గా వివరించబడ్డాయి"** (ఖుర్'ఆన్ 41:2,3)

**"ఇవి వివేకంతో నిండి ఉన్న గ్రంథ ఆయత్(సూచన)లు. సజ్జనులకు మార్గదర్శకత్వమూ మరియు కారుణ్యమూ ఉన్నాయి"** (ఖుర్'ఆన్ 31:2,3)

ప్రతీ మనిషి, ప్రతీ విషయానికి సంబంధించి ఎటువంటి గైడెన్స్ (మార్గదర్శకత్వం) కావాలనుకున్నా సరే, అది ఖుర్'ఆన్ గ్రంథంలో లభిస్తుంది. ఇంతకంటే మనకేమి కావాలి?

ఖుర్'ఆన్ వంటి అద్భుతమైన బహుమతిని మనకు ఇవ్వడమే కాకుండా, మన హృదయాలకు ఖుర్'ఆన్‌ను తట్టుకోగలిగే శక్తిని అనుగ్రహించాడు అల్లాహుతాలా.

**"ఒకవేళ మేము ఈ ఖుర్'ఆన్‌ను ఏ పర్వతంపైనైనా అవతరింపజేసి ఉంటే, అల్లాహ్ భయంవల్ల అది అణిగి బ్రద్దలై పోవటాన్ని నీవు చూసి ఉంటావు. మరియు బహుశా ప్రజలు ఆలోచిస్తారని, ఇలాంటి దృష్టాంతాలను మేము వారి ముందు పెడుతున్నాము"** (ఖుర్'ఆన్ 59:21)

ఖుర్'ఆన్ గ్రంథంలోని పదాలు పర్వతాలను తునాతునకలు చేసేస్తాయి. కాని అల్లాహుతాలా ఆ మాటలను మనం నేర్చుకునేలా, వాటి ప్రకారం మనం నడుచుకునేలా, ఇతరులకు వాటిని అందజేసేలా మనకు ఓ గొప్ప అవకాశాన్నిచ్చారు.

పర్వతాల శక్తితో పోల్చుకోదగిన శక్తి మన హృదయాలకు ఉందా? అలాంటి శక్తినిచ్చిన అల్లాహ్‌కు మనం ఎంత కృతజ్ఞులుగా ఉండాలి!

కాబట్టి మనం ప్రతీరోజూ ఖుర్'ఆన్ గ్రంథాన్ని అర్ధం చేసుకుంటూ చదువుదాం!

**"... ఇప్పుడు ఈ జ్ఞాపికను (ఖుర్'ఆన్‌ను) నీపై అవతరింపజేసింది, వారి వద్దకు అవతరింపజేయబడిన దానిని వారికి నీవు స్పష్టంగా వివరించడానికి మరియు బహుశా వారు ఆలోచిస్తారేమోనని!** (ఖుర్'ఆన్ 16:44)

**''మరియు మేము ఈ గ్రంథాన్ని (ఖుర్'ఆన్‌ను) నీపై అవతరింపజేసింది, వారు విభేదాలకు గురి అయిన విషయాన్ని వారికి నీవు స్పష్టం చేయటానికి మరియు విశ్వసించే జనుల కొరకు మార్గదర్శకత్వం గానూ మరియు కారుణ్యం గానూ ఉంచటానికి!"** (ఖుర్'ఆన్ 16:64)

ప్రపంచవ్యాప్తంగా ఎందరో సోదరులు, ఇస్లాం ధర్మాన్ని అందరికీ అందజేసే విషయంలో వారి శక్తికి తగ్గట్లు కృషి చేస్తున్నారు. అలాంటి కొందరు సోదరులు వారు తఫ్సీర్‌లపై చేసిన వర్క్‌ని ఉపయోగించుకునే అవకాశాన్ని మాకు కల్పించారు. దానికి ప్రతిఫలంగా వారు మా నుండి కోరిన దేమిటంటే, వారి కొరకు అల్లాహ్‌కు దువా చేయమని. మేము అల్లాహ్‌కు దువా చేస్తున్నాము. మా పాఠకులను కూడా దువా చేయమని మనవి చేసుకుంటున్నాము.

ప్రపంచ శాంతి దూత

# ముహమ్మద్ (స) వారి

సన్మార్గ బోధకుడు
నాయకుడు
ఆదర్శనీయుడు

**బోధనలు ఆచరణలు**

మంచిగా మానవత్వంతో బ్రతకమనే హితబోధను ప్రతి మనిషి తన ఊహతెలిసిన దగ్గరనుండి వింటూనే ఉంటాడు. అయితే ఏది మంచి? ఏది చెడు? కొంతమంది తమ దృష్టిలో ఫలానా విషయం మంచిది అని సమర్ధిస్తారు. అదే విషయాన్ని మరికొందరు పూర్తి చెడుగానూ తీసుకుంటారు. అంతెందుకు, ఒకే మనిషిలో ఒకే పనిపై, తన జీవితంలోని వివిధ దశలలో వేర్వేరు అభిప్రాయాలు జనిస్తాయి. నిజంగా మంచి చెడులపై మనుషులయొక్క వ్యక్తిగత అభిప్రాయాలనే గనుక పరిగణనలోకి తీసుకుంటే, అన్ని పనులూ మంచి పనులే. అలాగే అన్నీ కూడా చెడ్డపనులే అవుతాయి.

కేజీ బరువున్న వస్తువును, ప్రపంచంలో ఎక్కడకు తీసికెళ్లినా అది కేజీ బరువే ఉంటుంది. అలాగే కొలతలకు కూడా ప్రపంచవ్యాప్తంగా ఒకటే ప్రమాణముంది.

మరి మనిషి జీవనానికి లేదా ఆచరణకు ప్రపంచవ్యాప్తంగా అలాంటి ఓ ప్రమాణం లేదా? ప్రపంచంలోని ఏ మారుమూలనుండి ఏ వ్యక్తిని తీసుకున్నా, అతని శారీరక నిర్మాణం, అతని అవయవాల పనితీరు తదితర అంశాలన్నీ మిగతా ప్రాంతాలలోని మనుషులలాగే ఒకే విధంగా ఉంటాయి కదా!

మనిషి అనే ఈ జీవయంత్రాన్ని తయారుచేసి, దానికి అవసరమైన ప్రోగ్రామింగ్‌ను చేసిన సృష్టికర్తకే తెలుసు - ఈ మనిషికి ఏది మంచి చేస్తుందో, ఏది చెడు చేస్తుందోనన్న విషయం.

మంచి చెడుల ప్రమాణాలు ఖుర్'ఆన్‌లో ఉన్నాయి. అయితే ఆ ప్రమాణాల ప్రకారంగా ఎటువంటి సందేహానికి లోనవకుండా ఉండేందుకు ముహమ్మద్(స) మనందరి శిక్షణకై ఎన్నో విషయాలను ఆచరించి చూపారు. ఖుర్'ఆన్ యొక్క ఆదేశాల ప్రకారంగా దైవప్రవక్త ముహమ్మద్ (స)ఆచరించిన పనులను మరియు ఆయన యొక్క ప్రవచనాలను హదీస్‌లు అంటారనే విషయం చాలామందికి తెలుసు. సమకాలీన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వేల సంఖ్యలో ఉన్న హదీసులలోని కొన్ని హదీసులను ఎన్నుకొని ఈ శీర్షిక ద్వారా ఇన్షాఅల్లాహ్ అందిస్తూ ఉంటాము.

---

**ప్రారంభ సంచికలో సుందర సమాజ స్థాపనలో 'విద్య' యొక్క ప్రాముఖ్యతను ముహమ్మద్(స) బోధనల ద్వారా వివరించడం జరిగింది. ఆ బోధనలను అర్థం చేసుకుని, ముస్లిములు తొలి యూనివర్శిటీ స్థాపకులుగా, ఆధునిక సైన్స్‌కి వ్యవస్థాపక శాస్త్రవేత్తలుగా ఉన్నతస్థితికి చేరుకున్నారు. ఆ పూర్వ వైభవం మరలా రావాలంటే హదీసు జ్ఞానమెంత అవసరమో తెలియజేయడం జరిగింది. గత రెండు సంచికలకు ఎన్నుకున్న విషయం 'వడ్డీ'. సమాజాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో 'విద్య'కు ఎంత ప్రాముఖ్యత ఉందో, సమాజాన్ని సర్వనాశనం చేయగల సామర్థ్యం అంతకంటే ఎక్కువగా 'వడ్డీ'కి ఉంది. ఈ సంచికలో సులభంగా ఆచరణకు సాధ్యమయ్యే చిన్న పనులద్వారా గొప్ప ఫలితాన్ని సాధించగలమనే శుభవార్తను అందిస్తున్నాము.**

**4**

## చిన్న సత్కార్యం - గొప్ప ఫలితం

حَدَّثَنَا يَحْيَى بْنُ يَحْيَىٰ قَالَ : قَرَأْتُ عَلَىٰ مَالِكٍ عَنْ سُمَيٍّ، مَوْلَىٰ أَبِي بَكْرٍ، عَنْ أَبِي صَالِحٍ، عَنْ أَبِي هُرَيْرَةَ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ : ((بَيْنَمَا رَجُلٌ يَمْشِي بِطَرِيقٍ، وَجَدَ غُصْنَ شَوْكٍ عَلَىٰ الطَّرِيقِ، فَأَخَّرَهُ، فَشَكَرَ اللهُ لَهُ، فَغَفَرَ لَهُ)).

అబూహురైరా(రజి) ఉల్లేఖనం ప్రకారం అల్లాహ్ యొక్క సందేశహరులు (ముహమ్మద్-స) ఇలా అన్నారు: "ఓ వ్యక్తి దారిన పోతుండగా, మార్గంపై ఓ ముళ్ళ కొమ్మను చూశాడు. దానిని తీసివేశాడు. దానిని (ఆ సత్కార్యాన్ని) అల్లాహ్ మెచ్చుకొని, అతనిని క్షమించాడు."

**(సహీహ్ ముస్లిమ్, నెం. 6669, సంపుటి 6, అధ్యాయం 36)**

حَدَّثَنَاه أَبُو بَكْرِ بْنُ أَبِي شَيْبَةَ : حَدَّثَنَا عُبَيْدُ اللهِ : أَخْبَرَنَا شَيْبَانُ عَنِ الْأَعْمَشِ، عَنْ أَبِي صَالِحٍ، عَنْ أَبِي هُرَيْرَةَ عَنِ النَّبِيِّ ﷺ قَالَ : ((لَقَدْ رَأَيْتُ رَجُلًا يَتَقَلَّبُ فِي الْجَنَّةِ، فِي شَجَرَةٍ قَطَعَهَا مِنْ ظَهْرِ الطَّرِيقِ، كَانَتْ تُؤْذِي النَّاسَ)).

అబూహురైరా(రజి) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త(స) ఇలా చెప్పారు: "ప్రజలకు ఇబ్బందిని కలిగించే మార్గంలోని చెట్టును నరికినందుకు గాను, స్వర్గంలో ఆనందిస్తున్న ఓ మనిషిని నేను చూశాను".

**(సహీహ్ ముస్లిమ్, నెం. 6671, సంపుటి 6, అధ్యాయం 36)**

పై హదీస్‌ను చదివాక కొంతమంది పాఠకులకు ఓ అనుమానం రావచ్చు - 'ఇంత చిన్న పనికే స్వర్గం లభిస్తుందా?' అని.

అంటే దీనర్థం ముళ్ళకంపలు పడిఉన్న రోడ్‌లు ఎక్కడున్నాయా? అని వెతికి, అలాంటి ఓ ముళ్ళ కంపను అక్కడినుండి తొలగించి, 'నాకు స్వర్గం లభించేసింది' అనే భరోసాతో, మిగిలిన జీవితమంతా ఏ సత్కార్యాలు చేయనవసరం లేదని భావించమని కాదు సుమా!

ఈ హదీస్‌లో ఎంతో హితబోధ ఉంది. ఈ హదీస్ చూడటానికి చిన్న హదీస్‌లా కన్పిస్తున్నా, ఇందులోనున్న భావాన్ని సరిగ్గానూ, స్పష్టంగానూ అర్థం చేసుకోగలిగితే, మన కళ్ళకున్న మసక తొలగిపోయి 'శాంతిబాట'ను చూడగలుగుతాము.

స్వర్గాన్ని పొందడం సామాన్య విషయం కాదు. ఈ భూమిపై అల్లాహ్ మనకోసం ఏర్పాటు చేసిన పరీక్షలో పాసయితేనే స్వర్గం. అందుకొరకు ఏమి చేయాలి?

1. అల్లాహ్‌ను ఏకైక ఆరాధ్యునిగా మనస్ఫూర్తిగా విశ్వసించాలి. 2. అల్లాహ్‌కు, ఆయన ప్రవక్త(స)కు విధేయత చూపాలి. 3. అల్లాహ్ నిషేధించిన వాటి జోలికి పోకూడదు. 4. వడ్డీ తినకూడదు. 5. అబద్ధాలకు దూరంగా, అశ్లీలానికి దూరంగా, మధ్యపానానికి దూరంగా ఉండాలి. 5. సలాత్, సౌమ్, జకాత్ విధులను నిర్వర్తించాలి. 6. తల్లిదండ్రుల యెడల, సంతానం యెడల, పొరుగువారి యెడల మనపై నున్న బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి.

మన నిత్య జీవితంలో ఇలాంటివెన్నో సత్కార్యాలు చేస్తూ, అల్లాహ్ యొక్క క్షమాపణను, ప్రసన్నతను పొందగలిగితే స్వర్గం లభిస్తుంది.

స్వర్గం పొందాలంటే ఇవన్నీ చేయాలి కదా! ఓ ముళ్ళ కంపను నడిచే దారిలో నుండి తీసివేసినందుకే స్వర్గం లభిస్తుందా? ఈ హదీస్ ద్వారా రోడ్డుకడ్డంగా పడివున్న ముళ్ళకంపలను తీసినవారందరికీ స్వర్గాన్ని ఇస్తానని అల్లాహ్ వాగ్దానం చేసారని భావించకూడదు.

కాని అల్లాహ్ క్షమాపణ పొందటానికి, అనుగ్రహం పొందటానికి చిన్న చిన్న పనులు కూడా అల్పమైనవి కాదు అనే సత్యాన్ని ఈ హదీస్ ద్వారా మనం తెలుసుకోవాలి.

ఇక్కడ ముళ్ళ కంపను అల్లాహ్ యొక్క దాసుడు ఎందుకు తొలగించాడు? తన తోటివారికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకే కదా! **ఈ సంకల్పం చిన్నది కాదు, నిజానికి చాలా అమోఘమైనది**. సుందర సమాజ స్థాపనకు గట్టి పునాది. తన తోటివారికి ఇబ్బంది కలుగకుండా ప్రవర్తించే వారు నిజంగా ఈ లోకంలో కూడా, ఇన్షాఅల్లాహ్, ఎంతో గౌరవాన్ని పొందగలుగుతారు.

కాబట్టి మనం ఇలాంటి ఏ చిన్నపనిని కూడా అశ్రద్ధ చేయకుండా అల్లాహ్ పేరుతో తోటివారి ఇబ్బందిని దూరంచేసే సంకల్పంతో చేస్తే, వాటిలో ఏదో ఒక పనికి మనకు పరలోకంలో స్వర్గ శుభవార్త అందే అవకాశముందని ఈ హదీస్ ద్వారా తెలుస్తుంది.

అవకాశం లేనప్పుడు ఏమీ చేయలేకపోవచ్చు. కాని ఈ హదీస్ ద్వారా మనకి చాలా అవకాశాలున్నాయని తెలుస్తుంది.

కాని ఇలాంటి ఓ మంచి అవకాశాన్ని మనమెందుకు వదులుకోవాలి? ఇప్పటివరకూ జరిగిందేదో జరిగిపోయింది. ఈ రోజునుండి ప్రతీ చిన్న పనిని హదీస్‌లో చెప్పిన విధంగా ఓ మంచి నియ్యత్ (సంకల్పం)తో చేయడానికి ఇన్షా అల్లాహ్, నిర్ణయం తీసుకుందాం.

అయితే, ఆ చిన్న పనులేమిటి?

మనకు తెలిసిన అలాంటి కొన్ని పనుల గురించి ఇక్కడ మాట్లాడుకుందాం.

ఈ రోజుల్లో అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌస్‌లు అన్ని చోట్లా కడుతున్నారు. ఇలాంటి ఇళ్ళల్లో మొదటి అంతస్థు (ఫస్ట్ ఫ్లోర్)లో ఉంటున్నవారు, ఇల్లు తుడిచిన తరువాత, ఆ చెత్తను పైనుండే రోడ్డు పైకి విసిరేస్తున్నారు. ఆ చెత్త గాలికెగిరి క్రిందనున్న వారికి ఇబ్బందిని కలిగిస్తుంది. అల్లాహ్ చూస్తున్నాడనే విషయాన్ని మరచిపోయి, క్రిందనున్నవారు బయటలేని సమయంలో ఇలా విసురుతుంటారు.

మనకి మన శుభ్రతే ముఖ్యం. మన శుభ్రత మరొకరి పరిసరాలను అపరిశుభ్రం చేయడం చిన్న తప్పుగా అనిపించవచ్చేమోగాని, అది సామాజిక ఆరోగ్యాన్ని పాడుచేసే స్లోపాయిజన్.

ఇది చిన్నపని అనుకుని ఎవరైనా చేస్తూ ఉంటే, ఇకనుండి ఈ చిన్నపనిని మానుకోవాలి.

స్కూటర్లుగాని, కార్లుగాని పార్క్ చేసి ఉన్నప్పుడు, వాటికి అడ్డంగా వాటి వెనుక మరొకడు పార్క్ చేసి వెళ్ళిపోతాడు. తన వలన మరొకరికి ఇబ్బంది కలుగుతుందన్న ధ్యాసే ఉండదు.

ప్రక్కింటిలో గుండె జబ్బున్న వారుంటే, పెద్దగా శబ్దాలు చేయడం వంటివి చేయకుండా ఉండటమే కాకుండా, ఎదుటివారి మానసిక ప్రశాంతతను దూరం చేసే ఏ చిన్న పనినైనా చేయకుండా ఉండేలా ప్రయత్నించాలి.

కుళాయి నీళ్ళు పోతూ ఉంటే కుళాయిని కట్టివేయడం, క్యూలో ఉన్నప్పుడు అవకాశం దొరికింది కదా అని మధ్యలో దూరకుండా క్యూ పద్ధతని పాటిస్తే, అవి చిన్నవైనప్పటికినీ తోటి వారి ప్రేమను పొందేలా చేస్తాయి.

ఇంతకు పూర్వం ఇటువంటి ఇబ్బందికరమైన పనులను చేసిన వారెవరైనా, ఇకనుండి వాటిని చేయడం మానివేస్తే, ఇన్షా అల్లాహ్, వారి జీవితంలో ఓ గొప్పమార్పు రావడాన్ని వారే స్వయంగా గమనించ గలరు. మానసికంగా హాయిని పొందగలుగుతారు. పొరుగువారికి ఇబ్బంది కలిగే ప్రతీ చిన్నపనికి దూరంగా ఉండటం వలన అల్లాహ్ దాసులు స్వర్గానికి దగ్గరయ్యే అవకాశం ఉంది, ఇన్షా అల్లాహ్. ఈ అవకాశాన్ని మనం అసలు జారవిడుచుకోకూడదు.

**"సత్కార్యం చిన్నదే - కాని ఫలితమే చాలా గొప్పది"**

ఎంతో కష్టపడి లేదా ఎంతో త్యాగం చేసి ఓ మనిషి ప్రాణాన్ని కాపాడితే, అది చాలా పెద్ద విషయం. అదే పదిమంది మనుష్యుల ప్రాణాలను కాపాడితే, అది ఇంకా చాలా పెద్ద విషయం. వీరోచితంగా పోరాడి సంఘ విద్రోహక శక్తులనుండి ప్రజలను కాపాడితే, చాలా చాలా గొప్ప విషయం.

ఇలాంటివే అయినప్పటికిని, వీటికి భిన్నంగా ఉండే వేరే విధమైన

సత్కార్యాలు: ఓ నావలో పదిమంది ప్రయాణిస్తుండగా, నావకు రంధ్రం పడటాన్ని గమనించి సమయస్ఫూర్తితో వెంటనే ఆ రంధ్రాన్ని మూసేసి, నావలో ప్రయాణిస్తున్న తోటివారి ప్రాణాలను కాపాడితే, అది పై విషయాల వలే పెద్ద విషయమా? లేక చిన్న విషయమా? ఇతను కూడా ఓ పదిమంది ప్రాణాలను కాపాడాడు కదా!

రైలు పట్టాలు తొలగిపోవడం చూసి, ఏదో రూపంలో ఆ ట్రెయిన్‌ని ఆపేలా చేసి, ట్రెయిన్‌లోని వందల సంఖ్యలోనున్న ప్రయాణీకులను ఎవరైనా కాపాడితే, అతను చేసిన పని కూడా చాలా గొప్పదే కదా!

అయితే ఈ విధంగా కాపాడటంలో ఫైటింగ్‌లు లేవు, త్యాగాలు లేవు, రక్తం చిందలేదు. కాని ఫలితం ఎన్నో వందల మంది ప్రాణాలు కాపాడబడ్డాయి.

పైన చెప్పుకున్న వివిధ రకాల పనులలో చాలా వ్యత్యాసం ఉన్నప్పటికినీ, ఫలితం మాత్రం ఒకటే! కాబట్టి చిన్న, చిన్న సత్కార్యాలు అల్పమయినవి కావు. ఒకొక్కసారి అవే మనం ఊహించని అతి పెద్ద బహుమానాన్ని పొందేలా చేయవచ్చు.

ఆ బహుమానం మనం దేనినుండి పొందగలమో తెలియదు కాబట్టి, ఏ ఒక్క చిన్న సత్కార్యాన్ని వదలకుండా, ఇన్షా అల్లాహ్, చేస్తూ ఉందాం!

**మీ వలన మీ తోటివారికి ఎదురయ్యే ఇబ్బందులను తెలుసుకోండి. ఆ ఇబ్బందులను ఇకముందు వారికి కలుగకుండా ఉండేందుకు జాగ్రత్త పడండి. ఇన్షా అల్లాహ్! వాటిలో ఏదో ఒకటి మిమ్మల్ని అల్లాహ్ క్షమాపణను పొందేలా చేయవచ్చు.**

**మన సమాజానికి, మన దేశానికి మన వలన ఎటువంటి ఇబ్బందీ కలుగకుండా, ఒకవేళ ఎవరివల్లనైనా అటువంటి ఇబ్బంది కలుగుతుంటే, ఆ ఇబ్బందిని తొలగించడానికి, ఇన్షా అల్లాహ్, ప్రయత్నిద్దాం. అల్లాహ్ మన సత్కార్యాలన్నీ స్వీకరించుగాక! (ఆమీన్)**

## హదీస్‌లపై అపోహలు 2

హదీస్‌లను తెలుగులో అనువదించినప్పుడు జరిగిన పొరపాట్ల వలన గాని, హదీస్‌ను అనువదించే వ్యక్తి యొక్క జ్ఞానపరిధి తక్కువ కావడం వలన గాని ప్రామాణిక హదీస్ గ్రంథాలపై కొందరి మనస్సులలో 'అపోహలు' చోటుచేసుకుంటున్నాయి.

అలాంటి అపోహలకు తమ మిడిమిడి జ్ఞానాన్ని కలుపుకుని, వ్యంగ్యంగా వ్యాఖ్యానించే మూర్ఖులు కూడా తయారయ్యారు. వీరిని మందలిస్తున్నట్లు నటిస్తూ, వెనుకనుండి సపోర్ట్ ఇచ్చే సంస్థలు కూడా ఉన్నాయి.

తప్పులను, పాపాలను క్షమించేవాడు అల్లాహ్‌యే! పశ్చాత్తాపబడిన దాసుడు క్షమాభిక్ష కొరకు అల్లాహ్‌ను వేడుకుంటాడు. ఆ పశ్చాత్తాపాన్ని స్వీకరించి, అనుగ్రహ నిర్ణయాన్ని తీసుకునేవాడు 'అల్లాహ్'యే!

మనం చేసిన కర్మలలో, వేటికి క్షమాపణ దొరుకుతుందో మనకు తెలియదు. అల్లాహ్ ఆదేశాల ప్రకారం, ప్రతీదాసుడు పాపకార్యాలకి దూరంగా ఉంటాడు. నిగ్రహించుకోలేని సమయంలో ఎప్పుడైనా ఏ దాసుని వలనైనా ఏదైనా పాపం జరిగితే జరగవచ్చు. మనిషి చేసే చాలా పాపాల గురించి ఖుర్ఆన్‌లోనూ, హదీస్ గ్రంథాలలోనూ చెప్పడం జరిగింది.

అలాంటి పాపాలలోని, ఓ పాపానికి క్షమాపణ లభించి, స్వర్గాన్ని పొందే అవకాశముందని చెప్పే ఓ హదీస్ సహీహ్ బుఖారీలో ఉంది. అవకాశముంది. 'షిర్క్' లాంటి పాపం చేసేవానికి ఎటువంటి అవకాశం లేనే లేదు.

'ఇలాంటి పాపాన్ని చేసిన వాడికి కూడా స్వర్గం లభిస్తుందా?'అని ఉన్మాదంతో ఊగిపోతూ బుఖారీ గ్రంథాన్ని చింపివేస్తానని ఓ వ్యక్తి ఊగిపోవడం జరిగింది. హదీస్ గ్రంథాలపై అపోహలను సృష్టించడానికి జరుగుతున్న డ్రామాలలో ఇదొకటి.

కొంతమందికి శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఎదుగుదల ఉండదు. వారు సరియైన విధంగా ఆలోచన చేయలేరు. ఉదాహరణకు ఓ వ్యక్తి ఏనాడూ ఎటువంటి పాపకార్యం చేయకుండా అల్లాహ్‌ను ఆరాధిస్తూ ఉన్నాడనుకోండి. ఎప్పుడైనా బలహీన క్షణంలో ఓ రోజు అతని వలన పాపం జరిగింది. ఆ ఒక్క పాపానికే అతనికి స్వర్గం నిషేధం అవుతుందా? ఇక అతను మంచి పనులు మానేసి, విచ్చలవిడిగా పాపకార్యాలే చేస్తూ ఉంటాడా? ఎప్పుడూ మంచిపనులు చేసేవాడు తన తప్పును సరిదిద్దుకొని మరోసారి ఆ తప్పు జరగకుండా జాగ్రత్తపడతాడు.

'నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు' అని వివరించే ఆయత్‌లు ఖుర్ఆన్‌లో చాలా చోట్ల ఉన్నాయి.

కాబట్టి ఖుర్ఆన్‌పై అవగాహన ఉన్న ఆ దాసుడు, అల్లాహ్ యొక్క క్షమాపణను కోరుకుంటాడు. క్షమాపణను పొందడానికి, అల్లాహ్ అనుగ్రహాన్ని పొందడానికి అవకాశముంది కాబట్టి, తను చేసిన పాపానికి పరిహారంగా, మంచి పనులు ఎక్కువగా చేస్తాడు.

అంతేగాని ఎవరైనా ఆ పాపాన్ని ఇష్టపూర్వకంగా, పదే పదే చేసినా స్వర్గం లభిస్తుంది అనుకుంటే అది వారి అజ్ఞానం మాత్రమే! అల్లాహ్‌కు తన దాసుల యొక్క నియ్యత్ (సంకల్పం), ఆచరణలు తెలుసు. తాను కోరిన వారిని అనుగ్రహిస్తాడు. ఆయన అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు.

హదీస్‌లలో కొన్ని చదివిన వెంటనే అర్థమౌతాయి. కొన్ని బాగా ఆలోచిస్తే గాని అర్థం కావు. మనిషిని సృష్టించిన అల్లాహ్‌కే మనిషి సైకాలజీ గురించి బాగా తెలుసు.

సైకిల్ రిపేర్ చేయగలిగే వ్యక్తిని, రిపేర్ చేయగలడు కదా అని, కారును రిపేర్ చేయమంటే చేయగలడా? మనిషి జ్ఞానం స్వల్పం. ఏ విషయమైనా తెలియకపోతే, ఆ విషయంపై జ్ఞానమున్న వారిని అడగాలి. అంతేగాని సరిగ్గా అర్థం కాలేదని, పుస్తకాలని చింపడం మొదలెడితే, మన వీధులన్నీ చించేసిన కాగితాలతో నిండిపోయేవి. మానవుడు ఇంత అభివృద్ధి సాధించేవాడు కాదు.

తెలియని వాటిని అధ్యయనం చేసి తెలుసుకోవడానికే, స్కూల్స్, కాలేజెస్, యూనివర్శిటీలున్నాయి. వయస్సుతో పాటు జ్ఞానం పెరగదు. సరిగ్గా తిన్నా, తినకపోయినా, ఎలాంటివి తిన్నా సరే, బలహీనంగానో లేక బలంగానో మనిషి శరీరం ఎదుగుతుంది గాని, జ్ఞానం మాత్రం ఎంత నేర్చుకుంటే అంతే లభిస్తుంది. అక్షరాలు నేర్చుకుని, చదవడం వచ్చినంత మాత్రాన, మనిషి జ్ఞాని అయిపోడు.

# తిరిగి గూటికి

ప్రారంభంలో చెప్పుకున్నట్లు, దైవధర్మం అనేది ఏ ఒక్కరి సొత్తో కాదు. ప్రకృతిలాగే ఇది అందరికీ చెందుతుంది. ఈ వాస్తవాన్ని ఆలస్యంగానైనా సరే చాలా మంది తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం ఇస్లాం (శాంతి) ధర్మం ప్రపంచంలో అత్యంత వేగంతో విస్తరిస్తుంది. ఈ ధర్మంపై బురద చల్లడానికి పాశ్చాత్యులు చేస్తున్న కృషి వలన, ఈ ధర్మవ్యాప్తి తగ్గడానికి బదులు దీని వేగం మరింత పెరుగుతూ వస్తుంది. ప్రస్తుతం అమెరికాలో ప్రతీ సంవత్సరం సగటున 20,000 మంది ఇస్లాం ధర్మంలో ప్రవేశిస్తున్నారు. మన దేశంలో, మన రాష్ట్రంలో కూడా ఈ దైవ ధర్మాన్ని చాలామంది తెలుసుకుని, ఈ ధర్మంలో ప్రవేశిస్తున్నారు. ఈ ధర్మాన్ని ఆచరించడం అనేది 'మత మార్పిడి' ఎంత మాత్రం కాదు. దారి తప్పిన సోదరి లేదా సోదరుడు తిరిగి తన పయనించవలసిన దారిని చేరుకోవడం లాంటిది. ఇలా తిరిగి గూటికి చేరుకున్న ఓ సోదరి గురించి గాని, ఓ సోదరుని గురించి గాని ఈ శీర్షికలో పరిచయం చేయబడుతుంది.

ఇస్లాం ధర్మంలో అడుగిడిన వీరిని కొత్త ముస్లింలు లేదా నవముస్లింలు లేదా నౌ ముస్లింలుగా అభిమానంతో తోటి ముస్లిం సోదరసమాజం పిలుస్తుంది. అయితే ఇస్లాం పట్ల అవగాహన లేని కొంతమంది 'ముస్లిం' సోదరులుగాని, విద్వాంసులుగాని ఈ నవముస్లింల పట్ల ప్రవర్తించే తీరు కొంతమేర అభ్యంతరకరంగానూ, ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స) వారి సాంప్రదాయానికి వ్యతిరేకంగానూ ఉంటుంది. ఇస్లాం పట్ల అవగాహన ఉన్నవారు వీరిని ఆప్యాయంగా అక్కున చేర్చుకుంటున్నారు. దారి తప్పిన తమ సోదరుడు లేదా సోదరి తిరిగి తన గూటికి చేరుకున్నారన్న ఆనందోత్సాహం వారిలో స్పష్టంగా కనిపిస్తుంది.

ఇస్లాం ధర్మాన్ని అవగాహన చేసుకుంటే, ఏ ధర్మానికి చెందినవారైనా సరే, ఇది ఖచ్చితంగా దైవధర్మమనే విషయాన్ని అంగీకరిస్తారు. కాని ఈ ధర్మాన్ని ఆచరించడానికి మనో ధైర్యం కావాలి. దైవ భీతికలవారికి ఇది సునాయాసంగా లభిస్తుంది. కుటుంబానికో, సమాజానికో భయపడటం వల్లనో లేదా ఇతరత్రా కారణాల వల్లనో దైవధర్మానికి చాలామంది దూరంగా ఉన్నారు.

అలాగే కొత్తగా దైవధర్మంలోకి వచ్చిన వారికి చాలా సందేహాలుంటాయి. ఒక్కసారిగా అన్ని పుస్తకాలనూ వారు చదువలేరు. ధర్మావగాహనకు కూడా కొంత సమయం పడుతుంది. అనుభవజ్ఞుల వివరణలు వీరికి చాలా అవసరం. ఇంతకు ముందరి జీవితంలోని కొన్ని అభ్యంతరకరమైన అలవాట్లు నుండి దూరం కావడానికి మరికొందరికి సమయం పడుతుంది. వారు ప్రారంభంలో ఓ ప్రత్యేకావస్థకు గురై ఉంటారు. వారికి ప్రవక్తగారి సాంప్రదాయ ప్రకారం సౌమ్యంగా, సహనంతో అన్ని విషయాలను ఆకళింపు చేసుకొనేలా చేయడం, వారికి తోడుగా ఉండడం మనందరి బాధ్యత.

ఈ శీర్షిక ద్వారా వీలుని బట్టి నవ ముస్లిం సోదరులకు ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని సునాయాసంగా అధిగమించడానికి ఖుర్ఆన్, హదీసుల వెలుగులో పరిష్కారాలను కూడా అందించే ప్రయత్నం జరుగుతుంది.

## ఫరీనా ఆలమ్

మొదటి రెండు సంచికలలో ఇద్దరు సిస్టర్స్ 'అమీనా అస్సిల్మి' మరియు 'రుబా ఖేవర్' గురించి www.usislam.org వెబ్‌సైట్‌లో చదివినప్పుడు, ఫరీనా ఆలమ్ అనే మరో సోదరి ఇస్లాం స్వీకరించారని, ఆ సోదరి వయస్సు 18 సంవత్సరాలని, ఆ వెబ్‌సైట్‌లో చూడటం జరిగింది.

అంతేకాకుండా ఆ సోదరి ఓ వెబ్‌సైట్‌ను ప్రారంభించి ఇస్లాం ధర్మాన్ని ప్రచారం చేస్తున్నారని తెలిసింది. ఆ వెబ్‌సైట్ - www.themodern religion.com ఆమె తను ప్రేమించే ఇస్లాం ధర్మంలోని ప్రతీ విషయాన్ని ఇతరులతో పంచుకోవాలను కున్నారు. అప్పట్లో ఆ సోదరి 'ఇస్లాం' ధర్మం గురించి తెలుసుకుంటున్నారు. ఈ వెబ్‌సైట్‌ను 1998 సంవత్సరంలో మార్చి 28వ తేదీన కేవలం ఒకే పేజీతో, ఇంగ్లీష్ అనువాదపు ఖుర్ఆన్‌తో లింక్ చేస్తూ మొదలు పెట్టారామె. ఇప్పుడు ఆ వెబ్‌సైట్ వేల పేజీలతో, 2000కి పైగా ఫైల్స్‌ను కలిగి ఉంది.

'Islam : The modern religion' అనే పేరును చూసి, నేటి కాలానికి సరిపోయినట్లు 'ఇస్లాం' మార్చబడింది అనే అర్థాన్ని తీసుకుంటే పొరపాటే. 1400 సంవత్సరాల క్రితం ఈ ధర్మం గురించి తెలియజేయబడి నప్పటికిని నేటి ఆధునిక కాలపు సమస్యలైన ఎయిడ్స్, బీదరికం, హింస, కులవివక్ష మొదలైన దురాచారాలకి కూడా పరిష్కారం 'ఇస్లాం' ధర్మం చూపెట్టగలుగుతుంది. ఇస్లాం అనేది ఓ జీవన విధానం. ఏ కాలంలో నయినా, ఏ ప్రాంతంలోనైనా ఆచరణకు వీలుగా ఉండటానికి కారణం - ఆ ధర్మం యొక్క విలువలు మరియు సూచనలే!

ఈ సోదరికి ఇప్పుడు 28 సంవత్సరాలు. ప్రస్తుతం బ్రిటన్‌లో 60,000 సర్క్యులేషన్ కలిగిన **Q-News** అనే మేగజైన్‌కు ఈమె ఎడిటర్. ఇది ముస్లిముల కొరకు నడుపుతున్న మేగజైన్. ఈ సోదరి బయోడేటాను, ఈ సంచికలో అందించాలనుకున్నాము.

కాని ఈ సంచికను ప్రెస్‌కు పంపే సమయానికి, సోదరినుండి ఎటువంటి సమాచారం అందలేదు. ఇన్షా అల్లాహ్, మరో సంచికలో ఈ సోదరి గురించి తెలియజేస్తాము. ఈ సోదరి యొక్క వెబ్‌సైట్ ఓపెన్ చేయగానే, ఓ సంఘటన గురించి వివరణ ఉంటుంది. నిజానికి అది యదార్థ సంఘటన కాదు. కాని ఆలోచింపజేస్తుంది.

ఇస్లాం ధర్మాన్ని ఈ సోదరి ఎంత బాగా అర్థం చేసుకున్నారో తెలియడానికి, ఇది చదివితే స్పష్టంగా తెలుస్తుంది.

ఇద్దరు విద్యార్థులు ఒకసారి నది వెంబడి నడుస్తూ వెళుతున్నారు. అందులో ఒకతను నదివైపు ఓ సారి చూసేసరికి ఏదో కొట్టుకుంటూ పోతున్నట్లు అనిపించింది. నదిలో కొట్టుకు పోయేది మరేమిటో కాదు, ఓ బేబీ అని తెలుసుకోవడానికి అతనికిఎక్కువ సమయం పట్టలేదు.

ఇంకేమీ ఆలోచించకుండా నదిలోకి దూకి ఆ పసిబిడ్డను మునిగి పోకుండా రక్షించాడు. అయితే అతను దూకేసరికి, ఆ నదిలో తనకు దగ్గరలో కనీసం ఓ పదిమంది పసివాళ్ళు కొట్టుకుతున్నారు. వారు ఏడుస్తున్నారు. భయంతో బాధతో అరుస్తున్నారు.

సహజంగా ఇతను కూడా బాధతో తన స్నేహితుని వైపు తిరిగి అరిచాడు. "ఓరేయ్! సాయం చెయ్యరా! నీటిలోకి రా, ఈ పసిపిల్లలను చూడు, మనం కాపాడాలి"

ఆ నదినిండా పిల్లలు కొట్టుకు పోవడాన్ని గమనించి నప్పటికిని ఆ రెండవ విద్యార్థి మాత్రం నది ఒడ్డున నడుస్తూ నది ఎగువభాగం వైపునకు వెళుతున్నాడు. ఇంకా చాలా మంది పిల్లలు దిగువకు కొట్టుకొచ్చేస్తున్నారు.

నదిలో నున్న విద్యార్థి ఒక పిల్లాడిని రక్షిస్తుంటే, మరో ఎనిమిది మంది కొట్టుకు పోతున్నారు. అందరినీ రక్షించలేక పోతున్నాడు. అసంఖ్యాకంగా పిల్లలు నది నీటిలో కొట్టుకుంటూ వచ్చేస్తున్నారు. "రా! నీకు హృదయం లేదా? నేనొక్కడినే ఈ పిల్లలందరినీ పట్టుకోలేక పోతున్నాను!" అంటూ అరిచాడు.

"నదిలో పిల్లలను ఎవరు విసిరేస్తున్నారో కనుక్కోవడానికి నేను నది ఎగువభాగం వైపు వెళుతున్నాను" అని రెండవ స్టూడెంట్ బదులిచ్చాడు.

పైన చెప్పిన సంఘటనలోని ముఖ్య విషయమేమిటంటే, గొప్పదైన ప్రభావాన్ని తీసుకురావాలంటే సమస్య యొక్క మూలం (source) ఏమిటో ముందుగా నిర్ధారించుకోవాలి.

మన సమాజంలో దురాచారాలు ఎన్నో ఉన్నాయి. ప్రతీ దురాచారానికి వ్యతిరేకంగా పనిచేయడానికి ఓ సంస్థ లేదా సంస్థలున్నాయి. ఇవి అన్నీ కూడా విడివిడిగా వాటి పనిని అవి చేసుకుంటూనే ఉన్నాయి.

భార్యను బాధించడం, కుల వివక్ష, చిన్నపిల్లలపై అఘాయిత్యం, నేరం, కాలుష్యం, మద్యపానం, డ్రగ్స్‌కు బానిసవడం, ఇంకా ఎన్నో సామాజిక రోగాలున్నాయి. వీటన్నింటికి వేరు వేరుగా పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్నారు. కాని వీటన్నింటికి పరిష్కారం ఒకటే.

ప్రతీ సమస్య పరిష్కారం కొరకు కొన్ని సంస్థలు లేదా వర్గాలు అవసరం లేదు. వీటన్నింటికి పరిష్కారం ఒకటే!

### ఆ పరిష్కారమే ఇస్లాం!

నిషేధం విధించాక కేవలం 10 సంవత్సరాల లోపునే సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలుపరచ గలిగారు ముహమ్మద్(స)వారు. మదీనా వీధులు మద్యంతో తడిసిపోయాయి. ఈ నిషేధాన్ని ప్రవక్త(స)వారు ఎలా సాధించ గలిగారు? మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయిపోయినా సరే, అదే నిషేధాన్ని ఇక్కడ ఈ సమాజంలో ఎందుకు సాధించలేకపోతున్నాం?

ఈనాటి ఆధునిక సమాజంలో ఉన్నటువంటి దురాచారాలను అతి తక్కువ సమయంలో ముహమ్మద్(స)వారు ఆ రోజుల్లోనే పరిష్కరించ గలిగారు. ఓ రక్తపు బొట్టు నేల రాలకుండా, ఓ హింసకు తావులేకుండా, శాంతి యుతంగా దురాచారాలను రూపుమాపారు.

ఇస్లాం ధర్మం ప్రకారం మనుష్యులలో మానసిక పరివర్తనను తీసుకు రావడం ద్వారానే ఆయన ఇవన్నీ చేయగలిగారు.

ఈ సోదరి, ఫరీనా ఆలమ్, ఇస్లాం ధర్మాన్ని ఎంత చక్కగా అర్థం చేసుకున్నారో, పై ఉదాహరణ చదివాక మీకు బాగా అర్థమైందని అనుకుంటున్నాము.

అందువలనే ఈ సోదరి చిన్న వయస్సులోనే ఓ పెద్ద మేగజైన్‌కు ఎడిటర్ అయ్యారు. అల్లాహ్ ఈ సోదరికి శ్రేయోశుభాలను అనుగ్రహించి, ఇస్లాం ధర్మానికి మరింత సేవచేసే అవకాశాన్ని సోదరికివ్వమని దువా చేస్తున్నాము (ఆమీన్).

## తిరిగి గూటికి | నవముస్లిములకు ప్రత్యేకం | 2

ఈ నెలలో శుభ్రత గురించి చెప్పవలసి ఉంది. స్థలం లేక కొన్ని విషయాలను మాత్రమే మీకందిస్తున్నాము. రాబోయే సంచికలో, ఇన్షా అల్లాహ్, ఎక్కువ విషయాలను అందజేయాలను కుంటున్నాము.

'పరిశుభ్రత'కు ఇస్లాం చాలా ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. ఇస్లాంకి సంబంధించి మొట్టమొదటిది, అతి ముఖ్యమైన మూలస్తంభం 'ఈమాన్' (విశ్వాసం). శుద్ధి సగవిశ్వాసానికి సమానమని చెబుతుంది ఇస్లాం.

సలాత్(నమాజ్)కి ముందు వజూ చేసుకోవాలి. నీటితో ఈ వజూ ఎలా చేయాలో, ప్రారంభంలో మస్జిద్‌లో ఇమామ్‌గారిని అడిగి తెలుసుకోండి. ఆ తరువాత సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం, ఇంకా ఇతర సహీహ్ హదీస్ గ్రంథాలలో ముహమ్మద్(స)వారు 'వజూ' ఎలా చేశారో, ఎలా చేయమన్నారో మొదలైన విషయాలను చదివి, తదనుగుణంగా మీ 'వజూ'ను సరిచేసుకోండి.

ఇస్లాం ధర్మంలో వ్యక్తిగత అభిప్రాయాలకు విలువలేదు. ఏ పనిచేసినా సరే, ఆ పనిని ముహమ్మద్(స)వారు ఎలా చేశారో తెలుసుకుని, ఆ విధంగానే చేయవలసి ఉంది.

వజూ తరువాత ముఖ్యమైనది 'గుస్ల్. అంటే స్నానం. మామూలుగా చేసే స్నానం ఎలా చేసినా, గుస్ల్ విషయంలో, శరీరం మీద చిన్న భాగం కూడా తడవకుండా వదలకూడదు. ఈ గుస్ల్ పద్ధతిని కూడా ప్రారంభంలో మస్జిద్‌లో ధర్మం గురించి బాగా తెలిసిన వారిని అడిగి అనుసరించండి. ఆ తరువాత హదీస్ గ్రంథాలలో ముహమ్మద్(స) వారి గుస్ల్ విధానాన్ని తెలుసుకుని, ఆ విధంగానే మీరు కూడా చేస్తూ ఉన్నట్లయితే, అదే పాటించండి. ఒకవేళ ప్రవక్త(స)వారు చేసినట్లు మీరు చేయకపోతే, మీ పద్ధతిని సరిచేసుకోవాలి.

ఇతర మతధర్మాలకు చెందిన చాలామందికి నిజం తెలియక, ముస్లిములు వారానికి ఒకసారే స్నానం చేస్తారని అనుకుంటారు. ప్రతీ శుక్రవారం సలాత్ (నమాజ్)కి వెళ్ళే ముందు గుస్ల్ తప్పనిసరిగా

**(తరువాయి భాగం 10వ పేజీలో)**

# ఆల్‌జీబ్రా పితామహుడు - అల్ ఖ్వారిజ్మి

నేటి ఆధునిక విశ్వవిద్యాలయ వ్యవస్థ (University system)ను, బోధనా పద్ధతులను శతాబ్దాల క్రితమే, ఇస్లాం ధర్మం వలన ప్రేరణ పొందిన, ముస్లిమ్ విద్యావేత్తలు ఎలా ప్రారంభించారో మొదటి మూడు సంచికలలో చెప్పడం జరిగింది.

ఈ నెల ఒక ముస్లిమ్ శాస్త్రవేత్త గురించి పరిచయం చేస్తున్నాము. ఇలా విద్యావేత్తలను పరిచయం చేస్తూ, ఇతర శాస్త్ర విజ్ఞాన విషయాలపై విశ్లేషణలను కూడా వీలునుబట్టి ప్రత్యేకంగా అందిస్తూ ఉంటాము. ఇన్షా అల్లాహ్!

నేటి L.K.G. నుండే కంప్యూటర్ ఎడ్యుకేషన్‌ను ప్రారంభిస్తున్నారు. ఈ రోజుల్లో కంప్యూటర్ అనే పదం గురించి తెలియనివారు లేరనే చెప్పవచ్చు. మనం కంప్యూటర్‌లో వీడియో చూడటం, ఆడియో వినడం, స్కాన్ చేసిన ఫొటోలను చూసుకోవడం, టైపింగ్ చేసుకోవడం, ప్రింట్ చేసుకోవడం చేయగలుగుతున్నాము.

మనం పెద్దగా కష్టపడకుండా, సులభంగా వీటిని వాడుకునే విధంగా, కంప్యూటర్ ప్రోగ్రామర్లు వీటిని అభివృద్ధి చేశారు. ఈ ప్రోగ్రామర్లు ప్రోగ్రామ్స్ వ్రాసి సాఫ్ట్‌వేర్ తయారుచేస్తారు. ఈ ప్రోగ్రామ్స్ వ్రాసే ముందు, Algorithm (అల్‌గారిథమ్) వ్రాసుకుంటారు. దానిని బట్టి ప్రోగ్రామ్‌ను డెవలప్ చేయడం జరుగుతుంది.

ఈ Algorithm అనే పదం, చదువుకునేవారికి బాగా పరిచయం ఉన్న పదం. ఈ పదానికి ఆ పేరు ఎవరి నుండి వచ్చిందో దాదాపు చాలామందికి తెలియదు. అల్‌ఖ్వారిజ్మిగారి పేరు నుండి వచ్చిన పదమే అల్‌గారిథమ్.

ఇలాంటి ఎన్నో పేరులు వేరే భాషలలోకి మారి యూరప్‌ను చేరేటప్పటికి ఒరిజినల్ రూపాలను కోల్పోయాయి.

ఈయన పూర్తి పేరు అబూజఫర్ ముహమ్మద్ బిన్ మూసా అల్-ఖ్వారిజ్మి. ఈయన పుట్టిన తేదీ ఖచ్చితంగా తెలియదు. 780 సం॥లో బాగ్దాద్‌లో పుట్టారని, దాదాపు 70 సం॥లు జీవించారని తెలుస్తుంది.

హైస్కూల్ వరకూ తెలుగు మీడియంలో చదివిన చాలామందికి, ఓ కామెంట్ మాత్రం బాగా గుర్తుండే ఉంటుంది.

అది : **'ఆల్ జీభరా - గుండె గాభరా'**

ఈ ఆల్‌జీబ్రా(**ALGEBRA**)కు పితామహుడు ఈయనే. అల్-జబ్ర్ అనే అరబీ పదం నుండే నేటి ఆల్‌జీబ్రా వచ్చింది.

అల్-ఖ్వారిజ్మి తన పుస్తకం 'హిసాబ్ అల్-జబ్ర్ వల్-ముఖాబల' పుస్తకంలో దైవభక్తితో వ్రాసుకున్న పీఠికను బట్టి ఈయన సాంప్రదాయ ముస్లిమ్ అని తెలుస్తుంది.

ఆయన పనిచేసిన చోట ఎటువంటి సాంస్కృతిక, శాస్త్రీయ విజ్ఞాన నేపథ్యం ఉందో తెలుసుకుందాం. అబ్బాసిద్ డైనాస్టీకి చెందిన హారున్ అల్-రషీద్ 786లో సెప్టెంబర్ 14న 5వ ఖలీఫా అయ్యారు. సుమారుగా ఆ కాలంలోనే అల్-ఖ్వారిజ్మి జన్మించారు. బాగ్దాద్ నగరంలోని దర్బార్ నుండే హారున్ మెడిటెర్రేనియన్ నుండి ఇండియా వరకూ వ్యాపించి యున్న భూభాగాన్ని పాలించేవారు. ఈయన విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఈయనకు ఇద్దరు కొడుకులు. హారున్ 809 సం॥లో మరణించాక, అతని కుమారుడు ఖలీఫా అయ్యాడు. తన తండ్రిలాగే ఈయన కూడా విద్యను ప్రోత్సహించారు. 'జ్ఞాన గృహం' అనే ఎకాడమీని ప్రారంభించి గ్రీకువారి ఫిలసోఫికల్ మరియు శాస్త్రీయ విజ్ఞాన విషయాలను కూడా అనువదింపజేసి, ఈ జ్ఞానగృహంలో ఉంచారు.

అతి పెద్ద లైబ్రరీని స్థాపించి, ఎన్నో పుస్తకాలను సేకరించాడీ ఖలీఫా. జ్ఞానగృహాన్ని మాత్రమే కాకుండా, ముస్లిమ్ ఖగోళ శాస్త్రజ్ఞులు పనిచేసుకోవడానికి అబ్జర్వేటరీలను కూడా కట్టించాడు.

అల్-ఖ్వారిజ్మి మరియు సహ ఉద్యోగి బనూ మూసా, ఇద్దరు కూడా జ్ఞాన గృహంలో విద్వాంసులు (స్కాలర్స్)గా చేసేవారు. వీరు ఆల్‌జీబ్రా, జామెట్రీ (రేఖాగణితం) మరియు ఖగోళశాస్త్రంపై వర్క్‌చేసి వ్రాసేవారు.

అల్-ఖ్వారిజ్మి చేసిన వర్క్స్ వెనుక ఖలీఫా యొక్క ప్రోత్సాహం చాలా ఉంది. రెండుగ్రంథాలను ఖలీఫాకు డెడికేట్ కూడా చేశాడాయన. అందులో ఒక గ్రంథం 'ఆల్‌జీబ్రా'పై, రెండవ గ్రంథం 'ఖగోళశాస్త్రం'పై. ఆ ఆల్‌జీబ్రా గ్రంథం పేరు - హిసాబ్ అల్-జబ్ర్ వల్ ముఖాబలా. ఇది చాలా ప్రసిద్ధి చెందడమే కాకుండా, అల్-ఖ్వారిజ్మి వర్క్స్‌లో ముఖ్యమైనది కూడా. ఈ టైటిల్ నుండే ఆల్‌జీబ్రా అనే పేరు వచ్చింది.

### అంతేకాకుండా ఆల్‌జీబ్రాపై వ్రాసిన తొలి పుస్తకం ఇదే!

ఏది బోధించాలని, ఏ ప్రయోజనం కొరకు అల్-ఖ్వారిజ్మి ఈ గ్రంథాన్ని వ్రాశారో తెలుపుతూ, అల్-ఖ్వారిజ్మిగారి మాటలను Rosen, తన అనువాదంలో ఇలా తెలియజేశారు.

"... what is easiest and most useful in arithmetic, such as men constantly require in cases of inheritence, legacies, partition, lawsuits, and trade, and in all their dealings with one another, or where the measuring of lands, the digging of canals, geometrical computations, and other objects of various sorts and kinds are concerned."

భూములను కొలవడం, కాలువలు తవ్వడం, ఆస్తి పంపకాలు, వ్యాపారం, రేఖాగణితపు లెక్కలు మొదలైన ఎన్నింటినో సులభంగా పరిష్కరించేందుకు వీలుగా ఈ గ్రంథాన్ని ఆయన వ్రాశారు.

పై విషయాలు ఆల్‌జీబ్రాకి సంబంధించినట్లు అనిపించడం లేదు కదా! వాస్తవానికి నేడు మనం ఏదైతే ఆల్‌జీబ్రాగా గుర్తిస్తున్నామో అది

పుస్తకం యొక్క మొదటి భాగంలో చెప్పడం జరిగింది. ఇందులో మనం ముఖ్యంగా గ్రహించవలసింది ఏమిటంటే, ఆ రోజుల్లో ఇస్లామీయ సామ్రాజ్యంలోని నిత్య జీవితంలోని వాస్తవ సమస్యలను పరిష్కరించడానికి సులభంగా ఆచరించగలిగే ఆల్‌జీబ్రాని పరిచయం చేయడం.

ప్రారంభంలో ఈ పుస్తకంలో సహజ సంఖ్యలను అల్-ఖ్వారిజ్మి వర్ణించిన తీరు తమాషాగా ఉంటుంది. ఎందుకంటే ఈ సంఖ్యా వ్యవస్థ మనకు బాగా సుపరిచితమైనది కనుక.

> **"ప్రజలు సాధారణంగా లెక్కకట్టడంలో ఏది కోరుకుంటారో, దానిని పరిగణనలోకి తీసుకున్నప్పుడు అది ఎల్లప్పుడూ ఒక సంఖ్యేనని నేను తెలుసుకున్నాను. నేను ప్రతీ నంబర్ కూడా యూనిట్స్ (units)ని కలిగిఉంటుందని గమనించాను. ప్రతీ నంబర్ యూనిట్లుగా విభజించబడుతుందని, అంతేకాకుండా ఒకటి నుండి పదివరకూ వ్యక్తపరిచే ప్రతీ నంబర్, దాని ముందున్న నంబర్‌ని ఒక యూనిట్‌చే దాటుతుంది. ఆ తరువాత అది రెట్టింపవుతుంది లేదా 3 రెట్లు అవుతుంది. ఆ తరువాత మరలా ముందరి యూనిట్లలాగే, ఒక్కొక్క యూనిట్‌ను దాటుకుంటూ వెళుతుంది. ఆ విధంగా 20, 30 మొదలైనవి 100 వరకూ ఉత్పన్నమౌతాయి. ఆ తరువాత 100ని రెట్టింపు చేయడం, మరలా పదులూ, యూనిట్లూ, ఆ విధంగా 1000 వరకూ ... ఈ విధంగా చివరి హద్దు వరకూ.."**

సహజ సంఖ్యలను పరిచయం చేస్తూనే, Solution of Equations (సమీకరణాల సాధన) అనే ముఖ్య విషయాన్ని పుస్తకం మొదటి భాగంలో పరిచయం చేశారు.

ఈయన చెప్పిన సమీకరణాలు - Linear (ఏక ఘాత) మరియు Quadratic (ద్విఘాత) సమీకరణాలు. ఆ సమీకరణాలలో యూనిట్స్, రూట్స్ (మూలాలు) మరియు స్క్వేర్స్ (చదరాలు) ఉంటాయి. ఉదాహరణకు, అల్-ఖ్వారిజ్మికి యూనిట్ అంటే ఓ సంఖ్య, రూట్ అంటే x మరియు స్క్వేర్ అంటే $x^2$.

వాస్తవానికి అల్-ఖ్వారిజ్మి పుస్తకంలో 'x' లేదా '$x^2$' వంటి అక్షరాలను ఉపయోగించలేదు. పదాలను వాడారు. పాఠకుల సౌలభ్యం కోసం ఇలా అందించడం జరిగింది. ఆయన సింబల్స్‌ని కూడా ఉపయోగించలేదు. ఆయన మొదట సమీకరణాన్ని, అది Linear అయినా Quadratic అయినా సరే దిగువనిచ్చిన 6 ప్రామాణిక రూపాలలోని ఏదో ఒక formకి కుదించేవారు.

1. Squares (చదరాల) నుండి Roots (మూలాలకు)
2. స్క్వేర్స్ నుండి సంఖ్యలకు
3. రూట్స్ నుండి సంఖ్యలకు
4. స్క్వేర్స్ మరియు రూట్స్ నుండి సంఖ్యలకు, ఉదా: $x^2+10x = 39$
5. స్క్వేర్స్ మరియు సంఖ్యల నుండి రూట్స్‌కు, ఉదా: $x^2+21 = 10x$
6. రూట్స్ మరియు సంఖ్యల నుండి స్క్వేర్స్‌కు, ఉదా: $3x+4 = x^2$

ఈ విధంగా తగ్గించడానికి రెండు ప్రక్రియలను ఉపయోగించేవారు.

అందులో ఒకటి అల్-జబ్ర్, మరొకటి అల్-ముఖాబల. ఇక్కడ అల్-జబ్ర అర్థం 'సంపూర్ణం' - సమీకరణం (equation) నుండి నెగిటివ్ టెర్మ్స్ (అంశాల)ను తొలగించే పద్ధతిది. $x^2=40x-4x^2$ అనే సమీకరణాన్ని 'అల్-జబ్ర్' $5x^2=40x$ గా మారుస్తుంది.

'అల్-ముఖాబల' అనే రెండవ అంశం బేలన్స్ చేస్తుంది. ఒకే పవర్ (ఘాతం)లో రెండువైపులా ఉన్న అంశాలను reduce చేస్తుంది.

ఉదా: $50+3x+x^2=29+10x$ ని $21+x^2=7x$ గా మారుస్తుంది.

అల్-ముఖాబల యొక్క రెండు సాధనలలో, ఒకటి - సంఖ్యలతోనూ, రెండవ సాధన - రూట్స్‌తోనూ జరుగుతుంది.

ఆ తరువాత 6 రకాల ప్రామాణిక సమీకరణాలను ఎలా solve చేయాలో చూపించారు. ఆయన బీజగణిత (algebra) పద్ధతిని మరియు రేఖాగణిత (geometric) పద్ధతిని, రెండింటిని ఉపయోగించేవారు.


ఉదాహరణకు $x^2 + 10x = 39$ సమీకరణాన్ని ఎలా solve చేయాలో చెబుతున్నారు :

> " .... ఒక స్క్వేర్ మరియు 10 రూట్స్ (మూలాలు) కలిసి 39 యూనిట్లకు సమానంగా ఉన్నాయి. కాబట్టి ఈ రకమైన సమీకరణాలలో ప్రశ్న ఏమిటంటే : 10 రూట్స్ కలిసి 39 సంఖ్యను ఇచ్చే స్క్వేర్ ఏమిటి? ఈ రకం సమీకరణాలను సాధించడానికి పద్ధతి ఏమిటంటే చెప్పిన రూట్స్ నుండి సగం తీసుకోవాలి. ఈ సమస్యలో మనముందున్న రూట్స్ 10. కాబట్టి ఇందులో సగం 5 తీసుకోవాలి. ఈ సంఖ్యను అదే సంఖ్య చేత గుణిస్తే 25 వస్తుంది. దీనిని కుడివైపునున్న సంఖ్య 39కి కలిపితే 64 వస్తుంది. ఈ 64 యొక్క రూట్ అయిన 8ని తీసుకుంటూ, అందులో నుండి రూట్‌లోని సగం తీసివేయాలి (అంటే 8 - 5 = 3). కాబట్టి ఈ సంఖ్య స్క్వేర్ యొక్క ఒక రూట్ అవుతుంది. కాబట్టి 9 స్క్వేర్ నిస్తుంది."

$$x^2 + 10x = 39$$
$$(3)^2 + 10(3) = 39$$
$$9 + 30 = 39$$

**రేఖాగణిత పద్ధతి** (Geometric Method):

చదరం (square) యొక్క ఒక భుజం **x** (side) అయినప్పుడు ఆ చదరాన్ని $x^2$ సూచిస్తుంది (బొమ్మ 1) చూడండి.




(Figure 1)


ఈ చదరానికి మనం **10x** ని కలపాలి. 4 భుజాలున్న చదరానికి కలపాలి కనుక **10x** ని 4 భాగాలు చేయాలి. అంటే (10/4) వెడల్పు మరియు **x** పొడవున్న 4 దీర్ఘచతురస్రాలను (rectangles)ని కలపాలి (బొమ్మ 2 చూడండి).

బొమ్మ 2 లో చూపించిన వైశాల్యం (area) $x^2 + 10x$ అవుతుంది. ఇది **39** కి సమానం. ఇప్పుడు బొమ్మ 2లో చూపిన వాటికి 4 చిన్న స్క్వేర్స్ (చదరాలను) కలిపి మొత్తాన్ని స్క్వేర్ పూర్తి చేద్దాం.

అప్పుడు ఈ చిన్ని చదరాల భుజాలలోని ఒక భుజం (side) 5/2, రెండవ భుజం x అవడం వలన,

చిన్న చదరాల వైశాల్యం (area) = $\frac{5}{2} \times \frac{5}{2} = \frac{25}{4}$ అవుతుంది.

వైశాల్యం = 39




Total Area of 2 recatngles


$x^2+(5x/2)+(5x/2)+(5x/2)+(5x/2) =$

$x^2 + 10x$

(Figure 2)

వైశాల్యం =

39 + నాలుగు చిన్న చదరాల వైశాల్యం




(Figure 3)

కనుక బొమ్మ 3లో చూపిన పెద్ద చదరం యొక్క వైశాల్యం =

$$4(25/4) + 39 = 25 + 39 = 64 = 8 \times 8$$

అంటే ఈ పెద్ద చదరం యొక్క భుజం ' 8 ' అవుతుంది.

నిజానికి ఈ పెద్ద చదరం యొక్క భుజం $= (5/2) + x + (5/2)$

$= x + 5$

ఇది 8 కి సమానవవుతుంది గనుక, $(x + 5 = 8)$

ఇప్పుడు $x = 8 - 5 = 3$ అవుతుంది.

ఈ వ్యాసం పూర్తిగా అర్థం కావడానికి ఆల్‌జీబ్రా తెలిసుండాలి. ఒకవేళ పై సమీకరణాలను ఇవ్వకపోతే, అల్-ఖ్వారిజ్మి యొక్క గొప్ప వర్క్ గురించి పాఠకులకు అర్థం కాదు. ఆల్‌జీబ్రా గురించి తెలిసిన వారికి ఈ వ్యాసాన్ని చూపించి, వారి అభిప్రాయాన్ని తెలుసుకోండి. అప్పుడు మీకు అల్-ఖ్వారిజ్మి చేసిన గొప్ప వర్క్ గురించి మీకు అర్థమౌతుంది.

**(మిగతా భాగం వచ్చే సంచికలో)**

**(7వ పేజీ తరువాయి ... )**

చేస్తారు. కాబట్టి మతదురభిమానంతో అటువంటి ప్రచారం జరిగింది. మహిళలు - తమ పీరియడ్స్ పూర్తి అయిన తరువాత గుస్ల్ చేయడం తప్పనిసరి. స్త్రీ గుస్ల్ చేసేటప్పుడు, జుట్టు విడిగా ఉంటే, వెంట్రుకలన్నీ తడవాలి. అలాకాకుండా ముడివేసుకుని ఉంటే, కుదుళ్ళు తడిస్తే సరిపోతుంది.

భార్యాభర్తల కలయిక తరువాత గుస్ల్ చేయడం తప్పనిసరి. ఏదైనా స్వప్నం వలన వీర్యం పోయినా గుస్ల్ చేయాలి. సంవత్సరంలో వచ్చే రెండు పండుగ నమాజ్‌లకు ముందుగా గుస్ల్ చెయ్యాలి. గుస్ల్ చేయవలసిన పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఆ పరిస్థితులలో అంటే గుస్ల్ చేయకుండా నమాజ్ చేయకూడదు. ఖుర్'ఆన్ గ్రంథాన్ని తాకకూడదు.

ఇతర ధర్మాల నుండి ఇస్లాం ధర్మంలోకి వచ్చినవారు తెలుసు కోవలసిన మరో ముఖ్య విషయం : రెంటికే కాకుండా, మూత్రం పోసిన తరువాత మర్మాంగాన్ని నీటితో శుభ్రం చేసుకోవాలి. మూత్రపు చుక్కలు బట్టలపైగాని, శరీరంపైగాని పడకుండా జాగ్రత్తపడాలి. ఒకవేళ పడితే నీటితో శుభ్రం చేసుకోవాలి. మూత్రం పోసాక శుభ్రం చేసుకోకపోతే గుస్ల్ చేయాలి.

వేరే ధర్మాల వారికి మరో అపోహ కూడా ఉంది. 'ముస్లిములు వారానికి ఒక్కసారే స్నానం చేసి వాసన తెలియకుండా సెంట్ ఉపయోగిస్తారని'. కాని అది నిజం ఎంతమాత్రం కాదు. అది ప్రవక్త(స) వారి సాంప్రదాయం (సున్నత్).

పైన చెప్పినవి శుభ్రతకు సంబంధించిన ప్రాథమిక విషయాలు మాత్రమే! ప్రతీ విషయాన్ని వచ్చే నెల నుండి సవివరంగా, ఇన్షా అల్లాహ్, అందిస్తాము.

**"... మీకు నచ్చని విషయమే మీకు మేలైనది కావచ్చు మరియు మీకు నచ్చే విషయమే మీకు హానికరమైనది కావచ్చు! మరియు అల్లాహ్‌కు అంతా తెలుసు, కాని మీకు ఏమి తెలియదు"** (ఖుర్'ఆన్ 2:216)

**"నిశ్చయంగా, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను వ్యతిరేకించే వారు, తమకు పూర్వం గతించిన వారు అవమానింప బడినట్లు అవమానింప బడతారు. మరియు వాస్తవానికి మేము స్పష్టమైన సూచన (ఆయత్)లను అవతరింపజేశాము.**

(ఖుర్'ఆన్ 58:5)

### మనిషి కోతినుండి పరిణామం చెందాడనే

# డార్విన్ సిద్ధాంతం - శాస్త్రీయ వాస్తవం కాదు.

పై సిద్ధాంతాన్ని తప్పు అని నిరూపించే వ్యాస క్రమంలో ఈ నెల అద్నాన్ అక్తర్ గారి (అందరికీ హారున్-యహ్యా గా ఈయన సుపరిచితమే) వీడియో **MIRACLE IN THE EYE** (Documentary Film) ను www.harunyahya.net నుండి డౌన్‌లోడ్ చేసి తెలుగులో మీకందిస్తున్నాం.

## కంటిలో అద్భుతం - 3

**మనిషి జంతువు నుండి పరిణామం చెందలేదని, అలాగే జీవం అనుకోకుండా ఏదో యాధృచ్ఛికంగా సృష్టింపబడలేదని, వాటిని సృష్టించడంలో ఎంతో వివేకముందని, సృష్టికర్త intelligent design వాటిలో కన్పిస్తుందని, అందరికీ అర్థమయ్యే విధంగా చెప్పాలని ప్రపంచంలోని ప్రముఖుల పరిశోధనలకు సంబంధించిన కొన్ని వ్యాసాలను ఎంపిక చేసుకున్నాము.**

**ఎక్కడో ఉన్న సృష్టికంటే, ముందుగా మనలోనున్న అత్యంత గొప్ప టెక్నాలజీ గురించి తెలియజేస్తే, సృష్టికర్త 'అల్లాహ్' యొక్క అద్భుత సృష్టి గురించి ప్రాథమిక విషయాలు అర్థమవుతాయని చేసిన కృషిలో, మొదటి సంచికలో 'కణం' గురించి, రెండవ సంచికలో 'కన్ను' గురించి ప్రారంభించడం జరిగింది.**

**'కంటిలో అద్భుతం' వ్యాసాన్ని ఈ సంచికతో పూర్తవుతుంది.**

**మొదటి సంచికలో 'కణం' గురించి చెప్పిన విషయాలు సైన్స్ విద్యార్థులకే అర్థమవుతాయిగాని, సామాన్య ప్రజానీకం అర్థం చేసుకోలేరని కొందరు సోదరులు చెప్పడంతో, హారూన్-యహ్యా గారి వ్యాసాన్ని మక్కీకి మక్కీ అనువాదం చేయకుండా, సులభంగా అర్థం చేసుకోవడానికి వీలుగా, మరికొన్ని ఉదాహరణలను చొప్పించి, వారి వ్యాసానికి కొన్ని మార్పులు చేయడం జరిగింది.**

**అయినప్పటికీ, ఈ వ్యాసాన్ని అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురైతే, మాకు తెలియజేయండి. ఏ విషయాలు అర్థం కాలేదో తెలియజేస్తే వాటి ప్రకారం మార్పులు చేయడానికి, ఇన్షా అల్లాహ్, ప్రయత్నిస్తాం.**

*(గత సంచిక తరువాయి)*

**కలర్ విజన్ :**

సాధారణంగా మనిషి తన జీవితంలో మిలియన్లకొద్దీ దృశ్యాలను చూస్తాడు. వాటిలో ఆహ్లాదకరమైన (pleasant) దృశ్యాలు - రంగు రంగుల దృశ్యాలే!

ఏదైనా పకృతి దృశ్యాన్ని (landscape) ని చూసినప్పుడు, వాటి రంగు, అందం ఎంత బాగుంటాయి!

పువ్వులకుండే చక్కని (magnificient) రంగులు, ఆకర్షణీయంగా ఉండే ఆకాశం మరియు సముద్రాల రంగుల సమ్మేళనం, పువ్వుల యొక్క అందమైన ఆర్ట్‌వర్క్ మనకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. బాహ్య ప్రపంచపు ఏ రంగుల గురించి మనం చెబుతున్నామో, అవి నిజానికి మన మెదడుచే అర్థం చేసుకోబడిన వేరు వేరు వేవ్‌లెంగ్త్స్ (wavelengths) మాత్రమే.

వేవ్‌లెంగ్త్ (తరంగదైర్ఘ్యం) గురించి ఇక్కడ కొద్దిగా చెప్పాలి. ఎందుకంటే మా పాఠకులలో ప్రాథమిక విద్యతోనే చదువును ఆపేసిన వారుకూడా ఉన్నారు. సూర్యుని నుండి గాని, లేదా ఏదైనా లైట్ నుండి వచ్చే కాంతి కిరణాలు తరంగ రూపంలో (అంటే సముద్రం కెరటం ఆకారంలో) ప్రయాణించి మన కళ్ళను చేరతాయి. ( ) ఇంకా సులభంగా అర్థం కావాలంటే - ఓ కొండ ఉంది, భూమిపై నుండి ఆ కొండ ఎంత సైజులో ఎత్తుగా ఉందో, అదే సైజులో ఆ కొండ ప్రక్కనే ఓ లోయ, మరలా కొండ, మరలా లోయ ... ఇలా ఉన్నాయనుకుందాం. ఓ కొండ శిఖరంపై మనం బైక్‌పై ప్రయాణం మొదలుపెట్టి కొండపైనుండి క్రింది లోయ దిగువ వరకూ, మరలా ప్రక్క కొండ శిఖరం వరకూ, ఇలా ప్రయాణిస్తూ ఉంటే, మన ప్రయాణం ఎలా ఉంటుందో, కాంతి కూడా అలాగే ఓ తరంగంలా ప్రయాణిస్తుంది. అంతేగాని కాంతి ఓ సరళ రేఖ ( —— ) వలె ప్రయాణించదు. ఈ తరంగ మార్గంలోని రెండు శిఖరాల మధ్య నుండే దూరాన్ని తరంగ దైర్ఘ్యం లేదా వేవ్‌లెంగ్త్ అంటారు. ఈ వేవ్ లెంగ్త్ విలువ ఒకొక్క రంగుకి ఒక్కొక్కటి ఉంటుంది. ఉదాహరణకు ఊదారంగు చిన్న తరంగం వలె ( ) ప్రయాణిస్తే, ఎరుపురంగు పెద్ద తరంగం వలె ( ) ప్రయాణిస్తుంది. అంటే ఊదారంగు యొక్క తరంగదైర్ఘ్యం తక్కువ, ఎరుపు రంగు యొక్క తరంగదైర్ఘ్యం ఎక్కువ. అంటే ఎరుపురంగుతో ఉన్న కాంతి త్వరగా ప్రయాణిస్తుంది. అందుకే రైల్వే సిగ్నల్ లైట్స్‌లోగాని లేదా ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్‌లో గాని ఎరుపురంగును వాడతారు. మన కళ్ళకు కనిపించే కాంతిలో ఈ రంగులన్నీ ఉంటాయి. మన టివి, డివిడి మొ॥న పరికరాల రిమోట్ కంట్రోల్స్‌లో వాడే ఇన్‌ఫ్రారెడ్ కిరణాలు మనకు కనిపించవు. అలాగే అతినీలలోహిత (అల్ట్రావయొలెట్) కిరణాలు కూడా మనకు కనిపించవు. ఈ కిరణాల వేవ్‌లెంగ్త్స్‌ను మనకళ్ళు గుర్తించలేవు.

మన ముందున్న ఓ నీలం రంగు కారు మరియు ఓ ఎర్రని పువ్వుకు మధ్యనుండే తేడాను సులభంగా తెలుసుకోగలుగుతున్నాం. ఆ రెండింటి రంగుల మధ్యనున్న తేడా నిజానికి ఆ రెండింటి ద్వారా పరావర్తనం

(reflect) చెంది మన కళ్ళపై పడిన కాంతి యొక్క తరంగ దైర్ఘ్యంలోని తేడాయే!

ఈ రెండింటిపై కాంతి పడింది. వాటిమీద పడిన కాంతి పరావర్తనం చెంది మన కళ్ళకు చేరుకుంటుంది. అలా పరావర్తనం చెందేటప్పుడు, ఎర్రటిపువ్వు, తనపై పడిన కాంతిలోని ఇతర రంగులను పీల్చుకుని, ఎరుపు రంగును మాత్రమే పరావర్తనం చెందిస్తుంది. అందువలన మన కళ్ళు ఆ పువ్వు రంగును ఎరుపు రంగుగా గుర్తుపడతాయి.

ఈ విధంగా ఈ లోకంలో రకరకాల రంగులు లేకుండా, కేవలం నలుపు, తెలుపు షేడ్స్‌లోనే మనకు ప్రతీ దృశ్యం కనిపిస్తే ప్రపంచం అంత ఉత్తేజం (exciting)గా ఉండదు కదా!

అడవులు, సముద్రాలు మొదలైనవే కాదు, ఆహార పదార్థాలు సయితం రంగులతో మనుషులను సంతోషింప జేస్తుంటాయి. వాస్తవానికి ఉనికిలో నున్న ఈ రంగుల భావన దానికదే ఓ అద్భుతం!

ఈ రంగులను అందంగానూ సామరస్యంగానూ ఉపయోగంలో నుంచడం ద్వారా అల్లాహ్ మనకు ఓ గొప్ప వరాన్నిచ్చారు.

"ఏమీ? నీవు చూడటం లేదా? నిశ్చయంగా, అల్లాహ్‌యే ఆకాశం నుండి వర్షం కురిపించేవాడని, తరువాత దాని నుండి మేము రంగురంగుల ఫలాలను ఉత్పత్తి చేస్తామని! మరియు పర్వతాలలో తెల్లని, ఎర్రని వివిధరంగుల చారలను (కొన్నింటిని) మిక్కిలి నల్లగా కూడా చేస్తామని".

"మరియు ఇదే విధంగా మానవుల, ఇతరప్రాణుల మరియు పశువుల రంగులు కూడా వేర్వేరుగా ఉంటాయి. నిశ్చయంగా అల్లాహ్ దాసులలో జ్ఞానం గలవారు మాత్రమే ఆయనకు భయపడతారు. నిశ్చయంగా అల్లాహ్ సర్వశక్తిమంతుడు, క్షమాశీలుడు" **(ఖుర్'ఆన్ 35:27-28)**

**కన్ను మరియు టెక్నాలజీ** (సాంకేతిక పరిజ్ఞానం)

టెక్నాలజీలో జరుగుతున్న విశేష అభివృద్ధి వలన, మానవ కన్నులో నున్న టెక్నాలజీ ఎంత అద్భుతమైనదో నేడు మనం తెలుసుకో గలుగుతున్నాం. కాబట్టి జ్ఞానంలో అభివృద్ధి సాధించే కొద్దీ, ఇన్షాఅల్లాహ్, ఇంకా ఇలాంటి అద్భుతాలు వెలుగు చూస్తూనే ఉంటాయి.

కన్నుకు సంబంధించి ఏదైనా ఓ కొత్త విషయం కనుగొనగానే, అతి తొందరలోనే దానిని ఆధారంగా చేసుకుని ఓ కెమెరాగాని లేదా ఓ ఆప్టికల్ సిస్టమ్‌గాని మార్కెట్‌లో విడుదలవుతుంది.

ఎంత అభివృద్ధినయినా సాధించనీయండి. కాని మానవ కన్నుకు ఏ ఎలక్ట్రానిక్ సిస్టమ్ సరికాలేదు. ఇవన్నీ కూడా కన్ను యొక్క ప్రిమిటివ్ కాపీస్ మాత్రమే!

**లెన్స్ (కటకం) : కన్ను యొక్క ఫోకసింగ్ మెకానిజమ్**

ఏదైనా ఓ ఫొటో తీయాలంటే ముందుగా ఆ దృశ్యం స్పష్టంగా , షార్ప్‌గా ఉండేలా మనం ఫోకస్ చేసుకోవాలి.

కాని మన కంటిలో ఉండే లెన్స్ మాత్రం వస్తువునుండి మనకుండే దూరాన్ని అంచనావేసుకుని దానికదే ఆటోమెటిక్‌గా ఫోకస్ చేసుకుంటుంది. కెమెరాలు గాని, మైక్రోస్కోప్‌లుగాని, టెలిస్కోప్‌లుగాని, అవి ఆటోమెటిక్‌వి కాకపోతే, మనమే వాటిని ఎడ్జస్ట్ చేయవలసి వస్తుంది.

ఎంత ఆటోమెటిక్ కెమెరా అయినప్పటికిని, వెంటవెంటనే అటూ, ఇటూ తిప్పితే ఫోకస్ ఎడ్జస్ట్ కావడానికి, కెమెరా కొంత సమయం తీసుకుంటుంది. కాని మనిషి కన్ను అలా కాదు. ఒక సెకన్‌లోని అతి తక్కువ సమయంలోనే ఫోకస్ చేసుకోగలుగుతుంది. అలా జరిగేటప్పుడు కెమెరా వలే ముందు బ్లర్‌గా కనిపించి, తరువాత స్పష్టం కావడం లాంటిదేమీ జరుగదు. వెనువెంటనే స్పష్టంగా కనిపిస్తుంది. కన్నులో ఉండే ఇటువంటి టెక్నాలజీని ఇంతవరకూ కాపీ చేయలేకపోయారు.

ఐరిస్ మరియు పుపిల్‌కి వెనుకనే ఉండే లెన్స్ (lens), లోపలికి ప్రసరించే కాంతికిరణాలను ఆపి వాటిని రెటీనాపై ఫోకస్ చేస్తుంది.

లెన్స్, దాని చుట్టూ ఉండే కండరాల సహాయంతో, వచ్చే కాంతికిరణం యొక్క కోణాని (angle)కి అనుగుణంగా తన ఆకారాన్ని సరిచేసుకుని ఎల్లప్పుడూ ఆ కాంతికిరణాలు రెటీనాపై పడేలా మార్చుకుంటుంది.

మీ కళ్ళ దగ్గరగా ఉండే ఏదైనా ఓ పాయింట్‌ను చూస్తున్నప్పుడు, కండరాలు - లెన్స్‌ను మరింత ఉబ్బెత్తుగా (అంటే కుంభాకారంలో) వంగేలా చేస్తాయి. కాని దూరంగా ఉండే పాయింట్‌ని చూస్తున్నప్పుడు, ఆ కండరాలు సడలించబడి, లెన్స్‌ను కొద్దిగా ఫ్లాట్ (చదును) అయ్యేలా సాగదీస్తాయి. ఆ విధంగా దూరంగా ఉండే దృశ్యాలు స్పష్టంగా కనిపించేలా చేస్తాయి.

దీని ఫలితంగా పరిపూర్ణమైన, స్పష్టమైన దృశ్యాలు మెదడులో ఏర్పడతాయి.

ఒకవేళ కంటిలోని లెన్స్ దానికదే ఎడ్జస్ట్ చేసుకోనట్లయితే, దగ్గరి మరియు దూర వస్తువులను ఫోకస్ చేసుకోవడానికి ఇతర మార్గాలు వెతుక్కోవాలి.

కెమెరా ఫోకస్‌ను ఎడ్జస్ట్ చేసినట్లు, ఈ విధంగా ప్రతీసారి మన కంటి ఫోకస్‌ను ఎడ్జస్ట్ చేసుకోవాలంటే ఎంత అసౌకర్యంగా ఉండేదో కదా! ఇలాగయితే ఏదైనా వస్తువునుగాని, దృశ్యాన్ని గాని చూడాలంటే మనకు చాలా సమయం పడుతుంది. మన జీవితం దుర్భరంగా తయారౌతుంది.

మన మెదడు, కన్ను ఆటోమెటిక్‌గా పనిచేయడం వలన మనం చూడగలుగుతున్నాం. ఈ రోజు మనం వాడే కెమెరాల టెక్నాలజీ ఎన్నో సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఈ పరికరాలు క్రమంగా పాతబడి పాడయిపోయి పనిచేయడం మానేస్తాయి. వాటిలోని భాగాలను మార్చవలసి ఉంటుంది.

ప్రత్యేకమైన ఫాక్టరీలలో ఎన్నో రకాల పదార్థాలతో నిపుణులైన టెక్నీషియన్స్ ఈ కెమెరాలను తయారు చేస్తారు.

కాని దీనికి భిన్నంగా తల్లి గర్భంలో ఏకకణం - భాగాలుగా విడిపోయి కన్ను తయారవుతుంది. అప్పటినుండి వ్యక్తి యొక్క జీవిత కాలమంతా

పరిపూర్ణంగా పనిచేస్తూనే ఉంటుంది.

మీ తలపై ఓ వీడియో కెమెరాను కట్టుకుని, వీడియో రికార్డింగ్ చేసుకుంటూ, నడవడంగాని, పరుగెత్తడంగాని చేసి, ఆ తరువాత రికార్డ్ అయిన వీడియోను చూస్తే, దృశ్యాలు కదులుతున్నట్లు షేకింగ్‌గాను, స్లిప్పయినట్లు కనిపిస్తాయి.

ఏ కెమెరాలు లేకుండా మీరు పరుగెడుతూ మీ ముందర కనిపిస్తున్న దృశ్యాలను కళ్ళతో చూడండి. అవి మీకు పరుగెడుతున్నప్పుడు కూడా స్పష్టంగా కనిపిస్తూనే ఉంటాయి. మీరు పరుగెడుతున్నప్పుడు కూడా మీ రెండు కళ్ళు, రెండు వీడియో కెమెరాల వలే పనిచేస్తున్నాయి కదా! అయినా సరే కళ్ళు అనబడే ఈ సహజ కెమెరాలు మనకు అసౌకర్యానికి గురిచేయవు.

మన రెండు కళ్ళు తీసిన వీడియోలలో మాత్రం షేకింగ్‌లు, స్లిప్పింగులూ ఉండవు.

పైన చెప్పిన పోలికలన్నీ కూడా, కంటి నిర్మాణంలోని అద్భుతమైన ఆధారాలను తెలియజేస్తున్నాయి.

మానవునికి అవసరమైన అన్ని రకాల వ్యవస్థలతో, లోపంలేని విధంగా అల్లాహ్‌యే ఈ అద్భుత టెక్నాలజీని సృష్టించాడు.

> "వారితో ఇలా అను: 'ఆయనే మిమ్మల్ని సృజించాడు. మరియు ఆయనే మీకు వినికిడినీ, **చూపును** మరియు హృదయాలనూ ఇచ్చాడు. (అయినా) మీరు **కృతజ్ఞతలు తెలిపేది చాలా తక్కువ!**" (ఖుర్'ఆన్ 67:23)

**ముగింపు :**

మనం పుట్టినప్పటి నుండీ మన కనురెప్పలు తెరుస్తున్నాము, మూస్తున్నాము. ఒకొక్కసారి మన కళ్ళ వెంట నీళ్ళు వస్తుంటాయి. కాని వీటన్నింటిలో ఎంత అద్భుతం దాగి ఉందో ఇంతవరకూ మీరు చదివారు.

ఈ విషయాలు మీకు తెలియనప్పుడు కూడా మీ కళ్ళు మాత్రం వాటిపని అవి చేసుకుంటూనే ఉన్నాయి.

మన కళ్ళ యొక్క పారదర్శకత (transparency) నుండి, దృశ్యం రెటీనాపై తలక్రిందులుగా పడటం, సరియైన పరిమాణంలో కళ్ళల్లో నీళ్ళు ఉత్పత్తి కావడం, రెటీనా నుండి నరాలు మెదడుకి కలిసి ఉండటంలోని ప్రతీ చిన్న వివరం కూడా పోల్చలేని అద్భుత సృష్టికి నిదర్శనం. అత్యున్నత వివేకంతో జరిగిన అద్భుత సృష్టికి సజీవ సాక్ష్యాలలో ఒకటి కన్ను.

పోల్చలేని వివేకం అల్లాహ్‌కే చెందుతుంది. ఆయన సకలలోకాలకు ప్రభువు. అల్లాహ్ యొక్క శక్తికి హద్దులు లేవు.

> **"ఆయనే, అల్లాహ్! మీ ప్రభువు. ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు. ఆయనే సర్వానికి సృష్టికర్త. కావున మీరు ఆయననే ఆరాధించండి. మరియు ఆయనే ప్రతిదానికి బాధ్యుడు."**
> (ఖుర్'ఆన్ 6:102)

ఉదాహరణకు కళ్లున్న ఓ వ్యక్తికి మధ్యలో చూపు సడెన్‌గా పోయిందని అనుకోండి.

ఇక అప్పటినుండి అతనికుండే ఇతర కోరికలు, ప్రణాళికలు అన్నీ మూలన పడిపోతాయి. అతనికుండే ఏకైక కోరిక ఒకటే - పోయిన చూపును తిరిగిపొందడం. ఒకవేళ అతనికి వైద్యం చేయించి తిరిగి చూపురావడానికి, ఎవరైనా సహకరిస్తే వారిపై అతనికి ఎంత కృతజ్ఞత కలుగుతుంది! ఒక్కసారి ఆలోచించండి, చూపు కలిగిఉండటం మనిషికి ఎంత పెద్ద వరమో!

> "అల్లాహ్! ఆయనే భూమ్యాకాశాలను సృష్టించాడు మరియు ఆకాశం నుండి నీటిని కురిపించి, దాని నుండి మీ కొరకు ఆహారంగా ఫలాలను పుట్టించాడు. మరియు తన ఆజ్ఞతో, ఓడలను మీకు ఉపయుక్తంగా చేసి సముద్రంలో నడిపించాడు. మరియు నదులను కూడా మీకు ఉపయుక్తంగా చేశాడు.
>
> మరియు ఎడతెగకుండా, నిరంతరం పయనించే సూర్యచంద్రులను మీకు ఉపయుక్తంగా చేశాడు. మరియు రాత్రింబవళ్ళను కూడా మీకు ఉపయుక్తంగా ఉండేటట్లు చేశాడు.
>
> మరియు మీరు అడిగినదంతా మీకు ఇచ్చాడు. **మీరు అల్లాహ్ అనుగ్రహాలను లెక్కించదలచినా లెక్కించజాలరు**. నిశ్చయంగా మానవుడు దుర్మార్గుడు, కృతఘ్నుడు." **(ఖుర్'ఆన్ 14:32-34)**

మరి ఇన్ని చేసిన అల్లాహ్‌కు మనం కృతజ్ఞత చూపిస్తున్నామా?

మన మెదడు (brain) కాంతి చొరబడకుండా insulate చేయబడింది. అంటే దానర్థం మెదడు లోపల చీకటిగా ఉంటుంది. ఏ కాంతి అయితే మన కళ్ళపై పడుతుందో అది మెదడు లోపలకి చేరదు. అంటే మెదడులోని దృశ్యకేంద్రాన్ని ఎన్నడూ ఈ కాంతి తాకదు. కాని మెదడులో నెలకొని ఉన్న చీకటిలో, మన చుట్టూ కనిపిస్తున్న ఈ రంగుల ప్రపంచాన్ని, ప్రకాశవంతంగా చూడగలుగుతున్నాము.

మన కళ్ళల్లో ఏర్పడే దృశ్యం చాలా షార్ప్‌గానూ, చాలా భిన్నంగానూ ఉంటుంది. ఈ శతాబ్దంలోని అభివృద్ధి చెందిన టెక్నాలజీ కూడా 'కంటి టెక్నాలజీ'కి సరికాదు.

మీరిప్పుడు ఈ పుస్తకాన్ని చదువుతున్నారు. ఒకసారి చదవడం ఆపి, మీ చుట్టూ చూడండి. ఎంతో షార్ప్‌గా దృశ్యాలు కనిపిస్తున్నాయి! కాని ప్రపంచంలో ఎంతో శ్రేష్ఠమైన టెక్నాలజీని ఉపయోగించి తయారైన టి.వి. (TV) లో కూడా ఇంత షార్ప్‌గా నున్న దృశ్యాన్ని మీరు చూడగలరా?

మన కళ్ళతో చూసేలాంటి షార్ప్ దృశ్యాలను సాధించడానికి వంద సంవత్సరాల క్రితం నుండి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఫ్యాక్టరీలను స్థాపించారు. పరిశోధన జరుగుతూ ఉంది. ఎంత జరుగుతున్నా ఆ షార్ప్‌నెస్‌ను సాధించలేకపోయారు. అంతేకాకుండా టివి(TV)లో మనం చూసే దృశ్యం 2డి (టూ డైమన్షనల్). కాని మన కళ్ళద్వారా మెదడుకు అందే దృశ్యం త్రీడి (త్రీ డైమన్షనల్).

ఎన్నో సంవత్సరాల నుండి వేల సంఖ్యలో ఇంజినీర్లు, 3డిలో

కనిపించే మన కళ్ళ దృశ్య గుణానికి సరిపోయే టివి(TV)ని తయారు చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. త్రీడి టివిని కూడా తయారుచేశారు. కాని అది మనకు కనిపించాలంటే ప్రత్యేకమైన కళ్ళద్దాలను ఉపయోగించాలి. అంతేకాకుండా అది కృత్రిమమైన త్రీడి. సహజమైనది కాదు.

అంతేకాకుండా, కనిపించే ఆ దృశ్యంలోని వెనుక భాగం చాలా బ్లర్‌గానూ, ముందరి భాగం పేపర్ సెట్టింగ్‌లా ఉంటుంది. కెమెరాలోనూ, టివి (TV) లోనూ దృశ్యం యొక్క క్వాలిటీ బాగా తగ్గిపోతుంది.

డార్విన్ ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని సమర్ధించే ఎవల్యూషనిస్టులు ఇంత షార్ప్‌గా, distinct దృశ్యాన్ని కన్ను ఉత్పత్తి చేయగలగడంలోని మెకానిజమ్‌ని, అప్రయత్నంగానే (బై ఛాన్స్) తయారైందని ప్రకటిస్తున్నారు.

ఒకవేళ ఎవరైనా సరే, మీ ఇంటిలోని టివి(TV) దానికదే అనుకోకుండా తయారైందని, దాని అణువులన్నీ దగ్గరగా జేరి ఈ టివి అనే పరికరం తయారై దృశ్యాలను చూపిస్తుందని చెబితే మీకేమనిపిస్తుంది?

వేల సంఖ్యలోనున్న పరిశోధకులు చేయలేని పనిని, ఈ అణువులు వాటికవే చేసేస్తాయా?

కళ్ళు చూసే దృశ్యం క్వాలిటీ కంటే, చాలా తక్కువ క్వాలిటీలో దృశ్యాన్ని చూపే టివి లాంటి పరికరాలే వాటికవే బై ఛాన్స్ తయారు కానప్పుడు, మన కళ్ళు గాని, అవి ఉత్పత్తి చేసే అత్యున్నత క్వాలిటీ దృశ్యాలుగాని, బై ఛాన్స్ తయారౌతాయని ఎలా అనుకున్నారు?

**ఓ కారుషెడ్‌లోకి ఇనుప ముక్కలు, గాజుపెంకులు, రబ్బరు ముక్కలు విసిరేస్తే, కొంతకాలానికి అవి అన్నీ వాటికవే మార్పుచెంది, షెడ్‌లో నుండి ఓ అందమైన 'కారు' బయటికి వచ్చింది ... అని ఎవరైనా చెబితే మీరు నమ్ముతారా?**

సృష్టి దానికదే స్వయంగా తయారు కాలేదు. సృష్టిలోని ప్రతీదానిని తయారుచేసిన 'సృష్టికర్త' ఒకరున్నారు. డార్విన్ సిద్ధాంతం ఎప్పటికీ సిద్ధాంతమే! **అది సైన్స్ కాదు.** అది కేవలం ఓ మనిషి ప్రతిపాదించిన తప్పుడు సిద్ధాంతం మాత్రమే. కొన్ని సిద్ధాంతాలను తప్పు అని నిరూపించడానికి, కొన్ని సంవత్సరాలు చాలు. కాని కొన్ని సిద్ధాంతాలు తప్పు అని నిరూపించడానికి చాలా సంవత్సరాలు పట్టవచ్చు. గ్రీకు శాస్త్రవేత్త అరిస్టాటిల్‌కు మరియు 'గెలీలియో'కు మధ్య దాదాపు 2000 సంవత్సరాల తేడా ఉంది. అరిస్టాటిల్‌వి సిద్ధాంతాలు మాత్రమే. ఆయన సిద్ధాంతం ప్రకారం ఎక్కువ బరువున్న వస్తువును, తక్కువ బరువున్న వస్తువును తీసుకొని, ఎత్తయిన ప్రదేశం నుండి క్రిందకు వదిలితే, ఎక్కువ బరువున్న వస్తువు తొందరగా భూమిని చేరుతుంది. తక్కువ బరువున్న వస్తువు భూమిని ఆలస్యంగా చేరుతుంది.

కాని గెలిలియో 100 పౌండ్ల బరువున్న ఓ ఇనుప గుండును, 1 పౌండ్ బరువున్న మరో ఇనుపగుండును పీసా గోపురం పై నుండి వదిలితే, రెండూ కూడా ఒకే కాలంలో భూమిని చేరుకుంటాయని ప్రయోగం ద్వారా నిరూపించాడు. ఆ విధంగా అరిస్టాటిల్ సిద్ధాంతాన్ని తప్పు అని నిరూపించాడు. (మరిన్ని వివరాలకు మరియు తెలుగులో సులభంగా అర్థం కావడానికి సాక్షి దినపత్రిక 02/12/09 జిల్లా స్పెషల్ 9వ పేజీ చూడండి). అరిస్టాటిల్ సిద్ధాంతం తప్పు అని నిరూపణ జరగడానికి దాదాపు 20 శతాబ్దాలు (అంటే 2000 సంవత్సరాలు) పట్టింది.

డార్విన్ సిద్ధాంతం శాస్త్రీయ వాస్తవం కాదని ఎన్నో పరిశోధనలు చెబుతున్నాయి. కాని అవి పాఠ్యపుస్తకాల (Text Books)లో ప్రచురించ బడటం లేదు. అవి ప్రచురించబడి విస్తృత ప్రచారం జరిగిన రోజున సత్యాలు వెలుగులోకి వస్తాయి.

హారున్-యహ్యా సాక్ష్యాధారాలతో 'Atlas of Creation' అనే పుస్తకాన్ని శిలాజాల ఫొటోలతో సహా ముద్రించారు. దానిని ఫ్రాన్స్ దేశంలో Text Bookగా స్వీకరించారు. అయితే యూరప్‌లోని తీవ్రవత్తిడి కారణంగా వారు ఆ పుస్తకాన్ని పాఠ్యాంశాల నుండి తొలగించారు. (ఈ పుస్తకాన్ని ఇంగ్లీష్‌లో చదవాలనుకునేవారు **www.harun-yahya.com** లో చదవవచ్చు.

**(అయిపోయింది)**

**వచ్చే నెలలో అల్లాహ్ యొక్క అద్భుతసృష్టిలోని మరో అంశాన్ని ఇన్షాఅల్లాహ్ అందిస్తాము.**


# 'శాంతిబాట'

**చందాదారులుగా చేరగోరువారు**

**క్రింది ఎడ్రస్‌కు రూ. 180/- M.O. చేయండి :**

**వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ**
2-8-31, కోట బజార్, సామర్లకోట-533440

మీ పూర్తి ఎడ్రస్ మరియు ఫోన్ నెంబర్లను, మనియార్డర్ ఫామ్ క్రింది భాగాన గల ఖాళీలో వ్రాసి ఏ సంచిక నుండి మీకు శాంతిబాట పత్రికను పంపమంటారో తెలియజేయండి.

మీ ఎడ్రస్‌గాని, ఫోన్ నంబర్‌గాని మారితే, వెంటనే పోస్ట్‌కార్డ్‌పై వ్రాసి పై ఎడ్రస్‌కు పంపించండి. లేదా క్రింది నంబర్‌కు డయల్ చేసి తెలియజేయండి.

Cell: **9491103017**
Email: **velugubaata@gmail.com**

## క్రిందటి సంచికలో ఓ ముఖ్యగమనిక ఇచ్చాము

ఇస్లాం ధర్మంలో వ్యాపారం చేయడం హలాల్. బుక్‌స్టాల్‌ను గాని, పబ్లిషింగ్ సంస్థను గాని ఏర్పాటుచేసుకుని, పుస్తకాలను అమ్మడం హలాల్ వ్యాపారమే! వాటి వలనే మనకు అవసరమైన ఇస్లామీయ సాహిత్యం అందుబాటులో ఉండే అవకాశం కలిగింది.

ఎవరైతే తమ జీవనోపాధికొరకు, డబ్బు సంపాదన కొరకు మాత్రమే 'ఇస్లాం ధర్మప్రచారం' పేరుతో పనిచేస్తూ బిద్‌అత్‌కు కారణమవుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారో వారితో మాకు ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాని ఎటువంటి సంబంధం లేదని ప్రకటించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులను అర్థంచేసుకుని, ఇటువంటి ప్రకటన ఇవ్వడం చాలా ముఖ్యమని భావించి ఇచ్చాము.

ఒకవేళ 'శాంతిబాట' ఏదైనా కార్యక్రమాన్ని ఎక్కడైనా నిర్వహించదలిస్తే, ఈ పత్రికలో ఆ కార్యక్రమ వివరాలను ఇన్షాఅల్లాహ్ తప్పనిసరిగా తెలియజేస్తాము. బాధ్యతగల రిజిష్టర్డ్ సంస్థలు ముందు జాగ్రత్త చర్యగా ఇటువంటి ప్రకటనల ద్వారా జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.

ట్రూవిజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా 'ఖుర్‌ఆన్ అద్భుతాలు - మొదటిభాగం' డివిడిని, ఇన్షాఅల్లాహ్, తెలుగులో త్వరలో రిలీజ్ చేస్తున్నాము. అదొక డాక్యుమెంటరీ. అందులో మాట్లాడే వక్తలు ఎవరూ కనిపించరు. కేవలం ఖుర్‌ఆన్ అద్భుతమే కనిపిస్తుంది.

నిస్వార్థంతో, నిజాయితీగా, ఇహలోక ప్రయోజనాన్ని ఆశించకుండా పరలోక లాభాపేక్షతో పనిచేసే వారితోనే మాకు పటిష్ఠమైన సంబంధాలుంటాయి. ఒకవేళ ఎవరైనా మా ప్రకటనను తమకు అన్వయించుకుని ఫీలయితే, వారి బాధకు మేము బాధ్యులం కాదు.

అల్లాహ్‌పై మరియు ఆయన ప్రవక్త(స)పై ప్రేమగలవారు, ఈ ఇస్లామీయ పత్రికను ఆదరిస్తున్నారు. వారి ఆదరణను పొందే అవకాశాన్ని కల్పించిన 'అల్లాహ్'కు మేము ఎంతగా కృతజ్ఞతలు తెలియజేసినా అవి తక్కువే!

## మనవి

'శాంతిబాట' తొలిపత్రిక రమదాన్ తొలిరోజున ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో, ఆగష్టు 2009గా ప్రింట్ చేయడం జరిగింది. కాని ఆ కాపీలు సెప్టెంబర్ మొదటి వారంలో పంపిణీ అయ్యాయి. అందువలన ఒక నెల మేము వెనుకబడినట్లు మా పాఠకులకు అనిపించవచ్చు. 6 నెలలు పూర్తయ్యేసరికి మీ అందరికీ 6 సంచికలను అందజేసే విధంగా, ఇన్షాఅల్లాహ్, ప్రయత్నిస్తున్నాము. డిశంబర్, జనవరి సంచికలను కలిపి 84 పేజీలతో జనవరి 2010లోనే అందించడానికి, ఇన్షాఅల్లాహ్, ప్రయత్నిస్తున్నాము.

DTDC కొరియర్ సర్వీస్ వారితో మేము చేసుకున్న ఒప్పందం ద్వారా, పత్రిక కాపీలలో 85 శాతం, ఈ కొరియర్ వారే పంపిణీ చేస్తున్నారు. అయితే కొన్ని ఏరియాల్లో వీరి సర్వీస్ సరిగా లేకపోవడం వలన, కొన్ని కాపీలు వెనక్కి తిరిగిరావడం లేదా అందకపోవడం జరుగుతుంది.

ఒక ఊరికి ఒకేసారి పోస్ట్ చేయడం జరుగుతుంది. ఒకవేళ మీ ఊరిలో కొందరికి కాపీలు అంది, మరికొందరికి అందకపోతే 9491103017కి డయల్ చేసి వెంటనే తెలియజేయండి.

పల్లెటూర్లకు బుక్-పోస్ట్ ద్వారా పంపడం జరుగుతుంది. కొన్ని పల్లెలకు ఇవి 15 రోజులకుగాని చేరటం లేదు. ఈ సమస్యలను అర్థం చేసుకోమని పాఠకులను కోరుతున్నాము.

ఒక్కొక్క కాపీకి పోస్ట్‌తో కలిసి ప్రస్తుతం రూ. 31 ఖర్చవుతుంది. పత్రిక కొరకు ఎవరినీ నియమించుకోలేదు. అంతా స్వచ్ఛందంగానే జరుగుతుంది. వెనక్కి తిరిగి వచ్చిన కాపీలను బుక్‌పోస్ట్‌ద్వారా తిరిగి పంపవలసి వస్తుంది. కర్నూల్‌కి పంపిన మొత్తం 38 ఎడ్రస్‌లకు కాపీలు అందలేదని తెలిసి, మరలా బుక్‌పోస్ట్ ద్వారా అందరికీ 2,3 సంచికలను పంపించడం జరిగింది. ఇంత ఖర్చు అవుతున్నాసరే, కొందరికి సకాలానికి పత్రికను అందజేయలేక పోతున్నందుకు చింతిస్తున్నాము.

**- శాంతిబాట టీమ్**

నాస్తికుల అజ్ఞానం కోసమే ప్రారంభించిన ఈ శీర్షికలో, ఈ సంచికలో ఒక ఆస్తికుని అజ్ఞానాన్ని తెలియజేయవలసిన అవసరమేర్పడింది.

**'జీవితాన్ని సవాలు చేసే ప్రశ్నలు'** అంటూ ఓ మత ధర్మానికి చెందిన వ్యక్తి ఓ పుస్తకాన్ని ప్రచురించడం జరిగింది. 'శాంతిబాట' పాలసీ ప్రకారం ఓ మతధర్మం వారి పుస్తకాలపై చర్చించడం జరగదు. కాని ఆ పుస్తకంలో ఖుర్'ఆన్ గురించి అవాస్తవాలతో ఓ అధ్యాయంలో 4 పేజీలు వ్రాయడం చూసిన తరువాత, ఆ అజ్ఞానాన్ని ఖండించవలసిన బాధ్యతను తీసుకున్నాము.

ఆ పుస్తకం వెనుక ఇచ్చిన బయోడేటాను బట్టి, రచయిత బి.కామ్. చదువుకున్నారని తెలుస్తుంది. కాని సైన్స్ గురించి వ్రాస్తూ, డయాగ్రమ్స్ కూడా ఇచ్చారు. ఆ విషయాలలో అతని జ్ఞానం గురించి చర్చించ దలచుకోలేదు. ఈ వ్యాసం చదివాక అతని జ్ఞానాన్ని, ఇన్షాఅల్లాహ్, మీరే అంచనా వేయ గలుగుతారు.

ఖుర్'ఆన్‌లో యేసును లోకరక్షకుడు అని చెప్పినట్లు, 3వ సూరహ్‌లోని 19 నుండి 21 వాక్యాలను ఉదహరించాడు రచయిత. కాని ఆ సూరహ్‌లోని ఆ వాక్యాలలో యేసు (ఈసా - అస) వారి ప్రస్తావన లేనే లేదు. బహుశా 19వ సూరహ్‌లోని వాక్యాలను వ్రాయబోయి, 3వ సూరహ్ అనుకుని ఉండవచ్చు.

ఈ మాటలు అతను ఖుర్'ఆన్ చదివి వ్రాసినవి కావు. అతని మతధర్మానికి చెందిన వారెవరో వ్రాసిన మాటలను చదివి, అలా వ్రాశాడే తప్ప, ఖుర్'ఆన్ జ్ఞానం అతనికి లేదని స్పష్టంగా తెలుస్తుంది. కాని పుస్తకం చదివిన వారు, ఇతను ఖుర్'ఆన్ చదివి వ్రాశాడనుకుంటారు.

ఖుర్'ఆన్‌లోని 19వ సూరహ్‌లో 21వ వాక్యంలో ఈసా(అస)వారిని 'ప్రజలకు ఒక సూచనగా మరియు కారుణ్యంగా పంపుతున్నాము' అని ఉంది. ప్రజలకు కారుణ్యమనే ఉంది గాని లోక రక్షకుడు అని లేదు. కాని ఖుర్'ఆన్ గ్రంథంలో ముహమ్మద్(స) వారిని ఉద్దేశించి ఇలా చెప్పబడింది:

**"... మేము నిన్ను సర్వలోకాల వారి కొరకు కారుణ్యంగా మాత్రమే పంపాము" (ఖుర్'ఆన్ 21:107)**

పై వాక్యంలో అంతిమ దైవ ప్రవక్త అయిన ముహమ్మద్(స) వారిని ప్రజలకు మాత్రమే కారుణ్యంగా కాకుండా, **సకలలోకాలకు కూడా కారుణ్యమని** చెప్పడం జరిగింది.

ఎవరో చెప్పిన విషయాలను నమ్మే బదులు ఈ సోదరుడు నిజంగా ఖుర్'ఆన్ గ్రంథాన్ని చదివుంటే, ఇతనికి 'సత్యం' తెలిసి ఉండేది. సకల లోకాలకు కారుణ్యమైన ముహమ్మద్(స)వారి విధానాన్ని అనుసరించే అవకాశం, ఇన్షా అల్లాహ్, కలిగేది.

'యేసు' (ఈసా - అస)వారి గురించి మంచిగా చెప్పిన విషయాల గురించి వ్రాశాడాయన. ఖుర్'ఆన్ దివ్యగ్రంథం. ప్రవక్తలందరిపై చాలా గౌరవాన్ని కలిగిస్తుంది. ఏ ప్రవక్త పేరు చదివినా, లేక విన్నా సరే వెంటనే అలైహిస్సలాం అని ప్రతీ ముస్లిమ్ చెప్పే విధంగా ఖుర్'ఆన్ గ్రంథం సంస్కరించింది.

అద్భుతమేమిటంటే, ఇస్లాం గురించి పెద్దగా తెలియకపోయినా సరే, ప్రార్థనలు చేయనివాడయినా సరే, ఏ ముస్లిమ్ కూడా ఏ ప్రవక్త గురించి నీచంగా మాట్లాడడు. అత్యంత గౌరవాన్నిస్తాడు. ఇక ధర్మాన్ని అనుసరించే 'ముస్లిమ్' అయితే, అతనిని నిద్రనుండి లేపి, ఏ ప్రవక్త పేరైనా వినిపిస్తే, వెంటనే నిద్ర కళ్ళతో 'అలైహిస్సలాం' అంటాడు. ముస్లిములకి ప్రవక్తలంటే ఇంత గౌరవం కాబట్టే, ముహమ్మద్(స)వారి గురించి చెడుగా వ్రాస్తూ వేల సంఖ్యలో పాశ్చాత్య దేశాల వారు పుస్తకాలు ముద్రించినా సరే, 'ఈసా'(అస) వారిపై ఒక్క పుస్తకం కూడా చెడుగా ఏ ముస్లిమ్ వ్రాయడానికి ప్రయత్నించ లేదు.

ఈ సందర్భంగా 'ముస్లిమ్' ముసుగులో ఓ మోసగాడు వ్రాసిన వ్రాతల గురించి ఇక్కడ చెబితే సమంజసంగా ఉంటుంది. ముహమ్మద్(స)వారిపై వేల సంఖ్యలో ఓ మతధర్మం వారు చెడుగా వ్రాసినా సరే, ముస్లిములు మాత్రం ఈసా(అస)వారిపై చెడుగా వ్రాయకపోవడానికి కారణం - ఖుర్'ఆన్ వారి నోటిని కట్టడి చేసిందట. పరోక్షంగా ఆ మోసగాడు చెప్పేదేమిటంటే, ముస్లిములు కూడా, ఖుర్'ఆన్ చెప్పకపోతే అలా వ్రాసేసి ఉండేవారు అని. కాని వారు అలా వ్రాయకపోవడానికి కారణం - వారికి ప్రవక్తలపైనున్న ప్రేమ.

నిజానికి ముస్లిములకి ప్రవక్తలపై ఉన్నటువంటి గౌరవం, మరొకరికి సాధ్యం కాదు. ప్రవక్తలపై అంతటి ప్రేమను, గౌరవాన్ని కలుగజేసిన దివ్యగ్రంథం - ఖుర్'ఆన్. ప్రవక్తలనందరినీ ముస్లిములు ప్రేమిస్తారు గనుక, ఈసా(అస)వారిని కూడా ప్రేమించడం వలనే ఆయనకి వ్యతిరేకంగా వ్రాయకుండా అభిమానిస్తున్నారని చెబితే, క్రైస్తవ సోదరులకి ముస్లిములపై ప్రేమ కలిగే అవకాశముందని భావించి, విద్రోహ మనస్సుతో విషాన్ని వ్రాతలలో నింపాడు 'ముస్లిమ్' ముసుగులోనున్న ఆ మోసగాడు.

**మానవులలో కెల్లా ఉత్తములు ప్రవక్తలు. సృష్టికర్తయైన 'అల్లాహ్' చే అనుగ్రహించబడిన వారు ప్రవక్తలు.**

కాని అలాంటి ప్రవక్తలను నీచంగా చిత్రించిన గ్రంథాలు కూడా ఉన్నాయని ఇంతకు ముందే మాకు తెలిసి ఉన్నప్పటికిని, ఈ రచయిత తన పుస్తకంలో కూడా అదే విషయాన్ని వ్రాయడం జరిగింది. ప్రవక్తలను పాపాత్ములని నమ్ముతున్న ఇతనిని అల్లాహ్ క్షమించి సన్మార్గం చూపుగాక! (ఆమీన్)

ఖుర్'ఆన్ గ్రంథంలో 3వ సూరహ్‌లో 55వ వాక్యంలో "**ఓ ఈసా! నేను నిన్ను తీసుకుంటాను**" అనే వాక్యాన్ని ఉదహరించి, ఆ వాక్యం బ్రాకెట్లో ఇలా వ్రాయడం జరిగింది: 'అరబిక్‌లో నీ మరణానికి నేను కారణం'.

అయితే ఆ వాక్యంలో నున్న 'ముతవఫ్ఫీ' అనే అరబీ పదానికి భాషాపరమైన అర్థం 'to take in full' నిన్ను పూర్తిగా తీసుకుంటాను. కాని ఇక్కడ వీరు మరణం అనే అర్థాన్ని తీసుకున్నారు.

అది మరణం కాదనే విషయం సరిగ్గా అర్థం కావాలంటే, ఖుర్'ఆన్ గ్రంథంలోని 4వ సూరహ్‌లోని 157వ వాక్యాన్ని చదవాలి.

> "మరియు వారు : "నిశ్చయంగా, మేము అల్లాహ్ యొక్క సందేశహరుడు, మర్యమ్ కుమారుడైన, ఈసా మసీహ్‌ను చంపాము" అని అన్నందుకు మరియు వారు **అతనిని చంపనూ లేదు మరియు శిలువపై ఎక్కించనూ లేదు. కాని వారు భ్రమకు గురిచేయబడ్డారు**" (ఖుర్'ఆన్ 4:157)

ఖుర్'ఆన్ గ్రంథం నుండి కనీసం కొంత భాగమైనా చదివి ఉంటే, రచయితకు సత్యం అర్థమై ఉండేది.

అతి **ఘోరమైన అసత్యాన్ని** ఖుర్'ఆన్ గ్రంథానికి ఆపాదిస్తూ సూరహ్ 94లోని మొదటి 3 వాక్యాలను ఉదహరిస్తూ క్రింది విధంగా వ్రాశాడు.

"ప్రవక్తలందరూ జన్మతా కర్మతా పాపాత్ములని"

పై వాక్యం ఖుర్'ఆన్ వాక్యం కాదు. ఇది ఎంత ఘోర అసత్యమో, తెలియడానికి అందుబాటులో నున్న కొన్ని తెలుగు అనువాదాలను క్రింద ఇస్తున్నాము.

తెలుగు అనువాదాలు:

1. **దివ్య ఖుర్'ఆన్**, అనువాదకులు: షేక్ హమీదుల్లా షరీఫ్, ప్రచురించబడిన సంవత్సరం: 1995

   "**మేము నీ హృదయాన్ని నీ కొరకు తెరవలేదా? నీ నడుమును విరిచేస్తూ వుండిన ఒక పెద్ద భారాన్ని నీపైనుండి దించి వేశాము.** నీ కొరకు నీ పేరు ప్రఖ్యాతుల్ని ఇనుమడింపజేశాము. కనుక కష్టాలతో పాటు తప్పనిసరిగా సుఖాలు కూడా ఉన్నాయి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కష్టాలతో పాటు తప్పనిసరిగా సుఖాలు కూడా ఉంటాయి.

2. **ఖుర్'ఆన్ అవగాహనం**, అనువాదకులు: ఎస్.ఎమ్. మలిక్ ప్రచురించబడిన సంవత్సరం: 2001

   "**(ప్రవక్తా!) మేము నీ అంతర్యాన్ని నీ కోసం విప్పారజేయలేదా? నీ నడుములు విరగ్గొడుతున్న భారాన్ని నీపైనుంచి దించి వేశాము.** నీ కోసమని నీ ప్రస్తావనా ఖ్యాతిని పరివ్యాప్తం చేశాము. వాస్తవానికి సదా సంకటంతో పాటు సౌలభ్యమూ ఉంది. నిస్సందేహంగా సంకటంతో పాటు సౌలభ్యమూ ఉంది. కనుక తీరుబడి కలిగినప్పుడు ఆరాధన సాధన చెయ్యి. ఇంకా నీ ప్రభువు వైపునకే మరలు.

3. **దివ్య ఖుర్'ఆన్ సందేశం** : డాక్టర్ అబ్దుర్రహీమ్ బిన్ ముహమ్మద్ మౌలానా (సౌదీ అరేబియా), ప్రచురించబడిన సంవత్సరం: 2008

   **(ఓ ముహమ్మద్!) ఏమీ? మేము నీ కొరకు నీ హృదయాన్ని తెరువలేదా?**
   **మరియు మేము నీ భారాన్ని నీపై నుండి దించి వేయలేదా?**
   **ఏదైతే నీ వెన్నును విరుస్తూ ఉండిందో**
   మరియు నీ పేరు ప్రతిష్ఠలను పైకెత్తలేదా?
   నిశ్చయంగా ఎల్లప్పుడు కష్టాలతో పాటు సుఖం కూడా ఉంటుంది.
   నిశ్చయంగా ఎల్లప్పుడు కష్టాలతో పాటు సుఖం కూడా ఉంటుంది.
   కావున నీకు తీరిక లభించినప్పుడు ఆరాధనలో నిమగ్నుడవైపో!
   మరియు నీ ప్రభువు నందే ధ్యానం నిలుపు

ముస్లిములు మరియు ముస్లిమేతరులు చేసిన కొన్ని ఇంగ్లీష్ అనువాదాలు: రచయిత 94వ సూరహ్ నుండి ఉదహరించిన 3 వాక్యాల అనువాదాలను మాత్రమే దిగువన అందిస్తున్నాము. క్రింది అనువాద పుస్తకాలు ఆ రచయిత పుట్టకముందే ప్రచురించబడినవి.

1. Have We not expanded thee thy breast?-
2. **And removed from thee thy burden**
3. The which did gall thy back?- **(Yusuf Ali)**

1. Have We not expanded for you your breast,
2. **And taken off from you your burden,**
3. Which pressed heavily upon your back, **(Shakir)**

1. Have We not caused thy bosom to dilate,
2. **And eased thee of the burden**
3. Which weighed down thy back; **(Pickthall)**

1. Have We not opened thy breast;
2. **and eased thee of thy burden,**
3. which galled thy back; **(Sale)**

1. Have We not opened your breast for you (O Muhammad (Peace be upon him))?
2. **And removed from you your burden**,
3. Which weighed down your back? **(Md. Al-Hilali & Muhsin Khan)**

1. Have we not expanded for thee thy breast?
2. **and set down from thee thy load**
3. which galled thy back? **(Palmer)**

1. Did We not expand thy breast for thee
2. **and lift from thee thy burden,**
3. the burden that weighed down thy back? **(Arberry)**

1. HAVE we not OPENED thine heart for thee?
2. **And taken off from thee thy burden,**
3. Which galled thy back? **(Rodwell)**

(బ్రాకెట్లలో ఇచ్చినవి అనువాదకుల పేర్లు)

ముందుగా చెప్పినట్లు పై ఇంగ్లీష్ అనువాదాలన్నీ ఈనాటివి కావు చాలా సంవత్సరాల క్రితమే జరిగినవి.

94వ సూరహ్‌లోని పై వాక్యాలు 'ముహమ్మద్(స)'వారిని ఉద్దేశించి అల్లాహ్ చెప్పినవి. వీటిలో ఎక్కడైనా ప్రవక్తలు జన్మతా, కర్మతా పాపాత్ములని ఉందా?

తనకు నచ్చిన ప్రవక్తను గొప్పగా చెప్పుకోవడానికి మిగిలిన ప్రవక్తల నందరినీ పాపాత్ములుగా చిత్రీకరించే పాపానికి పూనుకున్నారు.

ప్రవక్తల మధ్య తారాతమ్యం చూపించవద్దని, ముహమ్మద్(స)వారు ముస్లిములకు బోధించారు. క్రింది ఖుర్'ఆన్ వాక్యం ప్రవక్తల గురించి చెబుతుంది:

**"మరియు ఎవరు అల్లాహ్‌కు మరియు ప్రవక్తకు విధేయులై ఉంటారో, అలాంటివారు అల్లాహ్ అనుగ్రహం పొందిన ప్రవక్తలతోనూ, సత్యవంతుల తోనూ, (అల్లాహ్) ధర్మం కొరకు ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల (షహీదుల)తోనూ, సద్వర్తనులతోనూ చేరి ఉంటారు. మరియు అలాంటివారి సాంగత్యం ఎంతో మేలైనది"** (ఖుర్'ఆన్ 4:69).

అల్లాహ్ అనుగ్రహం పొందినవారు - ప్రవక్తలు. వారు ఉత్తములు.

పాపాలు చేసేవారు, తమ పాపాలను సమర్థించుకోవడానికి ప్రవక్తలను పాపాత్ములుగా చిత్రించడం అతి హేయమైన పని.

ఏ మతధర్మం వారైనా సరే, ఖుర్'ఆన్ గ్రంథాన్ని చదివితే, మానవజాతిలో ప్రవక్తలకు ఎలాంటి ఉత్తమ లక్షణాలున్నాయో స్పష్టంగా అర్థమౌతుంది.

పైన ఉదహరించిన 3 వాక్యాలలో 'భారాన్ని' దించి వేయడం గురించి చదివారు. అది పాపభారం కాదు. అది కష్టాలతో కూడిన 'భారం'. ఆ విషయం

అర్థం కావాలంటే 5వ, 6వ వాక్యాలను చూడండి.

ఇక్కడ 5వ వాక్యమే, 6వ వాక్యంగా రిపీట్ అయింది. కష్టాల తరువాత సుఖాలు ఉంటాయనే విషయాన్ని అల్లాహ్ తెలియజేస్తున్నారు. ముహమ్మద్(స) వారికి ప్రవక్త పదవి లభించాక, "ఆరాధ్యుడు ఒక్కడేనని", అశ్లీలం, వ్యభిచారం, దొంగతనం మొదలైన వాటిని నివారిస్తూ, బానిసత్వ నిర్మూలనకై పాటుపడుతూ, దానాలను ప్రోత్సహిస్తూ, ప్రజలకు హితబోధ చేస్తున్నప్పుడు, అక్కడి దైవ విరోధులు ఆ మహనీయున్ని ఎన్నో కష్టాలకు గురిచేశారు. తాయిఫ్ నగరంలో రక్తం చిందేలా రాళ్ళతో కొట్టారు. దుర్భరమైన కష్టాలను సహనంతో ఆ మహనీయుడు భరించారు.

ప్రజలందరూ దైవ విశ్వాసులు కావడం లేదని ఆయన ఎల్లప్పుడూ ఆవేదన చెందుతుండేవారు. క్రింది ఖుర్ఆన్ వాక్యాల ద్వారా ఆ సత్యం స్పష్టమౌతుంది

**"ఈ సందేశాన్ని విశ్వసించని వారి వైఖరి వల్ల దు:ఖపడి బహుశా నీవు నీ ప్రాణాన్నే కోల్పోతావేమో!"** (ఖుర్ఆన్ 18:6)

**"(ఓ ముహమ్మద్) వారు విశ్వసించలేదనే బాధతో బహుశా నీవు నీ ప్రాణాలే కోల్పోతావేమో!"** (ఖుర్ఆన్ 26:3)

ముహమ్మద్(స)వారు మానసికంగానూ, శారీరకంగానూ ఎలాంటి కష్టాలకు గురి అయ్యారో తెలుస్తుంది. ఆ కష్టాల బరువును దించివేసిన విషయాన్ని ఈ సూరహ్‌లో అల్లాహ్ తెలియజేస్తున్నారు.

ఈ లోకానికే కాకుండా, **'సకల లోకాలకు కారుణ్యంగా'** అల్లాహ్‌చే వర్ణించబడిన ముహమ్మద్(స)వారిని పాపాత్ముడుగా (అల్లాహ్ క్షమించుగాక!) వర్ణిస్తున్న రచయిత లాంటి వారు ఎంత పాపం చేస్తున్నారో అర్థం చేసుకోండి.

ఓ గ్రంథాన్ని చదవకుండానే, ఆ గ్రంథంలోని వాక్యాల గురించి అధ్యయనం చేయకుండానే పుస్తకాలు వ్రాసేయడమేనా? 'జీవితాన్ని సవాలు చేసే ప్రశ్నలట'. అధ్యయనం, అవగాహన అంటే ఏమిటో తెలియని, అజ్ఞానంతో జీవించేవారు సవాలు చేయడం హాస్యాస్పదమైన విషయం.

చదువు, సంస్కారమున్న ఏ రచయిత అయినా సరే, పుస్తకాన్ని ప్రెస్‌కి ఇచ్చేముందు, ఇతర మత గ్రంథం గురించి వ్రాసిన విషయాలు సరిగ్గా ఉన్నాయా, లేదా అని ఆ మతగ్రంథం యొక్క తెలుగుగాని, ఇంగ్లీష్‌గాని అనువాదాలని చూస్తాడు. ఈ రాష్ట్రంలో ప్రతీ జిల్లాలో, ప్రతీ మస్‌జిద్‌లో, అసంఖ్యాకమైన ముస్లిముల ఇండ్లలో తెలుగు, ఇంగ్లీష్ అనువాద 'ఖుర్ఆన్' కాపీలున్నాయి. అవి చదవలేని రచయిత, 'జీవితాన్ని సవాలు చేసే ప్రశ్నలు' గురించి వ్రాయడం హాస్యాస్పదం.

ఇతనికి సైన్స్ జ్ఞానం లేదన్న విషయం అర్థం కావడానికి, ఆ పుస్తకాన్ని పూర్తిగా చదవనవసరం కూడా లేదు, చూస్తే చాలు అర్థమౌతుంది.

సృష్టిక్రమం గురించి బొమ్మలు వేసి, అతని మత గ్రంథానికి సంబంధించిన వాక్యాలేవో వ్రాశాడతను. ఆ వాక్యాల గురించి, ఆ గ్రంథం గురించి ప్రస్తావించడం మా పాలసీ కాదు. అతని శాస్త్రీయ వివరణ ఎంత ఘోరంగా ఉందో! సృష్టిక్రమంలో ముందు భూమి తయారైనట్లు, ఆ తరువాతనే సూర్యుడు తయారైనట్లు శాస్త్రీయంగా వివరించేశానని అతను భ్రమపడ్డాడుగాని, ఒక్కసారైనా సైన్స్ తెలిసిన వారిని అడిగుంటే, అది తప్పని తెలుసుకునేవాడు.

విస్తృతంగా అంగీకరించబడిన nebular hypothesis ను చదివి ఉంటే అసలు గ్రహాలు ఎలా ఏర్పడతాయో తెలిసి ఉండేది. ఆ వివరాలను క్రింద ఇస్తున్నాము.

The most widely accepted theory of planetary formation, known as the **nebular hypothesis**, maintains that 4.6 billion years ago, the Solar System formed from the gravitational collapse of a giant **molecular cloud** which was light years across. Several stars, including the Sun, formed within the collapsing cloud. The gas that formed the Solar System was slightly more massive than the Sun itself. Most of the mass collected in the centre, forming the Sun; the rest of the mass flattened into a **protoplanetary disc**, out of which the planets and other bodies in the Solar System formed.

Just as the Sun and planets were born, so they will eventually die. As the Sun begins to age, it will cool and bloat outward to many times its current diameter, becoming a red giant, before casting off its outer layers (forming what is misleadingly called a planetary nebula) and becoming a stellar corpse known as a white dwarf. The planets will follow the Sun's course; some will be destroyed, others will be ejected into interstellar space, but ultimately, given enough time, the Sun's retinue will eventually disappear.

**(http://en.wikipedia.org/wiki/History_of_Solar_System_formation_and_evolution_hypotheses)**

పై hypothesis ప్రకారం, నక్షత్రమైన 'సూర్యుడు' ముందు సృష్టించబడ్డాడు, ఆ తరువాతనే సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాలు ఏర్పడ్డాయి. ప్రారంభంలో ఇవి అన్నీ పొగమేఘంలా ఉండి, వాటి నుండి సూర్యుడు, దాని గ్రహాలు ఏర్పడ్డాయి. అంటే ప్రారంభంలో ఇవి అన్నీ కలిసి ఉండేవనీ తరువాత అవి విడదీయబడ్డాయని చాలా స్పష్టంగా తెలుస్తుంది.

క్రింది ఖుర్ఆన్ వాక్యాన్ని చదవండి:

**"ఏమీ? ఈ సత్య తిరస్కారులకు తెలియదా? వాస్తవానికి భూమ్యాకాశాలు కలుసుకుని ఉండేవనీ, అయితే! మేమే వాటిని వేరుచేశామనీ?"** (ఖుర్ఆన్ 21:30)

చూశారా! ఎంత స్పష్టంగా, ఖచ్చితంగా సృష్టి ఏర్పాటు గురించి దివ్య ఖుర్ఆన్ 1400 సంవత్సరాల క్రితమే తెలియజేసిందో! అంతేకాదు అవతరించి నప్పటినుండి ఇప్పటివరకు ఒక్క అక్షరం కూడా మారకుండా, అల్లాహ్ రక్షణలో, ఒరిజినల్ కాపీని కూడా కలిగియున్న ప్రపంచంలోని ఏకైక దివ్య గ్రంథం - ఖుర్ఆన్.

రాత్రి, పగలును నిర్వచించాలంటే మొదట సూర్యుడు ఉండాలి. తరువాత భూమి తిరుగుతూ ఉండాలి. భూమి తిరగకపోతే, ఒకవైపు ఎప్పుడూ పగలుంటుంది. మరోవైపు ఎల్లప్పుడూ చీకటే ఉంటుంది. భూమి తిరిగితేనే రాత్రి, పగలు ఏర్పడతాయి. సూర్యుడు లేకపోతే భూమి ఎలా తిరుగుతుంది? అంతేకాదు కాంతి కూడా లేదు కదా! ఇక పగలు ఎక్కడుంటుంది. ఈ రాత్రి, పగలు గురించి చిన్నపిల్లల నడిగినా చెబుతారు. ఒక పిల్లాడిని అడిగాము. ఆ అబ్బాయి తడుముకోకుండా పై విషయాన్ని చెప్పాడు. అంటే చిన్న పిల్లాడికున్న సైన్స్ జ్ఞానము కూడా లేని వ్యక్తి పుస్తకం వ్రాయడం, రచయిత యొక్క అజ్ఞానాన్ని చాలా స్పష్టంగా తెలియజేస్తుంది.

పైన చెప్పిన hypothesisలో సూర్యుడు, గ్రహాలు ఎలా నాశన మవుతాయని చెప్పబడిందో ఖుర్ఆన్‌లో కూడా అలాగే చెప్పబడింది.

ఎవరో చెప్పిన మాటలను విని, ఆ మాటలకి రచయిత తన అజ్ఞానాన్ని కలిపి, ప్రెస్ కందిస్తే, 'జీవితాన్ని సవాలు చేసే ప్రశ్నల' పుస్తకం తయారైందని తెలుస్తుంది.

ఇటీవల సాక్షి దినపత్రికలో చదివాము. ఈ రచయితలాగే, ఇరాఖ్‌లోని ఓ టాక్సీ డ్రైవర్ చెప్పిన మాటలను నమ్మి, అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్, బ్రిటన్ ప్రధాని మంత్రి టోనీ బ్లెయిర్, సద్దామ్ హుస్సేన్ దగ్గర రసాయన ఆయుధాలున్నాయని అనుకున్నారట. ఆ తరువాత ఇరాఖ్‌పై యుద్ధం చేసి, సర్వనాశనం చేసిన తరువాత ఆయుధాలు లేవని తెలిసిందట. అది టాక్సీ డ్రైవర్ ఇచ్చిన తప్పుడు సమాచారంగా చెబుతున్నారు.

అంత పెద్ద స్థాయిలో ఉండేవారు టాక్సీ డ్రైవర్ మాటలను విని నమ్మితే, మరి ఈ రచయితగారు ఏ ఆటోడ్రైవర్ మాటలనో, ఏ బడ్డీకొట్టువాని మాటలనో విని నిజమేనని అనుకుని ఉండవచ్చేమో! నిజం అల్లాహ్‌కే తెలుసు.

చివరిగా అతని (అ)జ్ఞానానికి మచ్చుతునక. ఖుర్ఆన్ వాక్యాలను వక్రీకరించి ఇచ్చిన అధ్యాయాన్ని ఇలా ముగించారు.

"1881వ సంవత్సరంలో ఆఫ్ఘనిస్తాన్‌లో సుల్తాన్ ముహమ్మద్ పాల్ అనే వ్యక్తి ఉండేవారట. అతనికి అరబీ, ఉర్దూ భాషలలో పాండిత్యం ఉందట. మంచి విద్యావేత్త, ముస్లిమ్ నాయకునిగా ఉండేవారట. అనేకసార్లు క్రైస్తవులతో తర్కిస్తూ, భాష వలన, ఆయనకున్న పాండిత్యం వలన ఆయనదే పైచేయిగా ఉండేదట."

ఆయన మరో మతగ్రంథంకూడా చదివారట. ఆ మతగ్రంథం బట్టి, ఖుర్ఆన్ గ్రంథాన్ని బట్టి సత్‌క్రియలు (అంటే మంచిపనులు) చేస్తేనే దేవుని రక్షణ ఉంటుందని తెలిసిందట.

"ఎల్లప్పుడూ మంచి చేయుట మానవునికి సాధ్యమా? మానవుని స్వభావమే పాపమయితే మంచి చేయుట ఎలా సాధ్యమని గ్రహించి, నిజమైన రక్షణను బైబిల్‌లో కనుగొన్నాడట. క్రైస్తవుడిగా మారిపోయాడట.

**మానవుడు మంచి చేయలేడా? మానవ స్వభావమే పాపమా?**

పాపాలు చేసేవారు మరియు పాపాలు చేయాలనుకునేవారు అలా భ్రమపడ వచ్చేమో!

ముహమ్మద్(స)వారు మంచిని ఆచరిస్తూ, చెడును నిరోధిస్తూ ఎలా జీవించారో, తన అనుచరులను ఆదర్శప్రాయులుగా ఎలా తీర్చిదిద్దారో తెలుసుకుంటే, ఇలాంటి భ్రమలు తొలగిపోతాయి. పాపం చేసినవాడు, ఆ పాపాన్ని తెలుసుకుని ఆవేదనతో, పశ్చాత్తాపపడి, 'అల్లాహ్'ను క్షమాపణ కోరుకుంటే అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ అతనిని క్షమిస్తారు. ఈ సంచికలో 3వ పేజీలో 'అల్లాహ్' చిన్న చిన్న సత్కార్యాలను కూడా స్వీకరించి ఎలా మన్నించారో వివరించడం జరిగింది.

మన సంకల్పం మంచిదయితే, అల్లాహ్ సహకారం మనకు ఉంటుంది. దైవ రక్షణ ఉంటుందనే అపోహతో పాపకార్యాలు చేస్తూ పోతే సమాజం సర్వనాశన మవడమే కాకుండా పరలోకంలో అతిఘోరమైన శిక్షకు పాత్రు లవుతారు.

అజ్ఞానపు వ్రాతలు కాకుండా, అధ్యయనం చేసి అవగాహన చేసుకుని ఆలోచిస్తే, మనిషిలా కనీస జ్ఞానంతో సత్కార్యాలు చేసే అవకాశముంటుంది.

పుస్తక రచయిత వ్రాసిన విషయాలను బట్టి మాకు అర్థమైనదేమిటంటే - ఒక వ్యక్తి అందరి కంటే మంచివాడు అని అనిపించుకోవాలంటే, అతనికి రెండు మార్గాలున్నాయి. ఒకటి - అందరికంటే ఎక్కువగా మంచి పనులు చేయడం (లేదా) రెండు - అతను తప్ప మిగితా వారందరినీ పాపాత్ములుగా చిత్రీకరించడం.

పాపాలు చేయడానికి ఇష్టపడేవారెవరైనా అతని పుస్తకాన్ని ఇష్టపడవచ్చేమో గాని, కనీస జ్ఞానమున్నవారు అలాంటి పుస్తకాలను తిరస్కరిస్తారు.

జ్ఞానమున్న ఏ వ్యక్తి అయినా సరే, ముందుగా సత్యాన్ని చెప్పి, దానిపై తన జ్ఞానపరిధిలో విశ్లేషణ చేయవచ్చు. అది అతని వ్యక్తిగత అభిప్రాయం.

విన్న విషయాన్ని నిర్ధారించుకోవడం వివేకం ఉన్నవారు చేస్తారు.

కాబట్టి పాఠకులకు మా మనవి ఏమిటంటే, ఇస్లాంపై ఎవరైనా వ్యాఖ్యానిస్తే, ముందుగా వారు చెప్పిన మాటలను, ఖుర్ఆన్ మరియు హదీస్ గ్రంథాల ద్వారా నిర్ధారించుకోండి. అవి నిజమని నిర్ధారణ అయితేనే వాటి గురించి ఆలోచించండి.

విశ్వాసులలో అశాంతి కల్పించడానికి షైతాన్ తీవ్ర ప్రయత్నం చేస్తాడు. షైతాన్ తెలివిగా చాలా పన్నాగాలు పన్నుతాడు. షైతాన్ నుండి మనందరినీ అల్లాహ్ రక్షించుగాక! (ఆమీన్)

ఈ వ్యాసంలో అందించిన 94వ సూరహ్‌లోని 4వ వాక్యం యొక్క తెలుగు అనువాదాన్ని చూడండి.

"మరియు నీ పేరు ప్రతిష్ఠలను పైకెత్తలేదా?" (ఖుర్ఆన్ 94:4)

పై మాట ముహమ్మద్(స)వారిని ఉద్దేశించి అల్లాహ్ చెబుతున్నారు.

ఇది ఎంత గొప్ప విషయమో, ముస్లిములకే కాదు ప్రపంచ మానవు లందరికీ తెలుసు.

ప్రతీరోజూ ప్రపంచంలోని అన్ని పట్టణాలలో, పల్లెటూర్లలో ఉండే ప్రతీ మస్‌జిద్ మైకుల నుండి 5 సార్లు అజాన్ (ప్రార్థనా పిలుపు) వినిపిస్తుంది. అందులోని ఒక మాట 'అషహదు అన్న **ముహమ్మదుర్ రసూలుల్లాహ్**'.

రోజుకి 5 సార్లు 'ముహమ్మద్(స)'వారి పేరు మైక్ నుండి వినబడుతుంది.

మనదేశంలో రాత్రి అయితే, మరో దేశంలో పగలుంటుంది. ఒక ఊరిలో ప్రాత:కాల నమాజ్ పూర్తయి, సూర్యోదయం అవుతుంది. కాని మరో ఊరిలో ఇంకా సూర్యోదయం కాదు. 'నమాజ్' జరుగుతూ ఉంటుంది.

ఈ విధంగా చూస్తే, ప్రపంచంలో ప్రతీ నిమిషం ఏదో ఒక చోట నుండి ముహమ్మద్(స)వారి పేరు వినబడుతూనే ఉంటుంది.

ఈ భూమిపై నిరంతరం ఆ మహనీయుని పేరు వినబడుతూనే ఉంటుంది.

1400 సంవత్సరముల క్రితం, అల్లాహ్ చేసిన ప్రసంగంలోని ఈ మాట '... నీ పేరు ప్రతిష్ఠలను పైకెత్తలేదా?' ఎంత సత్యమో ప్రపంచ మానవాళి రోజూ గమనిస్తూనే ఉంది. ఎంతైనా సృష్టికర్త మాట కదా!

# నాస్తికుని ?

ప్రశ్న

కొంత మందికి కొన్ని సమస్యలు ఎదురౌతాయి. వాటి పరిష్కారం తెలియదు. కొందరికి కొన్ని ప్రశ్నలుదయిస్తాయి. కాని వాటికి జవాబు స్ఫురించదు. అన్వేషించ గలిగే ఓపిక వారి కుండదు. వారి సందేహాలను ఎవరి ముందో ఉంచుతారు. వారు సరియైన విధంగా జవాబు చెప్పలేక పోవచ్చు. అలాంటి సందర్భాలే కొంతమందిని నాస్తికులుగా మారుస్తాయి. వీరు కాకుండా మరో వర్గముంది. వారికి ఇష్టానుసారంగా బ్రతకాలని ఉంటుంది. ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర రెడ్ లైట్ వెలిగినా, దూసుకు పోవాలని, పరీక్షలకు ప్రిపేరవకుండా, ఏమీ వ్రాయకపోయినా మంచి మార్కులు పొందాలని, వారికి నచ్చిందే చేయాలని, కావాలన్నది దొరకాలని, ధర్మమైనా, అధర్మమైనా, నీతి అయినా అవినీతి అయినా వారి కనవసరం. వారిని వారించి ఎవరైనా కంట్రోల్ చేయబోతే, వారు సహించలేరు. అలాంటి వారు కూడా ఈ నాస్తికత్వం వైపు మొగ్గు చూపుతారు. చేతులు కాలాక, ఆకులు పట్టుకున్నట్లు, ఎప్పుడో వీరికి జ్ఞానోదయం అవుతుంది, కాని అప్పటికే వారి జీవితానికి అస్తమయం దగ్గరవుతుంది. ఓ నాస్తిక సోదరుడు వేసిన ఒక ప్రశ్నకు జవాబు చెప్పడంతో ఈ శీర్షికను క్రిందటి సంచికలో ప్రారంభించాము. ఆ నాస్తిక సోదరుని మరో ప్రశ్నను ఈ సంచికలో అందిస్తున్నాము.

మీకు నాస్తిక సోదరులు ఎదురైతే, వారి చేత తప్పనిసరిగా ఈ వ్యాసం చదివించండి. వారిని సంస్కరించడానికి ప్రయత్నిద్దాం. ప్రపంచ మానవులందరూ ఒకే జంట నుండి ఉద్భవించారు కాబట్టి, వారు కూడా మన బంధువులే!

**ప్రశ్న** **ప్రతీ బిడ్డ పుట్టుక వెనుక మిలియన్ల కొద్దీ వీర్య కణాలు ( sperm cells) ఎందుకు వృధాగా పోతున్నాయి?**

**జవాబు** స్త్రీ గర్భం దాల్చాలంటే, పురుషుని వీర్యకణం ప్రత్యేక మార్గం ద్వారా స్త్రీ గర్భాశయాన్ని చేరుకోవాలి. అయితే క్రింది ఖుర్'ఆన్ వాక్యాలని బట్టి గర్భాశయాన్ని చేరిన వీర్యకణాలన్నింటిలో సూక్ష్మభాగం గర్భధారణకు సరిపోతుంది.

**"ఆయన తాను సృష్టించిన ప్రతి దానిని ఉత్తమ రీతిలో చేశాడు. మరియు మానవ సృష్టిని మట్టితో ప్రారంభించాడు. తరువాత అతని సంతతిని ఒక అధమమైన ద్రవపదార్థపు సారంతో చేశాడు"** (ఖుర్'ఆన్ 23:13)

పై ఖుర్'ఆన్ వాక్యం యొక్క ఒరిజనల్ అరబీ పదం 'سُلَالَة' (సులాల)ను సారంగా (extract)అనువదించారు. దీనికి మరో అర్థం 'the best part of a thing'. కాబట్టి ఈ పదాన్ని 'మొత్తంలో శ్రేష్టమైన ఒక భాగం' గా చెప్పవచ్చు. మరో వాక్యంలో 'అల్లాహ్' ఇలా అంటున్నారు:

**"ఏమీ? అతడు ప్రసరింపజేయబడిన ఒక వీర్యబిందువు కాడా?** (ఖుర్'ఆన్ 75:37)

వీర్య కణాలలోని ఒక్క కణం చాలునని నేటి ఆధునిక సైన్స్ స్పష్టం చేస్తుంది.

నాస్తిక సోదరుడు ఈ ప్రశ్న ఎందుకు వేశారంటే, ఒక్క వీర్యకణం చాలు కదా, మిలియన్ల కొద్దీ వీర్య కణాలు ఎందుకు ఉత్పత్తి కావాలి. అలా ఎందుకు అల్లాహ్ నిర్ణయించారనేది ప్రశ్నిస్తున్నాడు. గర్భధారణ జరిగాక కూడా, ఆరోగ్య సమస్యలు గాని, ఇతర ఇబ్బందులు గాని లేకపోతే, భార్యాభర్తలు తగిన జాగ్రత్తలు తీసుకుని కలుస్తూ ఉంటారు. కలిసిన ప్రతీసారి వీర్యకణాల ఉత్పత్తి జరుగుతూనే ఉంటుంది. కాని అప్పటికే గర్భధారణ జరిగిపోవడం వలన ఆ వీర్యకణాల యొక్క అవసరం ఇక లేదు.

ఒకవేళ ప్రతీసారి ఒక్క వీర్యకణాన్నే ఉత్పత్తి చేసినా కూడా, గర్భధారణ తరువాత ఆ ఒక్కటి కూడా వృధాయే కదా! గర్భధారణ జరిగిపోయింది కాబట్టి, పురుషుడు ఆగమని చెబితే వీర్యకణాల ఉత్పత్తి ఆగిపోదు. వాటి ఉత్పత్తిలో పురుషుని ప్రమేయం ఎంతమాత్రం ఉండదు.

అంతేకాకుండా గర్భధారణ జరిగిందనే విషయం కూడా భార్యాభర్తలకు వెంటనే తెలియదు. కొన్ని రోజుల తరువాత డాక్టర్‌గారు పరీక్షచేసి చెబితే తెలుస్తుంది. ఈలోగా వీర్యకణాలు వృధా కాకుండా ఉండవు కదా!

ఏ స్త్రీ అయినా సంవత్సరంలో ఒక్కసారే గర్భం దాల్చగలదు (మధ్యలో అబార్షన్ జరగకుండా, 9 నెలలకు బిడ్డను ప్రసవిస్తే). కాని ఈ సంవత్సరంలో ఏ వందసార్లో తన భర్తతో కలవడం జరుగుతుంది. అలాగే పురుషులలో వీర్యకణాల ఉత్పత్తి కూడా ఆగదు. వాస్తవానికి పురుషుని వీర్యకణాల సంఖ్య ఒక్క మిల్లీలీటర్ (1 ml)లో కనీసం 5 మిలియన్లు ఉండాలి. ఒక్క వీర్యకణమే అవసరమైనప్పటికిని, ఆ ఒక్కటీ అండాన్ని చేరడానికి ఇన్ని వీర్యకణాలు కావాలి. మిగిలినవన్నీ వృధాగా పోతున్నాయని ఎందుకు అనుకోవాలి?

రోజూ ఉదయం లేవగానే, మన శరీరం నుండి వృధాగా పోయేవి చాలానే ఉన్నాయి. వీర్యకణాలు ఒకవేళ వృధాగా పోయినా, వాటివలన పర్యావరణానికి గాని, భార్యాభర్తలిరువురిలో ఎవరికీ కూడా నష్టం లేదు. వారు పొందే సుఖంలో వాటి పాత్ర కూడా ఉండి ఉండవచ్చు.

వేల సంవత్సరాలనుండి మనిషి పుట్టుక వీర్యకణాల ద్వారా జరుగుతూనే ఉంది. ఈ విషయం స్పష్టంగా ఒకే కణంతో జరుగుతుందని క్రిందటి శతాబ్దంలోనే కనుగొన్నారు. మానవ సృష్టికి సంబంధించిన చిన్న

విషయాన్ని తెలుసుకోవడానికి వేల సంవత్సరాలు పట్టింది కదా! మరి ఈ కణాలు వృధాగా పోతున్నాయా? లేక వీటివలన మేలు ఏమిటో తెలుసుకోవడానికి భవిష్యత్తులో మరి ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందో!

ఖుర్'ఆన్ ద్వారా అల్లాహ్ చెప్పినది సత్యమని నాస్తిక సోదరులు తెలుసుకున్నారు. సత్యాన్ని ఒప్పుకోవడానికి వారి మనస్సు అంగీకరించడం లేదు. ఏదో విధంగా తప్పు పట్టాలి. ఒక్కటి చాలు అని సృష్టికర్తకు తెలిసినప్పుడు, కోట్ల సంఖ్యలో ఉత్పత్తి అయ్యేలా ఎందుకు సృష్టించాడు? అయితే 'వృధా' అని వారికి సందేహం వచ్చిందా? లేక సమాధానం లేని మరో ప్రశ్నను అడగాలనా?

1 మిల్లీలీటర్‌లో ఉండే వీర్యకణాల యొక్క సంఖ్య చాలా ముఖ్యం. 1 మిల్లీలీటర్‌కు 5 మిలియన్ల కణాల కంటే తక్కువ ఉంటే గర్భధారణ జరగడం కష్టం. ఒకొక్కసారి 5 మిలియన్ల కణాలు కూడా సరిపోకపోవచ్చు. అలాంటిది ఒక కణమే ఉంటే?

నాటిన ప్రతీ విత్తనం మొలకెత్తదు. వాటిలోని ఉత్తమమైనదే మొలకెత్తుతుంది. సన్నటి పొడవైన మార్గంలో కదలికకు, ఈ వీర్య కణాల సంఖ్య ఎంత ఎక్కువగా ఉంటే, ఉత్తమమైన వాటి ప్రయాణం అంత సులభమౌతుంది.

దాదాపు 20 నుండి 30 కోట్ల వీర్య కణాలు గర్భధారణ ప్రక్రియ కోసం రెడీ అవుతాయి. ఈ సంఖ్య వింటే చాలా ఆశ్చర్యంగా ఉంది కదా! మగవాని వృషణాలలో స్పెర్మ్ ఉత్పత్తి కావడానికి ముందే చాల దశలు జరిగిపోతాయి. మానవ శరీరం యొక్క సగటు ఉష్ణోగ్రత 37$^0$C. ఆ వేడి దగ్గర వీర్యకణాలు చనిపోతాయి. అందుకని స్పెర్మ్ శరీరంలో కాకుండా, బాడీకి బయట ఉండే వృషణాలలో ఇవి ఉత్పత్తి అయ్యేలా అల్లాహ్ సృష్టించారు.

ఈ వీర్యకణాలు వృషణాల నుండి స్త్రీ గర్భాశయానికి చేరడానికి జరిగే ప్రయాణంలో ఎన్నో దశలున్నాయి. చాలా ప్రక్రియలు జరుగుతాయి. అవన్నీ ఇక్కడ చెప్పడానికి స్థలం సరిపోదు. ముఖ్యమైన వివరాలను మాత్రమే ఇక్కడ అందిస్తున్నాము. ఈ ప్రయాణంలో వీర్యకణాలకు సహకరించేవి కూడా చాలా ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది ప్రోస్టేట్ గ్రంధి. స్పెర్మ్ (వీర్యం) తయారుకాగానే, ప్రోస్టేట్ గ్రంధిలో ప్రత్యేకమైన ద్రవాలను ఉత్పత్తి కావడం మొదలౌతుంది. ఈ ప్రత్యేక ద్రవాలు వీర్యంతో కలసి ప్రయాణిస్తాయి.

ఈ ద్రవంలో, సిట్రిక్ యాసిడ్, కాల్షియం మరియు యాసిడ్ ఫాస్ఫేటేస్, క్లాటింగ్ ఎంజైమ్ మరియు ప్రొఫినోలిసిన్ ఉంటాయి. స్త్రీ యొక్క పునరుత్పత్తి అవయవాలలో చిక్కటి యాసిడ్ మిశ్రమం ఉంటుంది. ఈ మిశ్రమ ద్రవం బాక్టీరియాను పెరగకుండా ఆపుతుంది (prevents proliferation of bacteria).

1. స్త్రీ అవయవాలలో ఉండే ఈ యాసిడ్ మిశ్రమం వీర్యం యొక్క కదలిక సామర్ధ్యాన్ని త్రుంచివేయడమే కాకుండా, వీర్యకణాలను కూడా చంపగలదు. కాని పురుషుని ప్రోస్టేట్ గ్రంధి నుండి వెలువడిన ద్రవం ఈ యాసిడ్ ప్రభావాన్ని తటస్థం (న్యూట్రలైజ్) చేసేసి, ఆ విధంగా వీర్యకణాలు అండం వైపు ఈదుకుంటూ సులభంగా వెళ్ళేలా చేస్తుంది.
2. ఈ ద్రవంలో ఫ్రక్టోజ్ మరియు ఇతర పోషక పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా ఎక్కువ పరిమాణంలో prostaglandins మరియు fibrinogen ఉంటాయి.

స్త్రీ శరీరంలో ప్రవేశించిన దగ్గరనుండి 'అండం' ఫలధీకరణం చెందే సమయం వరకూ వీర్యానికి ఫ్రక్టోజ్ మరియు ఇతర పోషకాలు బలాన్నిస్తాయి. అదనంగా ఈ ద్రవంలో ఉండే 'prostaglandin' వీర్యం భిన్న పద్ధతుల ద్వారా అండాన్ని చేరడానికి సహాయపడుతుంది. Prostaglandin పనులలో ఒక పని ఏమిటంటే గర్భాశయ మార్గంలో mucusతో చర్య జరిపి, వీర్యం కదలడానికి అనువైన పరిస్థితులను కలుగజేస్తుంది. మరొక పని ఏమిటంటే గర్భాశయంలో మరియు ఫాలోపియన్ గొట్టాలలో reverse contractions అయ్యేలా చేసి వీర్యం చాలా సులభంగా కదిలేలా జేస్తుంది.

పైన చెప్పిన రెండు విషయాలను మరోసారి చదివి, ఆలోచించండి. మగవానిలోని ప్రోస్టేట్ గ్రంధికి స్త్రీ శరీరంలో ఉండే పరిస్థితులు తెలియవు కదా! తెలిసే అవకాశం ఎంత మాత్రం లేదు. కాని స్త్రీ శరీరంలోని పరిస్థితులకు తగిన విధంగా మగవాని ప్రోస్టేట్ గ్రంధి ఎలా పనిచేస్తుంది? ఆ జ్ఞానం ఈ గ్రంధికి ఎలా వచ్చింది? వీర్యం చేసే ప్రయాణంలో యాసిడ్ (ఆమ్ల) పరిస్థితులను ఎదుర్కోబోతుందని, ఆ పరిస్థితులలో వీర్యకణాలు బ్రతకలేవని తెలుసుకోవడమే కాకుండా, ఆ ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోవాలో మరియు ఎటువంటి ద్రవాన్ని ఉత్పత్తి చేయాలో ఈ గ్రంధి (gland) ఎలా తెలుసుకోగలిగింది?

ద్రవాన్ని స్రవించే మగవానిలోని ఓ గ్రంధి, దీనితో సంబంధంలేని మరొక శరీరంలోని పరిస్థితులను, ప్రక్రియలను తెలుసుకోవడం, ఆ తరువాత నిర్ణయాన్ని తీసుకొని, వాటిని అమలు చేయడమనేది అసాధ్యమైన విషయం.

నాస్తికుల నమ్మకం ప్రకారం, ఏ సృష్టికర్త యొక్క అవసరం లేకుండా అప్రయత్నంగా ఓ జీవి ఉద్భవించింది అనుకుందాం. ఆ జీవిలో కాలాను గుణంగా మార్పులు జరిగి, జరిగి ప్రస్తుతం ఈ రూపంలో ఉన్నట్లు చెబుతున్నారు. ఎక్కువ ఉష్ణోగ్రతలుండే వేడి ప్రాంతాలలో, శరీరం ఆ వేడిని తట్టుకునే విధంగా చర్మంలో మార్పు రావచ్చు. అలాగే చలి ప్రదేశంలో నివశించేవారికి, చలిని తట్టుకునే విధంగా కూడా చర్మంలో మార్పులు రావచ్చు. అంతేగాని తనకు తెలియని, తన శరీరంతో ప్రత్యక్షంగా ఎటువంటి సంబంధంలేని, వేరే శరీరభాగానికి సరిపోయేటట్లుగా మార్పు చెందడమనేది ఆలోచించడానికే అసమంజసంగా ఉంది. ఏదైనా ఓ జీవి శరీరంలో అంతర్లీనంగా జరిగే మార్పులు, ఆ జీవి శరీరానికే తెలుస్తాయిగాని, వేరే జీవికి తెలియవు. ఒక మనిషికి గట్టిగా దెబ్బ తగిలితే ఆ మనిషికి నొప్పి కలుగుతుంది. ఆ మనిషి కళ్ళ నుండి అప్రయత్నంగా నీళ్ళు వస్తాయి. అలాగే మనిషికి ఏదైనా జరిగితే, దానికి అనుగుణంగా ఆ శరీరంలోనే ఇతర ప్రక్రియలు జరుగుతాయి.

మగవాడు అస్సలు చదువుకోని వాడైనాసరే, లేదా చాలా గొప్ప జ్ఞాని అయినా సరే, వీరిద్దరిలో కూడా ప్రోస్టేట్ గ్రంధి ఒకేలా పనిచేస్తుంది. ఆ గ్రంధి ఏమి చేస్తుందో కూడా వారికి తెలియదు. పైన చెప్పినట్లు ఏదైనా

ప్రమాద సమయాల్లో అనుకోకుండా, అప్రయత్నంగా మన శరీరభాగాలు మనకు తెలియకుండానే రియాక్ట్ అవుతాయని మీరు అనవచ్చు. నిజమే! కాని ఇక్కడ పరిస్థితి అది కాదు. మగవాని శరీరభాగంలో, స్త్రీ గర్భాశయం ఒక భాగం కాదు కదా! ఈ రెండింటికి అస్సలు కనెక్షన్ లేనే లేదు. వారిద్దరికీ పెళ్లి కాకముందు కూడా మగవానిలో ఈ గ్రంధి ఉంటుంది.

ఆ గ్రంధి ఆ సమయానికి ద్రవాన్ని విడుదల చేయాలని నిర్ణయం చేయడం, అంతేకాకుండా అక్కడ జరిగే చర్యలన్నిటికీ కూడా కారణం సృష్టికర్త. మనలోని ఈ ఇంటెలిజెంట్ డిజైన్‌ని చేసింది ఆ సృష్టికర్తే!

స్త్రీ యొక్క జననాంగ మార్గంలో ఉండే పరిస్థితులేమిటి, అందులో ఏ ద్రవాలుంటాయి. వాటి యొక్క లక్షణాలు ఏమిటి? అలాగే పురుషుని వీర్యం యొక్క లక్షణాలేమిటి, అవి స్త్రీ గర్భాశయంలోని అండాన్ని చేరడానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వీర్యం ఎదుర్కోబోయే ప్రమాదమేమిటీ, అందుకు పరిష్కారంగా ఎటువంటి ద్రవం కావాలి మొదలైన విషయాలను అర్థం చేసుకోవాలంటే, ఎన్ని సంవత్సరాలు కష్టపడి తెలుసుకోవాలో ఆలోచించండి.

మరి వేల సంవత్సరాల క్రితమే పురుషుని శారీరక నిర్మాణానికి ఈ విషయం ఎలా తెలిసింది? ప్రోస్టేట్ గ్రంధిలో అటువంటి ఓ ప్రత్యేకమైన ద్రవం తయారు కావాలని ఆ గ్రంధికి సమాచారాన్నిచ్చింది ఎవరు?

ఈ గ్రంధినుండి అటువంటి ద్రవం తయారుకాకపోతే తొలి మానవుడితోనే, మానవ జాతి అంతరించి పోయేది కదా!

**"ఓ మానవులారా! మీ ప్రభువు పట్ల భయభక్తులు కలిగి ఉండండి, ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి సృష్టించాడు. మరియు ఆయనే దాని నుండి దాని జంటను సృష్టించాడు మరియు వారిద్దరి నుండి అనేక పురుషులను మరియు స్త్రీలను వ్యాపింపజేశాడు. మరియు ఆ అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి..."** (దివ్య ఖుర్‌ఆన్ 4:1)

**ఆలోచించండి!** ఆలోచించి, తదనుగుణంగా కృషి చేస్తేనే నిజాలు తెలుస్తాయి. ఖుర్‌ఆన్ గ్రంథం - ఏ విషయాన్ని కూడా గుడ్డిగా నమ్మమని చెప్పడం లేదు. ఆలోచించ మంటుంది.

**"భూమిలో ఎన్నో నిదర్శనాలు ఉన్నాయి, స్వయంగా మీలోనూ ఉన్నాయి. మీరు ఆలోచించరా?"** (ఖుర్‌ఆన్ 51:20-21)

శరీరాలలోని భాగాలు వేర్వేరు అయినప్పటికిని, వాటి మధ్య ఇలాంటి సంబంధాన్ని ఏర్పరచిన వ్యవస్థ అప్రయత్నంగా తయారుకాలేదు. క్రమరాహిత్యంలేని ఈ డిజైన్‌లో సుప్రీమ్ ఇంటెలిజెన్స్ ఉంది.

ఈ సంచికలోని ధర్మ సందేశ ప్రచారం పేజీలో 'జ్ఞానం' గురించి చెప్పడం జరిగింది. 'అల్లాహ్'యే చెబుతున్నాడు - జ్ఞానం కలవాడు ఆయనకు ఎక్కువ భయపడతాడని. అలాగే జ్ఞానులకు ఎన్నో సూచనలున్నాయని. జ్ఞానం గలవారు పై విషయాలను అర్థం చేసుకుంటారు. అర్థం చేసుకునే కొద్దీ, సృష్టిలోని గొప్ప విషయాలు తెలుస్తూ ఉంటాయి. ఆ సృష్టికర్త గురించి అవగాహన కలిగేలా చేస్తాయి. ఆ అవగాహన పెరిగేకొద్దీ నిజం తెలుసుకోవడం వలన భయం కూడా అదే స్థాయిలో పెరిగి, అణుకువతో మంచి పనులు చేయడం కూడా మొదలౌతుంది.

**నాస్తిక సోదరులారా! ఇకనైనా ఆలోచించండి!**

## జ్యోతిష్యం - ముహూర్తాలు

2012 ప్రళయం గురించి ఓ హేతువాదిని, ఓ జ్యోతిష్యుని వేదికపై కూర్చోబెట్టి, ఓ టి.వి. యాంకర్‌గారు చర్చ జరిపారు. జ్యోతిష్యుని మాటలను హేతువాది, హేతువాది మాటలను జ్యోతిష్యుడు ఖండించారు. అదే జ్యోతిష్యుడితో మరో ఛానల్ వారు పెళ్ళి ముహూర్తాల గురించి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ ముహూర్తాల గురించి చెబుతూ, ముస్లిములు కూడా తన దగ్గరికి ముహూర్తాలకోసం వస్తుంటారని, వారి శాతం దాదాపు సగం ఉంటుందని చెప్పాడాయన. ఈ చర్చా కార్యక్రమాలను చూసినవారు, ముస్లిములలో కూడా ఇటువంటి ఆచారాలను పాటిస్తారని అనుకుంటారు.

చదువుకునే వారిని విద్యార్థులని, ఉద్యోగాలు చేసుకునేవారిని ఉద్యోగస్థులని, పాఠాలు చెప్పేవారిని టీచర్లని చెప్పినట్లే, మన సృష్టికర్త, ఆరాధ్యుడు ఒక్కడేనని విశ్వసించి, దైవగ్రంథం ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త(స)వారి బోధనల ప్రకారం జీవించేవాన్ని 'ముస్లిమ్' అంటారు. 'అల్లాహ్' అంటే ఎవరో, ఖుర్‌ఆన్ అంటే ఏమిటో, ప్రవక్త సాంప్రదాయం అంటే ఏమిటో తెలియని వారిని కూడా, వారికున్న పేరును బట్టి 'ముస్లిమ్' అని అపోహ పడటం జరుగుతుంటుంది.

చేయదగిన ఏ పనినైనా 'బిస్మిల్లా' (అల్లాహ్ పేరుతో) అని ఏ ముస్లిమైనా ప్రారంభిస్తాడు. మంచికాలం, చెడుకాలం అనేవి ఈ ధర్మంలో లేవు. మంచి నియ్యత్ (సంకల్పం) ఉంటుంది. అందరికీ వీలుకలిగేలా సాధారణంగా ముస్లిములు శలవురోజున పెళ్ళి జరుపుతారు. ముహూర్తాల ప్రకారం పెళ్ళి చేసుకోవడం ముహమ్మద్(స)వారి సాంప్రదాయం కాదు.

ఇక జ్యోతిష్యం విషయానికొస్తే, జ్యోతిష్యం చూపించు కోవడమనేది, ఇస్లాం ధర్మాన్ని అనుసరించే ముస్లిములకు పాపకార్యం. ఎవరైతే జ్యోతిష్యుని దగ్గరకు వెళ్ళి, జోస్యుడు చెప్పినది నమ్ముతాడో, అతను ముహమ్మద్(స) వారికి అవతరించబడిన దానిపై విశ్వాసం లేనట్లు. (చూడండి: సునన్ ఇబ్నెమాజా, నెం.639, సంపుటి 1, అధ్యాయం: 122 జామి అత్తిర్మిజీ, 135, సంపుటి1 )

---

**హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ అల్-జుహని (రజి) ఉల్లేఖనం : ఓ వర్షపు రాత్రి తరువాత, మాకు నాయకత్వం వహిస్తూ హుదైబియా ప్రాంతంలో ఉదయం సలాత్ (నమాజ్) చేశారు. దైవప్రవక్త(స) సలాత్ ముగించాక, అనుచరులకు అభిముఖంగా తిరిగి అన్నారు : "మీ ప్రభువు ఏమి చెప్పారో (సందేశాన్నిచ్చారో) మీకు తెలుసా?" "అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసు" ప్రజలు సమాధాన మిచ్చారు. ఆయన(స) చెప్పారు : "అల్లాహ్ అన్నారు - కొందరు దాసులు (నా దాసులు) విశ్వాసులుగా మిగిలిపోయారు మరియు కొందరు అవిశ్వాసులయి (కాఫిర్లయి) పోయారు. వర్షం అల్లాహ్ యొక్క కరుణ మరియు అనుగ్రహం వలనని ఎవరైతే అన్నారో అతను నన్ను విశ్వసించాడు మరియు అతనికి నక్షత్రం పైన నమ్మకం లేదు. మరియు ఎవరైతే ఫలానా నక్షత్రం వలన వర్షం కురిసిందని చెప్పాడో అతడు నన్ను విశ్వసించని వాడు మరియు నక్షత్రాన్ని విశ్వసించేవాడు."** (సహీహ్ బుఖారీ, నెం. 846, సంపుటి 1)

# ధర్మ సందేశ ప్రచారం - 2

'శాంతిబాట' మాసపత్రికలోని విషయాలు ధర్మసందేశ ప్రచారంలో బాగా ఉపయోగపడుతున్నాయని చెబుతూ, 'శాంతిబాట టీమ్'ని ప్రోత్సహిస్తూ 'దావత్'పై ప్రత్యేకమైన శీర్షికను కూడా అందివ్వమని కొందరు సోదరులు కోరారు. 'శాంతిబాట'లోని విషయాలు - ప్రపంచంలోని ఎంతో మంది ముస్లిం సోదరులు చేసిన కృషికి ఫలితం. వారందరికీ అల్లాహ్ శ్రేయోశుభాలను అనుగ్రహించు గాక! (ఆమీన్). నేడు సందేశ ప్రచారంలో ఎన్నో కొత్త పోకడలు వచ్చాయి. ప్రవక్త(స)వారి సాంప్రదాయానికి దూరంగా ఈ కార్యక్రమాలు పోతుండటం చూసి, ఆవేదనతో ఈ శీర్షికను ప్రారంభిస్తున్నాము.

## జాగ్రత్తలు

ఏదైనా ఒక పని ప్రారంభించేటప్పుడు, అది అంతకు పూర్వం ఎప్పుడూ, ఎవరూ చేయని పని అయితే, మనకు ఆ పని చేసేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియదు. కాని ఆ పని అప్పటికే ఆచరణలో ఉన్నట్లయితే, దానికి సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించాలి.

మన స్వంత ఇంటిలోని స్విచ్‌లే కదా అని, ఫ్యాన్ ఆన్ చేయడానికో, లైట్ ఆన్ చేయడానికో నీళ్ల కారుతున్న చేతులతో స్విచ్ ఆన్ చేస్తే ఏమవుతుంది? షాక్ తగులుతుంది.

కాబట్టి ఎలాంటి పనికైనా ముందు జాగ్రత్తలను తెలుసుకోవడం చాలా అవసరం. ధర్మ సందేశ ప్రచారం ఈనాటిది కాదు. ప్రవక్తలందరూ చేశారు. అందరూ ఏకైక ఆరాధ్యుని గురించే చెప్పారు. అయితే ఒక్కొక్కసారి 'తౌహీద్'తో పాటు అదనంగా అక్కడి సమాజంలో నెలకొన్న ఓ ప్రత్యేక దురాచారాన్ని ఖండించే విషయానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. ఉదాహరణకు హజ్రత్ ఇబ్రహీమ్(అస) మరియు హజ్రత్ లూత్(అస) ఒకే కాలానికి చెందిన ప్రవక్తలు. ఒకే కాలంలో వేర్వేరు సమాజాలలో ధర్మ సందేశాన్ని ప్రచారం చేశారు. అయితే లూత్(అస)వారు ఉంటున్న సమాజంలో ఓ నీచమైన పని సామాన్యంగా జరుగుతూ ఉండేది. అటువంటి పరిస్థితి ఇబ్రహీమ్(అస)వారి సమాజంలో లేదు.

చివరిగా 'అల్లాహ్' తన అంతిమ దైవసందేశహరులైన 'ముహమ్మద్(స)' వారి ద్వారా దైవధర్మాన్ని పరిపూర్ణం చేసారు. ఈ ధర్మ సందేశాన్ని ఎలా అందించాలో తన అనుచర సమాజానికి ముహమ్మద్(స)వారు నేర్పారు.

కాబట్టి ధర్మ సందేశాన్ని ప్రచారం చేయడం కొత్తది కాదు. అంతేకాకుండా ఇది పరిపూర్ణం కాబడింది. ఇది మొదలు పెట్టేముందు మనం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకని ముందుగా జాగ్రత్తలను తెలియజేసి, ఆ తరువాత సందేశ విధానాన్ని సమగ్రంగా అందించాలనేది మా కోరిక.

ప్రస్తుత కాలంలో 'ఆలిమ్' అంటే సాధారణంగా అందరూ అనుకునేది - ధర్మం గురించి పూర్తిగా తెలిసిన వ్యక్తి. జ్ఞాని అని. వాస్తవానికి వారు ధార్మిక విషయాలను నేర్చుకున్న వ్యక్తులు. ముహమ్మద్(స)వారి కాలంలో ఏదైనా ఓ విషయం గురించి ప్రవక్త(స)వారు తన అనుచరులను అడిగినప్పుడు, వారు ఆ ప్రశ్నకు సమాధానంగా "అల్లాహ్'కు మరియు ఆయన ప్రవక్తకే తెలుసు' అని అనేవారు.

నిజానికి ఇస్లాం గురించి పూర్తిగా తెలిసినవారు ఎవరైనా ఉన్నారంటే, వారు 'ముహమ్మద్(స)'వారు మాత్రమే! ఖుర్'ఆన్ అవతరణ కాలంలో, అవతరించే ప్రతీ ఆయత్‌ను అర్థం చేసుకునేంత వరకూ, ప్రవక్త(స) వారిని, ఆయన(స) సతీమణి మరియు విశ్వాసుల మాతృమూర్తి ఆయిషా(రజి) అడిగి తెలుసుకునేవారు. ఖుర్'ఆన్ యొక్కతొలి తఫ్సీర్ (వివరణ)ను వ్రాసుకోవడం ఆమే ప్రారంభించారు. దాదాపు 40 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పాటు, ధర్మానికి సంబంధించిన అనేక సందేహాలను ప్రవక్త(స)వారి తరువాతి కాలంలో, ఆమెయే తీర్చేవారు. ఆ కాలంలో కూడా ముహమ్మద్(స) వారి దగ్గరే ధార్మిక విషయాలను నేర్చుకున్న అనేకమంది అనుచరులున్నారు. వారికి మంచి జ్ఞానముంది. అయినప్పటికిని జ్ఞానంలో మేటి - ఆయిషా(రజి)వారు. ఆమె వయసులో చిన్నవారైనా, ధార్మిక జ్ఞానంలో ఉన్నత స్థితిలో ఉండేవారు. ఆ మాతృమూర్తికి కూడా టీచర్ - ముహమ్మద్(స) వారే.

మాకున్న జ్ఞానాన్ని బట్టి, ఈ ప్రపంచంలో ఇస్లాం ధర్మం గురించి పూర్తిగా తెలిసిన వారు, ఏ ప్రశ్నకయినా సమాధానం చెప్పగలిగేవారు - అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ ముహమ్మద్(స)వారు ఒక్కరే! కాని ఆయన(స) మరణించిన తరువాత, ఖుర్'ఆన్ గ్రంథం మరియు సున్నత్‌ల ద్వారానే మన సందేహాలను తీర్చుకోవలసి ఉంది.

ఆ రోజుల్లో కూరగాయలు అమ్ముకునే వారికి కూడా ఇస్లాం ధర్మంపై కనీస జ్ఞానముండేది. అలాగే ఇతర వ్యాపారస్థులకి, సమాజంలో వివిధ పనులను చేసుకుని జీవించే వారికి ఆడా మగా తేడాలేకుండా అందరూ ఇస్లాం ధర్మం గురించి తెలుసుకుని కనీస జ్ఞానాన్ని కలిగి ఉండేవారు.అందుకనే ఎవరికైనా సందేహం వస్తే, తమ ఇరుగు పొరుగు వారిని అడిగి తెలుసు కునేవారు. వారికి కూడా అర్థం కానప్పుడు, ధర్మాన్ని బోధించే 'టీచర్' దగ్గరికి వెళ్ళి తెలుసుకునేవారు. ధర్మంపై కనీస జ్ఞానమనేది ఆ రోజుల్లో అందరికీ ఉండేది. అందువలన వారు అభివృద్ధి చెందారు.

నేడు ఆ కనీసజ్ఞానమే కరువయింది. అందుకే వెనుకబాటుతనం.

ఓ సోదరుడుగాని, సోదరిగాని ఆలిమ్ కోర్సు చేయడానికి 12 సంవత్సరాలు పట్టిందనుకుందాము. ఆ కోర్సు పూర్తి కాగానే వీరికి ధర్మం గురించి పూర్తిగా తెలిసి పోయినట్లేనా? కాదు. కాని వీరికి ఇతరుల కంటే ధర్మజ్ఞానం ఎక్కువగా ఉంటుంది. అందులో ఎటువంటి సందేహం లేదు. ఇంతకు పూర్వం, 'శాంతిబాట'లో చెప్పిన విషయమొకటి ఇక్కడ మరలా గుర్తు చేస్తున్నాము.

ఉమర్(రజి) వారి కుమారుడైన అబ్దుల్లా(రజి) వారికి సూరహ్ బఖరా ను అర్థం చేసుకోవడానికి దాదాపు 12 సంవత్సరాలు పట్టింది. ఈయన ఏ టీచర్ దగ్గర నేర్చుకున్నారు? ఇంకెవరి దగ్గర - మహనీయులు 'ముహమ్మద్(స)' వారి దగ్గరే. ముహమ్మద్(స)వారి కంటే గొప్ప టీచర్ ప్రపంచంలో మరొకరు ఉండరు. అరబీ బాగా తెలుసుండి, ఉత్తమ ఉపాధ్యాయుని దగ్గరే 286 వాక్యాలున్న బఖరా సూరహ్ అర్థం చేసుకోవడానికి

"నిశ్చయంగా, అల్లాహ్ యొక్క దాసులలో **జ్ఞానం గలవారు మాత్రమే ఆయనకు భయపడతారు.**
నిశ్చయంగా అల్లాహ్ సర్వశక్తిమంతుడు, క్షమాశీలుడు" (ఖుర్'ఆన్ 35:28)

12 సంవత్సరాలు పడితే, పూర్తి ఖుర్ఆన్ అర్థం చేసుకోవడానికి ఎంత కాలం పట్టిందో!

నిస్సందేహంగా 'ఆలిమ్'లకు ధర్మావగాహన కాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే వీరు ఖుర్ఆన్‌లో చెప్పబడిన ఎన్నో రంగాలలో, తమకు ఇష్టమైన ఏదో ఒక రంగాన్ని ఎంచుకుని, పరిశోధనాత్మకంగా ఆ రంగంలో అధ్యయనం చేస్తే, ఆ రంగంలోని సందేహాలను తీరుస్తూ తోటి ముస్లిమ్ సోదరులకు, ముస్లిమేతరులకు ఉపయోగపడే అవకాశం కలుగుతుంది.

ఉదాహరణకు, 'గుండె'కు సంబంధించిన వ్యాధుల నివారణకు 'కార్డియాలజిస్ట్' దగ్గరికి వెళతారు. గర్భధారణకు సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు 'గైనకాలజిస్ట్' దగ్గరికి వెళతారు. అంతేగాని చూపు సరిగాలేని వారు ఐ-స్పెషలిస్ట్ దగ్గరికి కాకుండా గైనకాలజిస్ట్ దగ్గరికి వెళతారా? అందరూ వైద్యులే! కాని అందరూ అన్నింటిలోనూ నిపుణులు కారు. ఈ రోజున ఏ 'కార్డియాలజిస్ట్' అయినా సరే, 'గుండె గురించి నాకు పూర్తిగా తెలుసు, గుండెకి సంబంధించిన ఏ సమస్యనయినా నేను పరిష్కరించగలను' అని చెప్పలేడు. ఈ ఫీల్డ్‌లో మెడికల్ సైన్స్ అభివృద్ధి చెందుతూ ఉంది. భవిష్యత్తులో ఇంకా ఎంతో అభివృద్ధి జరుగుతుంది.

ఇలా ఒక్క వైద్య శాస్త్రంలోనే కాకుండా, సైన్స్, ఇంజినీరింగ్, ఆర్థిక, సామాజిక, న్యాయశాస్త్రాలన్నింటిలో ఎన్నో విభాగాలున్నాయి. మరలా ఆ విభాగాలలో ఇంకా ఎన్నో సూక్ష్మ విభాగాలున్నాయి. వీటన్నింటిలో నైపుణ్యం సాధించడానికి మానవ జీవితం సరిపోదు. సైన్స్‌లోని అతి సూక్ష్మమైన ఫీల్డ్‌లో డాక్టరేట్ డిగ్రీ సంపాదించేవారి వయస్సు కనీసం 28 లేదా 30 సం॥లకు చేరుకుంటుంది. కాబట్టి ఒక రంగంలోనే పూర్తిగా నైపుణ్యం సాధించి, ఆ రంగంలో నాకంతా తెలుసు అని చెప్పడానికి ఏ మనిషి జీవితకాలమూ సరిపోదు.

సైన్స్ ఇంకా అభివృద్ధి చెందుతుంది కాబట్టి అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక పోవచ్చేమో గాని కాని ఖుర్ఆన్‌లో మార్పులు రావు కదా! అంటే అందులో అభివృద్ధి లేనట్లే కదా అని వక్రీకరించి, ఖుర్ఆన్‌లో పరిపూర్ణ జ్ఞానాన్ని కలిగిఉన్నట్లు బిల్డప్‌లు ఇవ్వడం ఈ మధ్యకాలంలో ఎక్కువై పోయింది.

అనాటమీ మరియు ఎంబ్రియాలజీ విభాగంలో విశేష అనుభవమున్న డాక్టర్ కీత్‌మూర్ గారికి కొన్ని ఖుర్ఆన్ వాక్యాలను వినిపించి, కొన్ని ప్రశ్నలను ఆయన ముందు ఉంచారు. ఇవే ప్రశ్నలను ఓ 30 సంవత్సరాల క్రితం వచ్చి ఆయనను అడిగి ఉంటే, చాలా వాటికి సమాధానం చెప్పలేకపోయేవాన్ని అని, ఖుర్ఆన్‌లో చెప్పబడిన విషయాలను ఈ మధ్యనే కనుగొనడం జరిగిందని తెలియజేయడం జరిగింది.

అంటే ఏ రంగంలో అభివృద్ధి సాధించినా సరే, అది ఖుర్ఆన్ జ్ఞానానికి సరిపోతూనే వస్తుంది. మరొక విధంగా చెప్పాలంటే జ్ఞానంలో అభివృద్ధిని సాధించే కొద్దీ, ఖుర్ఆన్‌లోని జ్ఞానాన్ని అర్థం చేసుకునే అవకాశం కూడా ఆ స్థాయిలోనే కలుగుతుంది.

నదిలోని నీటిని మనం స్పూన్‌తో తీసుకుంటే, స్పూన్‌లో పట్టినన్ని నీళ్లే వస్తాయి. గ్లాసుతో తీసుకుంటే గ్లాసులో పట్టగలిగిన నీళ్ళు, బకెట్ లేదా మోటారుతో తోడితే, వాటి సామర్థ్యానికి సరిపడా నీటినే పొందుతాం.

ఖుర్ఆన్ జ్ఞానం కూడా అటువంటిదే. మనకున్న జ్ఞాన పరిధిని బట్టే, అందులోని జ్ఞానం మనకు లభిస్తూ ఉంటుంది.

ఈ రోజున 10వ తరగతి వరకు చదవనివారు కూడా 'దావా' అని చెబుతూ 'ఖుర్ఆన్ మరియు సైన్స్' గురించి మాట్లాడుతున్నారు. తన జ్ఞాన పరిధిని మించి మాట్లాడటం చాలా తప్పు. అన్ని విషయాలను మాట్లాడగలిగితేనే గొప్ప దాయీ అయినట్లు భావించడం హాస్యాస్పదమే కాకుండా, ధర్మ ప్రచారాన్ని అవహేళన చేయడమే అవుతుంది.

పై విషయాలు ఉదహరించడానికి కారణమేమిటంటే, మనకు ఏ విషయమైతే క్షుణ్ణంగా తెలుసో, ఆ చిన్ని విషయాన్నే వివరంగా, కాన్ఫిడెంట్‌గా చెబితే సరిపోతుంది అని తెలుసుకోవాలని.

**"నిశ్చయంగా, అల్లాహ్ యొక్క దాసులలో జ్ఞానం గలవారు మాత్రమే ఆయనకు భయపడతారు. నిశ్చయంగా అల్లాహ్ సర్వశక్తిమంతుడు, క్షమాశీలుడు" (ఖుర్'ఆన్ 35:28)**

**"మరియు ఆయన సూచనలలో ఆయన ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించడం మరియు మీ భాషలలో మరియు మీ రంగులలో ఉన్న విభేధాలు కూడా ఉన్నాయి. నిశ్చయంగా, ఇందులో జ్ఞానులకు ఎన్నో సూచనలున్నాయి" (ఖుర్'ఆన్ 30:22)**

పై వాక్యాలలో 'జ్ఞానుల' గురించి చెప్పడం జరిగింది. ఆ జ్ఞానం ఎంత ఎక్కువయితే దైవభీతి కూడా అంత ఎక్కువవుతుంది. అందరిలోకి అత్యంత జ్ఞాన సంపన్నులు - ముహమ్మద్(స) వారు. కాబట్టి 'అల్లాహ్'కు ఆయన భయపడినంతగా ఎవరూ భయపడి ఉండరు. రాత్రుళ్ళు ప్రార్థనలతో గడిపేవారు. ఆయన దువా చేసుకుంటుంటే ఆ మహనీయుని కళ్ళ నుండి అశ్రుధారలు పారేవి.

'అల్లాహ్'కు భయపడిన వ్యక్తి 'అల్లాహ్'ను మాత్రమే గొప్పవాడుగా భావిస్తాడు. అల్లాహ్‌పై భయాన్ని కలిగి ఉండటానికి మరియు జ్ఞానం కలిగి ఉండటానికి మధ్యగల సంబంధం పైన ఇవ్వబడిన ఖుర్ఆన్ వాక్యంలో చెప్పబడింది. జ్ఞానం కలవాడు ఖుర్ఆన్‌ను బాగా అర్థం చేసుకోగలుగుతాడు. ఎప్పుడైతే 'అల్లాహ్'యే గొప్పవాడని అనుకున్నాడో, ఆ వ్యక్తిని ఎవరైనా 'గొప్పవాడు' అని పొగిడితే సహించలేడు. ఆ వ్యక్తిలో అహంకారం నిలబడలేదు. ఆ వ్యక్తిలో అణుకువ పెరుగుతుంది. వినయ విధేయతలు పెరుగుతాయి.

మక్కా విజయం సందర్భంలో విశాల భూభాగం తన స్వాధీనంలోకి వచ్చినా సరే, మక్కా నగరంలో ప్రవేశించేటప్పుడు ఒంటె మూపురం వరకూ తలను వంచి ఎంతో వినయంతో, అణుకువతో 'అల్లాహ్'ను స్తుతిస్తూ ప్రవేశించిన ముహమ్మద్(స) వారిని చూసి, ఆ మహనీయున్ని వ్యతిరేకించిన అవిశ్వాసుల హృదయాలు నివ్వెరపోయాయి. సిగ్గుతో తలలు దించుకున్నారు. కర్కశుల హృదయాలను కూడా గెలుచుకున్న ముహమ్మద్(స) వారి విధానమే మనకు ఆదర్శం. హృదయాల విజేత ఆయన.

అత్యంత జ్ఞానసంపన్నుడైన ప్రవక్త(స)వారి వినయాన్ని, అణుకువను, సౌమ్యతను అర్థం చేసుకున్న ప్రతీ ముస్లిమ్ ఎంత అణుకువగా ఉండాలో అర్థం చేసుకోవాలి.

**మనిషి ఎదిగేకొద్దీ ఒదగాలని ముహమ్మద్(స)వారి జీవితం మనకు ఓ సజీవ సాక్ష్యంలా కనిపిస్తూనే ఉంటుంది.**

ఓ వ్యక్తి దగ్గర 2 కోట్ల రూపాయలుంటే, ఒక కోటి రూపాయలు దానం చేసాడని అనుకుందాం. మరొక వ్యక్తి దగ్గర కేవలం 2 రూపాయలే ఉన్నాయి. అతను ఒక రూపాయి మాత్రమే దానం చేసాడనుకుంటే, ఇస్లాం దృష్టిలో ఇద్దరూ సమానమే! వారిద్దరూ తమ సంపాదనలో సగభాగాన్ని దానం చేసినట్లే.

కాబట్టి మనం ఒక వ్యక్తికే ధర్మాన్ని అందజేశామా? లేక లక్షమందిని ప్రోగుచేసి వారందరికీ ధర్మాన్ని అందజేశామా? అన్నది ముఖ్య విషయం కాదు. అల్లాహ్ మనపై పెట్టిన బాధ్యతను నిర్వర్తించడానికై ధర్మ ప్రచారం చేయాలి. ఆ నియ్యత్ ముఖ్యమైనది. దావా చేసే అవకాశాన్ని మనకి కల్పించేది అల్లాహ్ మాత్రమే!

మనం ఎంత బాగా చెప్పగలిగినా, మనచేత అలా చెప్పించినవారు 'అల్లాహ్'యే! మనచేత అలా చెప్పించి మనకు తన అనుగ్రహాన్ని ప్రసాదించిన అల్లాహ్‌ను మనం మరింత కృతజ్ఞతా భావంతో ఆరాధించాలి.

**ఇస్లాం ధర్మానికి సంబంధించి హీరో ఒక్కరే! ఆయనే ముహమ్మద్(స).**

అన్ని ప్రశ్నలకూ అందరూ సమాధానం చెప్పలేరు. చెప్పలేని వాటికి సమయం అడగాలి. ప్రవక్త(స) వారిని అడిగిన 3 ప్రశ్నలకు సమాధానాలు వెంటనే చెప్పకుండా కొంత సమయాన్ని అడిగారు. **కాబట్టి ఏదో ఒక జవాబు చెప్పకపోతే తనను తక్కువ అనుకుంటారనే భావన ప్రమాదకరం.** ఇమామ్ మాలిక్‌గారు రోజుకి కనీసం 100 సార్లయినా నాకు తెలియదు అని చెప్పేవారు.

ఈ వ్యాసంలో ఇచ్చిన రెండు ఖుర్‌ఆన్ వాక్యాలు స్పష్టం చేసేది ఏమిటంటే:

1. జ్ఞానం కలవాడు - అల్లాహ్‌కు ఎక్కువ భయపడతాడు.
2. జ్ఞానం కలవారి కొరకు ఖుర్‌ఆన్‌లో ఎన్నో సూచనలున్నాయి.

ఇక్కడ జ్ఞానం అంటే ఏ జ్ఞానం? సైన్స్‌లో జ్ఞానమా? న్యాయశాస్త్రంలో జ్ఞానమా? ఆలిమ్ కోర్స్ ద్వారా పొందిన జ్ఞానమా? ఏది?

ఏ జ్ఞానం అయినా సరే, అది ఖుర్‌ఆన్ సాధించమంటున్న జ్ఞానంలోని ఓ భాగమే! అల్లాహ్ మానవులకందించిన జ్ఞానంలోని ఓ భాగమే!

చదువుకోసం (అంటే జ్ఞానం కోసం) చదివితే జ్ఞానమొస్తుంది. ఉద్యోగం కోసం మాత్రమే చదివితే, మార్కులు, ఉద్యోగం మాత్రమే రావచ్చు. జ్ఞానం రావడం ప్రశ్నార్థకమే! రాదని మా ఉద్దేశ్యం కాదు. ఆ స్థాయి వేరు.

ప్రాపంచిక జ్ఞానమున్నవాడు ధార్మికజ్ఞానాన్ని నేర్చుకోవాలి. ధార్మిక జ్ఞానం కలవారు ప్రాపంచిక జ్ఞానాన్ని కొంతైనా నేర్చుకుంటే, ఇతరులకు ధార్మిక వివరణను ఇవ్వడం సులభం అవుతుంది.

'ఎవరో చెప్పారు కదా, నేనెందుకు చెప్పలేను' అని మూర్ఖంగా ఆలోచిస్తూ, అవగాహన లేని విషయాలను 'ధర్మసందేశ ప్రచారంలో భాగంగా' అందరిలోనూ చెప్పడం మంచి పద్ధతి కాదు.

ఓ ప్రచారకుడు 'బిగ్ బేంగ్' థీరీ గురించి చెబుతూ 'ఓ పదార్థం ప్రేలి విశ్వం ఏర్పడింది' అని చెప్పడం జరిగింది. అతని ఎదురుగా ఆ సమయంలో ఓ స్పేస్ సైంటిస్ట్ కూర్చుని ఉన్నారు. నిజానికి ఆ సిద్ధాంతం 'శూన్యం నుండే ప్రేలుడు సంభవించింది' గాని వాస్తవానికి ఏ పదార్థం ప్రేలలేదు. పదార్థం ప్రేలింది అని చెప్పడం ద్వారా ఖుర్‌ఆన్‌లోని **"శూన్యం నుండే భూమ్యాకాశాలను సృష్టించాడు"** (ఖుర్‌ఆన్ 6:101) అనే వాక్యాన్ని ఆ ప్రచారకుడు ఖండించినట్లు అయింది. ఖుర్‌ఆన్ వాక్యాన్ని స్వయంగా ఖండిస్తున్నాడన్న విషయం అతనికి కూడా తెలియదు. ప్రేలుడు సంభవించాలంటే ఏదో ఒకపదార్థం ఉండి ఉండాలని ఆ ప్రచారకుడు అనుకుని ఉంటాడు. ఆ సబ్జక్టులో అతని అవగాహన అంతవరకే.

కాని అల్లాహ్ యొక్క గొప్పతనం ఏమిటంటే ఏమీ లేని శూన్యం నుండే ప్రేలుడు సంభవించేలా చేశారు.

అవగాహన లేని, అర్థంకాని విషయాలను ధర్మసందేశాన్ని అందించడంలో ఓ భాగంగా అలా మాట్లాడితే, అతని యొక్క ఆ లోపాన్ని ఇస్లాం ధర్మానికి ఇతరులు ఆపాదించే అవకాశముంది. **'ఈ విషయం నీవు చెప్పలేవా?'** అని ఎవరో ఎగతాళి చేసినంత మాత్రాన, మనం పౌరుషానికి పోయి చెప్పవలసిన అవసరం ఎంత మాత్రం లేదు. మానవునికి తెలిసిన విషయాలతో పోల్చి చూస్తే, తెలియని విషయాలే అనంతం. **అన్నింటి గురించి తెలిసిన జ్ఞానం అల్లాహ్‌కు మాత్రమే ఉంది.** మనకంతా తెలుసు అనుకుంటే మూర్ఖత్వమే కాదు, షిర్క్ కూడా అవుతుంది.

అల్లాహ్ దయవలన ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్లు చాలామందికి అందు బాటులో ఉన్నాయి. దాదాపు అన్ని రంగాలకు చెందిన విద్యావేత్తలు ప్రపంచవ్యాప్తంగా ఇస్లామీయ ధర్మ సందేశాన్ని తమ శక్తి మేరకు అందిస్తూనే ఉన్నారు. వీరిలో ఏ రంగానికి చెందిన వారి నుండి మీకు సహకారం కావాలో, వారిని ఇంటర్‌నెట్ ద్వారాగాని లేదా ఫోన్ ద్వారాగాని సంప్రదించి, మీ జ్ఞానాన్ని పెంపొందించుకుని, మరింత మెరుగ్గా ధర్మ సందేశాన్ని అందించగలరని ఆకాంక్షిస్తున్నాము.

**ముఖ్య గమనిక:** ధర్మాన్ని తెలియజేయడం ప్రతీ ముస్లిమ్ యొక్క బాధ్యత. యూదులు 'రబ్బీ'లపై ఆధారపడినట్లు మనం ప్రత్యేక వ్యక్తులపై ఆధారపడకుండా, ఇస్లామీయ టీచర్ల దగ్గర జ్ఞానాన్ని నేర్చుకోవలసి ఉంది. అలాగే మీకర్థమైన భాషలో అందుబాటులో నున్న ప్రామాణిక అనువాదాలతో ప్రచురణ కాబడిన ఇస్లామీయ సాహిత్యాన్ని చదవండి. రచయిత ఎవరైనా సరే, ఏ ప్రాంతానికి చెందిన వాడయినా సరే, ఏ సంస్థకు చెందిన వాడయినా సరే, అది ప్రామాణికంగా ఉంటే తప్పకుండా చదవండి.

**(36వ పేజీ తరువాయి...)**

కడు సామాన్యంగా ఉండేవారు. అల్లాహ్ మార్గంలో ఎక్కువ కష్టపడితే మనకు ఎక్కువ అనుగ్రహం దొరుకుతుంది.

మన కష్టాన్ని ప్రజలు గుర్తించాలా? ప్రజలు పొగడాలా?

వద్దు. పొగడ్తలు అల్లాహ్ కొరకే. అల్‌హమ్‌దులిల్లాహి రబ్బిల్ ఆలమీన్! మన కష్టాన్ని అల్లాహ్ గుర్తిస్తాడు, ఇన్షా అల్లాహ్. అది చాలు మనకు. మన కుటుంబం కోసం మనం ఎంతో కష్టపడతాం. ఆ కష్టాన్ని ఎవరు గుర్తించినా, గుర్తించకపోయినా మనం ఆపకుండా చేస్తాము. ఆ పని చేసేది మనకోసమే! చేయకపోతే కుటుంబం పస్తులుండాలి.

అదేవిధంగా ధర్మసందేశ ప్రచారం (దావా) చేస్తే, అది కూడా మన కోసమే కదా! అల్లాహ్ నుండి ఎక్కువ అనుగ్రహాలను పొందాలనే చేస్తున్నాం.

దానం చేయడం చాలా మంచి సత్కార్యం. అయితే ఆ దానాన్ని ఎవరికీ తెలియకుండా రహస్యంగా చేస్తూ ఉంటే చాలా ఎక్కువ పుణ్యాన్ని సంపాదించుకోవచ్చు. అదే విధంగా, దావా కూడా ప్రతీ ఒక్క ముస్లిమ్ బాధ్యత కాబట్టి. దానిని కూడా గుర్తింపు కోసం కాకుండా, అల్లాహ్ అనుగ్రహం కోసమే చేస్తే, ఆ అనుగ్రహం కూడా ఎంతో అమోఘంగా ఉంటుందని మా అభిప్రాయం.

తాయిఫ్ నగరంలో ముహమ్మద్(స)వారిని రక్తం చిందేలా కొట్టారు. ఆయన అల్లాహ్‌నే వేడుకున్నారు. 'దావా' చేస్తున్నప్పుడు ఇబ్బందులు రావచ్చు. వాటి పరిష్కారానికి అల్లాహ్‌నే వేడుకుందాం. 'హస్బునల్లాహి వనీమల్ వకీల్' ఆయనే సహకారాన్ని అందిస్తారు. డబ్బున్నవారు మనల్ని గుర్తిస్తే, 'దావా' బాగా జరుగుతుంది అనుకోవడం కూడా **ఓ గుడ్డి నమ్మకమే!**

## ఇంటర్‌నెట్‌లో ఇస్లాం కబుర్లు ❷

**ఇంట్లో ఇంటర్‌నెట్ సౌకర్యమున్న తల్లిదండ్రులు, తమ పిల్లలకు తమ సమక్షంలోనే ఇంటర్‌నెట్‌ను ఉపయోగించుకునేలా అలవాటు చేస్తే, కొంతైనా మన పిల్లలకు జరిగే కీడునుండి తప్పించిన వాళ్ళ మవుతాము.**

ఇంటర్‌నెట్‌లో ఇస్లాం ధర్మాన్ని బోధించే మంచి వెబ్‌సైట్లు ఉన్నాయి. ఉదాహరణకు www.harunyahya.com, www.usislam.org మొ॥వి. ముస్లిములను తప్పుదారి పట్టించేందుకు వేరే మతధర్మానికి చెందినవారు, ఇస్లాం పేరుతో చాలా వెబ్‌సైట్లను నెట్‌లో ఉంచారు.

కొన్ని సున్నితమైన విషయాలను ఈ వెబ్‌సైట్లలో వక్రీకరించి, అమాయక ముస్లిముల మనస్సులలో సందేహాలను కలుగజేస్తారు. అలాంటి వెబ్‌సైట్లు చాలానే ఉన్నాయి. వాటి వివరాలు ఇక్కడ అందించ దలచుకోలేదు. ఎందుకంటే, ఏవి చూడకూడదని చెబుతామో, ఆతృత కొద్దీ ఆ వెబ్‌సైట్లనే ఓపెన్ చేయడం మానవుని బలహీనత - అందులో తప్పుగా ఏం చెప్పారో తెలుసుకుందామని ఓపెన్ చేస్తారు. అలా చేయడం వలన ఆ వైబ్‌సైట్ యొక్క హిట్‌రేట్ పెరుగుతుంది.

హిట్ రేట్ ఎక్కువ అవడం మూలానా ఎవరైనా ఇంటర్‌నెట్‌లో ఇస్లాం గురించి వెతికేటప్పుడు, ఇలాంటి వెబ్‌సైట్లే ప్రారంభంలో వెతికేవారికి కనిపిస్తాయి. అందుకోసమే మంచి వెబ్‌సైట్లను ఎక్కువ సార్లు ఓపెన్ చేసి, క్లోజ్ చేస్తూ ఉండండి.

ఇస్లాం ధర్మంపై కనీస అవగాహన ఉన్న ఇంజినీరింగ్, మెడిసిన్, సైన్స్ చదువుకుంటున్న ప్రపంచంలోని ఎంతో మంది ముస్లిమ్ విద్యార్థులు, తాము తెలుసుకున్న ప్రతీ విషయాన్ని నెట్‌లో ఉంచుతున్నారు.

---

### ఈ నెల ప్రత్యేకం : గేరీ మిల్లర్ (GARY MILLER) గారి వ్యాసంలోని కొన్ని ముఖ్యాంశాలు

ఈ సంచికలోని కొన్ని వ్యాసాలలో అప్రయత్నంగా ఒక పదం పదే పదే వచ్చింది. ఆ పదమే 'జ్ఞానం'. దివ్య ఖుర్'ఆన్‌లో 'జ్ఞానం కలవారికి ఎన్నో సూచనలున్నాయని' అల్లాహుతాలా చెబుతున్నారు. చదువుకున్నవారు ఏదో ఒక రంగంలో, వారి స్థాయిని బట్టి జ్ఞానాన్ని కలిగి ఉంటారు. వీరు ఖుర్'ఆన్ చదువుతున్నప్పుడు వారి జ్ఞానానికి అందే సూచనలు ఆ గ్రంథంలో కన్పించే అవకాశముంది. అంటే జ్ఞానం కలిగి ఆలోచించగలిగే వారికి కనిపించే ఈ సూచనలు, వారిని ఏకైక ఆరాధ్యుని గురించి స్పష్టంగా అర్థం చేసుకునేలా చేస్తాయి.

అందరినీ ఉద్దేశించిన సూచనలు : ఖుర్'ఆన్ గ్రంథంలోని 6,236 వాక్యాలు. మనిషి యొక్క జ్ఞానం ఒక తరం నుండి మరో తరానికి అభివృద్ధి చెందుతూ వస్తుంది. కనిపించే ఆ సూచనలు జ్ఞానంపై ఆధారపడటం వలన, అవి ఆ కాలానికి సరిపోయేలా ఉండవచ్చు.

మనం మన సోదరుని కష్టసుఖాలను తెలుసుకుంటూ ఉంటాము. ఆ సోదరుని కష్టం వినడం వలన మనకి కష్టం రాదు. అతని కష్టాన్ని గట్టెక్కించడానికి మనం చేయగల ప్రయత్నం చేస్తాం. అతనిని ఓదార్చుతాం. అలాగే అతని సుఖాన్ని గురించి తెలుసుకుని సంతోషిస్తాం.

ఆ సోదరుని కష్టం తొలగడానికి అతనికి ఏ పరిష్కార మార్గం దొరికిందో తెలిస్తే, ఒకవేళ మరో సోదరుడు ఎవరికైనా అదే కష్టం వచ్చినప్పుడు, ఈ పరిష్కారం అతనికి కూడా అవసరం కావచ్చు లేదా ఆ పరిష్కారం ఏ విధంగానూ ఉపయోగపడక పోవచ్చు.

ఇదే విధంగా కొందరు విద్యావేత్తలు, వారికి ఖుర్'ఆన్‌లో కనిపించిన సూచనలను తెలియజేశారు. వారు ఎంతో ఆహ్లాదాన్ని అనుభవించారు. మన సోదరులకు ఆహ్లాదాన్ని కలిగించిన విషయాలను తెలుసుకుందాం. అభూత కల్పనలు, జోక్‌లు, వెటకార విషయాలను చదివే బదులు, ఇలాంటివి చదివి ఆహ్లాదం పొందడం మేలు అని మా వ్యక్తిగత అభిప్రాయం.

ఇలాంటివి ధర్మ ప్రచారానికి వాడవద్దు అని క్రిందటి సంచికలో చెప్పడం జరిగింది. దానిపై ఒక ఆప్తమిత్రుడు ఇలా స్పందించారు. "సినిమాలలో హింసను బాగా చూపించి, చివరిలో హింస మంచిది కాదు అని చెప్పినట్లుంది". కాని మన చుట్టూ ఉన్న పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా అనుకూలంగా ఉండవు. ఒక వ్యక్తి వచ్చి 'మీ ముస్లిమ్ సోదరుడు ఒక అద్భుతం గురించి చెప్పాడు. అది కరెక్ట్ కాదు' అని చెప్పగానే, అది విన్నాక మనస్సు బాధపడుతుంది. వెంటనే సమాధానం చెప్పలేని పరిస్థితి. ఆ తరువాత ఎప్పుడో ఆ విషయాన్ని అధ్యయనం చేసి, దానికి జవాబు ఇవ్వగలగవచ్చు. కాని ఆ జవాబును ఆ వ్యక్తికి వెంటనే చెప్పగలిగి ఉంటే చాలా బావుంటుంది కదా!

ఈ రోజున 'ఇస్లాం' ధర్మంపై వ్యతిరేక ప్రచారం - టెర్రరిజం పేరుతో ప్రత్యక్షంగానూ, ఇతర మార్గాల ద్వారా పరోక్షంగానూ జరుగుతుంది. ముస్లిమ్ ముసుగులో కొందరు స్వార్థపరులు, చాపకింద నీరులా ఇస్లాం ధర్మంపై అపోహలను కలుగజేస్తున్నారు.

పోలియో అందరికీ రాదు కదా! ముందుగానే భయపెట్టి వ్యాక్సిన్ ఎందుకు వేసుకోవడం? వచ్చాక చూద్దాంలే! అని అనుకుంటే రిస్క్ తీసుకున్నట్లే కదా!

అలాగే, వ్యాధినుండి కోలుకున్న మన సోదరున్ని పరామర్శించడానికి వెళ్ళినప్పుడు, సాధారణంగా అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటాం. మన సోదరుడు 'ఇప్పుడు చాలా ఆరోగ్యంగా ఉన్నాను' అని చెబుతాడు. మనం సంతోషంతో అతని దగ్గర శలవు తీసుకుని వచ్చేస్తాము.

కొందరయితే 'ఫలానా టేబ్‌లెట్స్ వాడటం వలన నాకిప్పుడు హాయిగా ఉంది' అని చెబుతారు. మనం ఆ టేబ్‌లెట్స్ పేర్లు వ్రాసుకుని, మనకు ఏ వ్యాధి వచ్చినా సరే ఆ టేబ్‌లెట్స్ వాడవచ్చా?

కనీస జ్ఞానమున్నవాడు అలా చేయడు. డాక్టర్ గారిని సంప్రదించి, ఆయన చెప్పిన మందులనే వాడతాడు.

ఇదే విధంగా మన సోదరునికి ఆహ్లాదాన్ని కలిగించిన విషయాలు తెలుసుకోవడం వరకే మన జ్ఞానాన్ని బట్టి మనకూ సూచనలు కనిపిస్తాయి.

ఈ నెల గేరీ మిల్లర్ (Gary Miller) గారి గురించి తెలుసుకుందాం. ఆ

---

**ఇంటర్‌నెట్ వలన జరిగిన, జరుగుతున్న మేలు అంతా ఇంతా కాదు. ప్రపంచమే ఓ కుగ్రామంగా మారిపోయింది. అయితే ఈ ఇంటర్‌నెట్ వలన కీడు కూడా అదే స్థాయిలో భయపెడుతుంది.**

పేరును బట్టి ఆయన ఏ మతధర్మానికి చెందిన వారో మీరు తెలుసుకో గలరు. గేరీ మిల్లర్ (అబ్దుల్ అహద్ ఉమర్) ఇస్లాం స్వీకరించారు.

ఈయన గణితశాస్త్రాన్ని (Mathematics), ధర్మశాస్త్రాన్ని(Theology) అధ్యయనం చేశారు. చాలా యాక్టివ్‌గా తన పూర్వ మతధర్మం గురించి అప్పట్లో పనిచేసేవారట. అలా చేస్తున్నప్పుడు అప్పటి మతగ్రంథంలో inconsistencies (పరస్పర విరుద్ధమైనవి) చాలా కనుగొన్నారు. 1978వ సంవత్సరంలో ఈయనకు 'ఖుర్ఆన్' గ్రంథాన్ని చదివే అవకాశం కలిగింది. ఆయన ఈ గ్రంథం చదివేటప్పుడు, ఇందులో కూడా inconsistencies ఉంటాయనే నమ్మకంతో చదవడం ప్రారంభించారు.

కాని ఆశ్చర్యం! తన పూర్వపు మత గ్రంథంలో నుండి వడకట్టి ఏ సారాన్ని అయితే గ్రహించి 'సత్య సందేశం'పై ఓ అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారో, ఖుర్ఆన్ గ్రంథం వాటిని అత్యంత స్పష్టంగా వివరించడాన్ని చదివి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఇస్లాం స్వీకరించారు. ఇస్లాం ధర్మంపై రేడియో, టెలివిజన్ ప్రోగ్రామ్స్ ఇవ్వడం ప్రారంభించారు. చాలా వ్యాసాలు, పుస్తకాలు వ్రాశారు.

ఈయనకు గణితశాస్త్రం (Mathematics) మరియు తర్కశాస్త్రం (Logic)లో నైపుణ్యం ఉంది. తన జ్ఞానపరిధిలో ఖుర్ఆన్ గ్రంథాన్ని అధ్యయనం చేశారు. ఖుర్ఆన్ గ్రంథం నుండి ఆయన గ్రహించిన సూచనలను తెలియజేశారు.

**ఒక పదాన్ని ఉపయోగించడం ఒక పదాన్ని ప్రత్యేకించి చెప్పడం**

గేరీ మిల్లర్‌గారి మాటలలో :

నాకు గణితశాస్త్రంలో మరియు తర్కశాస్త్రంలో ఇంట్రెస్ట్ ఉంది. ఖుర్ఆన్‌లో ఓ వాక్యముంది.

> **"... ఒక దివ్యగ్రంథం, దీని ఆయత్‌లు (వాక్యాలు) నిర్దుష్టమైనవి మరియు సవివరంగా చెప్పబడినవి"** (ఖుర్ఆన్ 11:1)

అంటే ఈ ఆయత్‌లు నిర్దుష్టమైనవి (perfect) మరియు సవివరంగా చెప్పబడ్డాయంటే, ఇందులో వృధాగా ఎక్కువ పదాలు వాడటం జరగలేదని, వీటి కంటే ఉత్తమమైన మరో వాక్య రూపం లేదని నాకనిపించింది. ఇదే సందేశాన్ని చెప్పడానికి, ఈ వాక్యాలలో కొన్ని పదాలను అదనంగా కలపడం కూడా ఎవరూ చేయలేరని స్పష్టం అయింది.

మనం ఒక పదాన్ని వాడినప్పుడు, ఆ పదం యొక్క అర్థాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. కాని ప్రత్యేకంగా చెప్పినప్పుడు, చర్చ అంతా ఆ పదం పైనే ఉంటుంది.

ఒకవేళ నేను టొరంటో (Toronto) పెద్ద నగరం అని చెబితే, టొరంటో అనేది ఒక ప్రదేశమని, అది ఒక పెద్ద పట్టణమని చెప్పడం నా ఉద్దేశ్యం. ఒకవేళ టొరంటో అనే పదం ఏడు అక్షరాలు కలిగి ఉందని చెబితే, 'టొరంటో' అనే పదం గురించి మాట్లాడుతున్నట్లు.

మొదటి విషయంలో నేను **'పదాన్ని ఉపయోగించాను'**.

రెండవ విషయంలో **'పదాన్ని ప్రత్యేకంగా చెప్పాను'**.

**ఈసా**(అస) మరియు **ఆదమ్**(అస)

ఖుర్ఆన్‌లో 11:1లో చెప్పిన ఆయత్‌లు పరిపూర్ణమైనవని (perfect) మరియు స్పష్టంగా వివరించబడినవి అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, పైన చెప్పిన ఐడియాతో, క్రింది ఆయత్‌ను చదవండి.

**"నిశ్చయంగా అల్లాహ్ దృష్టిలో 'ఈసా' ఉపమానం, 'ఆదం' ఉపమానం వంటిదే"** (ఖుర్ఆన్ 3:59)

పై స్టేట్‌మెంట్‌లో ఉన్న విషయం మన గణితశాస్త్ర సోదరునికి ఒక సమీకరణం (equation)లా కనిపించిందట. సాధారణంగా ఓ మనిషి పుట్టుకకు తల్లిదండ్రులు అవసరం. కాని ఈ ప్రవక్తలిద్దరి జననం, అసాధారణ పరిస్థితులలో జరిగింది. అందుకని వారిద్దరి మధ్య పోలికను చెప్పడం జరిగింది. ఈ పోలిక చాలా సహజంగా ఉంది.

అయితే **'పదాలను ఉపయోగించడం'** మరియు **'పదాలను ప్రత్యేకంగా చెప్పడం'** అనే లాజిక్‌తో ఈ వాక్యం గురించి సోదరుడు ఆలోచించడం జరిగింది. ఈయన ఖుర్ఆన్ ఇండెక్స్‌ని అధ్యయనం చేశారు.

1945 నుండి ఖుర్ఆన్ ఇండెక్స్ (INDEX) అందుబాటులో ఉంది. ఒక సోదరుడు, తన శిష్యులతో చాలా సంవత్సరాలు కష్టపడి ఈ ఇండెక్స్‌ని తయారు చేశారు.

ఆ విధంగా ఇండెక్స్‌ని చూస్తే ఖుర్ఆన్‌లో 'ఈసా' (అస) పదం '**25**' సార్లు వచ్చింది. అలాగే 'ఆదమ్' (అస) అనే పదం కూడా '**25**' సార్లే వచ్చింది.

(**గమనిక:** ఇలా సమానంగా రాకపోయినా సరే ఖుర్ఆన్ సందేశంలో ఎటువంటి తేడా ఉండదు.)

**25 = 25**

ఇప్పుడు equation (సమీకరణం) సరిపోయింది కదా! ఈ ఐడియాతో పోలికల గురించి చెప్పిన పదాలను ఇండెక్స్‌లో వెతకడం ప్రారంభించాను. అన్నీ సరిపోయాయి. ఉదాహరణకు క్రింది వాక్యం చూడండి.

> **"మరియు మేము కోరుకుంటే వాటి (ఆ సూచనల) ద్వారా అతనికి ఔన్నత్యాన్ని ప్రసాదించేవారము. కాని అతడు భూమివైపునకు వంగాడు. మరియు తన కోరికలను అనుసరించాడు. అతడి <u>పరిస్థితి కుక్క లాంటిదై పోయింది</u>. మీరు దానిపై దాడిచేస్తే అప్పుడు కూడా అది నాలుకను వెళ్ళబెట్టుతుంది. దానిని వదిలిపెడితే అప్పుడు కూడా అది నాలుకను వెళ్ళబెట్టుతుంది. <u>మా ఆయత్‌లను తిరస్కరించే వారి దృష్టాంతం కూడా ఇదే</u>. నీవు వారికి ఈ గాథలను వినిపిస్తూ ఉండు. బహుశా వారు ఆలోచించవచ్చు!"** (ఖుర్ఆన్ 7:176)

'మా ఆయత్‌లను తిరస్కరించేవారు' అనే అర్థాన్నిచ్చే అరబీ phrase ఖుర్ఆన్‌లో 5 సార్లు రావడాన్ని గమనించవచ్చు. అలాగే the dog (అల్-కల్బ్) అనే పదాన్ని కూడా 5 సార్లు గమనించవచ్చు. ఇలాంటి ఉదాహరణలు ఎన్నో చెప్పవచ్చు.

నేను, నా స్నేహితుడు కలిసి ఈ పరిశోధన చేస్తూ ఉన్నప్పుడు, నా స్నేహితుడు ఒక సలహా ఇచ్చాడు. ఇప్పటి వరకూ ఒకదానితో మరొకటి పోలికవున్న విషయాలని గమనిస్తున్నాము కదా. ఖుర్ఆన్‌లో 'ఒక దాని వలె మరొకటి ఉండని అంటే వ్యతిరేకమైన విషయాలు గురించి కూడా

చెప్పబడిందని' గుర్తు చేయడం జరిగింది.

అంటే ఇప్పటివరకూ పోలికలు ఉన్నవాటి గురించి మాట్లాడుకున్నాం. పోలికలు లేనివాటి గురించి పరిశోధిస్తే రెండూ సమానంగా లేవని తెలిసింది.

ఉదాహరణకు వడ్డీ అనేది, వ్యాపారంలాంటిది కాదు. అందులో ఒక పదం ఆరుసార్లు, మరొకటి ఏడు సార్లు ఖుర్ఆన్‌లో రావడం జరిగింది.

అలా పోలికలు లేని విషయాలలో, ఒక పదం 5 సార్లు వస్తే, మరొకటి 4 సార్లు రావడం, ఒక పదం 7 సార్లు వస్తే రెండవ పదం 8 సార్లు రావడం జరిగింది. ఆ విధంగా ఆ రెండింటి మధ్య '1' తేడాగా వచ్చింది.

**మంచి (Good)** మరియు **చెడు (Bad)**

క్రింది వాక్యం చూడండి:

> **"(ఓ ప్రవక్తా!) ఇలా అను : చెడు వస్తువుల ఆధిక్యత నీకు ఎంత నచ్చినా! చెడు మరియు మంచి వస్తువులు సరిసమానం కాజాలవు. కావున ఓ వివేకం గల ప్రజలారా! మీరు సాఫల్యం పొందాలంటే అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి"** (ఖుర్ఆన్ 5:100)

పై వాక్యంలో 'అల్-ఖబీస్' మరియు 'అల్-తయ్యిబ్' అనే అరబీ పదాలున్నాయి. వాటి అర్థాలు :

**ఖబీస్** : అధర్మ, అపవిత్ర, చెడ్డ, నికృష్ట, అపరిశుద్ధ వస్తువులు, చేష్టలు, మాటలు, విషయాలు మొదలైనవి.

**తయ్యిబ్:** ధర్మ, మంచి, పవిత్ర, ఉత్కృష్ట, శ్రేష్ఠ, పరిశుద్ధ వస్తువులు, చేష్టలు, మాటలు, విషయాలు మొదలైనవి.

ఈ రెండూ సరిసమానం కావు అని పై వాక్యంలో చెప్పబడింది. కాని ఇవి రెండూ కూడా ఖుర్ఆన్‌లో 7 సార్లు చెప్పబడ్డాయి. అయితే వివేకం గలవారికి సాఫల్యం గురించి కూడా ఉంది. అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను. దాని సమాధానం క్రింది వాక్యంలో లభించింది.

> "ఇదంతా అల్లాహ్, చెడును మంచి నుండి వేరుచేసి, దుష్టుల నందరినీ ఒకరితో పాటు మరొకరిని చేర్చి, **ఒక కుప్పగా** చేసి వారందరినీ నరకంలో పడవేయటానికి. ఇలాంటి వారు! వారే నష్టపోయారు" (ఖుర్ఆన్ 8:37)

మంచినుండి చెడు వేరుచేయబడుతుంది. ఆ చెడు అంతా ఒకే కుప్పగా చేయబడుతుంది. అంటే చెడు అంతా కలిసి '1' అయింది. కాబట్టి మంచి 7 సార్లు, చెడు ఒకటిగానే అర్థం అయింది. ఇవి రెండూ సమానం కావు.

**Occurrence of Words :**

> **"మరియు వారు తమ గుహలో 300 సంవత్సరాలు ఉన్నారు మరియు వాటిమీద తొమ్మిది సంవత్సరాలు అధికం."** (ఖుర్ఆన్ 18:25)

ఇందులో చెప్పిన 300 సంవత్సరాలు - **'సూర్యమాన సంవత్సరాలు'**
309 సంవత్సరాలు - **'చంద్రమాన సంవత్సరాలు'**

సూర్యమాన సంవత్సరం ప్రకారం 1 సంవత్సరానికి 365 రోజులు. చాంద్రమానం ప్రకారం 1 సంవత్సరానికి 354 రోజులు. ఈ రెండింటికి అంటే సోలార్ క్యాలెండర్‌కి, లూనార్ క్యాలెండర్‌కి మధ్య 11 రోజులు తేడా ఉంది.

ఇక్కడ 300 సూర్యమాన సంవత్సరాలు, 309 చంద్రమాన సంవత్సరాలకి సమానమని చాలా మంది ముస్లిం సోదరులు వివరణనిచ్చారు. ఈ వివరణను ముహమ్మద్(స)వారు ఇచ్చి ఉంటే, మనకు స్పష్టంగా తెలిసి ఉండేది.

గుహలోని వ్యక్తులు 300 సంవత్సరాలు ఉన్నా, 309 సంవత్సరాలు ఉన్నా ఆ యదార్థ గాథలో చెప్పే విషయంలో వీటి ప్రాముఖ్యత ఏమీ మనకు కనిపించదు. కాని ఈ తెలియని విషయాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఈ వాక్యానికి ఇచ్చే వివరణలన్నీ కూడా మానవ మాత్రులు ఇచ్చేవి కాబట్టి, వీటిని ఆధారంగా చేసుకుని ఎవరైనా ఇతర మతస్థులు కామెంట్ చేస్తే, వాటిని పట్టించుకోనవసరం లేదు. పరిశోధనలు జరుగుతూ ఉంటాయి. ఒకొక్క పరిశోధనకు ఫలితం వెంటనే కన్పిస్తుంది. కొన్నింటికి ఫలితం వెంటనే కన్పించదు. అయినప్పటికీ పరిశోధనను ఆపరు.

ప్రస్తుతం మనం ఉపయోగించే గ్రిగోరియన్ (Gregorian) క్యాలెండర్‌ని ఆమోదిస్తూ 24 ఫిబ్రవరి 1582 సంవత్సరంలో సంతకాలు జరిగాయి.అప్పటికి దాదాపు 1000 సంవత్సరాలకు పూర్వమే ఖుర్ఆన్ గ్రంథం అవతరించింది.

ఈ క్యాలెండర్ ప్రకారం:
1 సంవత్సరానికి **365**.25636 రోజులు

లూనార్ క్యాలెండర్ ప్రకారం :
1 సంవత్సరానికి **354**.36705 రోజులు

రెండింటికి తేడా : 10.875149 రోజులు

మరో విధంగా చెప్పాలంటే,

**300** సూర్యమాన సంవత్సరాలు = **309.2** చంద్రమాన సంవత్సరాలు

(డెసిమల్ పాయింట్‌ని తీసేస్తే 309గా తీసుకోవచ్చు)

మరో బ్రదర్ 'ముస్తఫా' లెక్క ప్రకారం అయితే,

ఖుర్ఆన్ వాక్యంలో చెప్పిన 300 సంవత్సరాలను, సూర్యమాన సంవత్సరాలుగా తీసుకోనవసరం లేదని, వాటిని చంద్రమాన సంవత్సరాలుగానే తీసుకుని, అధికమని చెప్పిన 9 సంవత్సరాలను మాత్రం సూర్యమాన సంవత్సరాలుగా తీసుకుంటే 25 రోజుల తేడాతో సరిపోతుంది.

ఖుర్ఆన్‌లో

**షహర్** (నెల) - **12** సార్లు వచ్చింది (సంవత్సరానికి 12 నెలలు)

**యౌమ్** (రోజు) - **365** సార్లు వచ్చింది (సంవత్సరానికి 365 రోజులు)

**అయ్యామ్,**
**యౌమన్** (రోజులు) - **30** సార్లు వచ్చింది (నెలకు 30 రోజులు)

**చాంద్రమాన** క్యాలెండర్ | నెలకు 29 లేక 30 రోజులు | నెలకు 30 లేక 31 రోజులు | **సూర్యమాన** క్యాలెండర్

గత 25 శతాబ్దాలుగా బాగా తెలిసిన మరో విషయముంది. అదేమిటంటే ప్రతీ 19 సంవత్సరాలకు ఒకసారి భూమి, చంద్రుడు మరియు సూర్యుని యొక్క సాపేక్ష స్థానాలు ఏకీభవిస్తాయి. ఈ విషయాన్ని గ్రీకు జాతీయుడైన Meton కనుగొన్నారు. ఆయన పేరు మీద 19 సంవత్సరాల పీరియడ్‌ను మెటోనిక్ సైకిల్ (Metonic cycle) అని పిలుస్తారు.

అరబీలో **సనా** అంటే సంవత్సరం. ఈ పదం ఖుర్‌ఆన్‌లో 19 సార్లు వచ్చింది. ఇది మెటోనిక్ సైకిల్ సంఖ్యకి సరిపోతుంది.

గేరీ మిల్లర్ గారి వ్యాసం ఇంకనూ పూర్తికాలేదు.

ఈ సోదరుడు గణిత శాస్త్రంలో, తర్క శాస్త్రంలో ప్రావీణ్యుడు కనుక, అతని జ్ఞానానికి అర్థమయ్యే సూచనలు అతనికి కనిపించాయి. అలాగే సైన్స్ వాళ్ళకి సైన్స్‌కి సంబంధించి, ఇంజినీరింగ్ వారికి ఇంజినీరింగ్‌కు సంబంధించి సూచనలు కనిపించడం, వాటిని ఇంటర్‌నెట్ వెబ్‌సైట్లలో పోస్ట్ చేయడం కొనసాగుతూనే ఉంది.

మన జీవితం గణితం (లెక్కలు)తో బాగా ముడిపడి ఉంది. ఏది లేకపోయినా గాని, లెక్కలు లేకుండా ఒక్కరోజు కూడా మన జీవితం గడవదు. అంకెలు లేకుండా ఎలా? కూరగాయలు కొనాలంటే డబ్బులు లెక్క పెట్టాలి. ఫజర్ నమాజ్‌లో రెండు రకాతులు ఫర్జ్ చేయాలి, జుహర్‌లో 4, అసర్‌లో 4, మగరిబ్‌లో 3, ఇషాలో 4 రకాతులు. రోజుకి 5 సార్లు సలాత్ (నమాజ్). అన్నీ అంకెలే! అన్నం వండాలంటే ఎన్ని గ్లాసుల రైస్ తీసుకోవాలో, వంటగదిలో కూడా లెక్కలే - కొలతను పాటించాలి. కాబట్టి లెక్కలు లేకుండా గడపడం కష్టం.

సూర్యుని చుట్టూ భూమి ఓ ఖచ్చితమైన లెక్క ప్రకారం తిరగకపోతే, విపరీతాలు జరుగుతాయి. సృష్టి అంతా లెక్క ప్రకారంగానే పనిచేస్తుంది. తీర్పుదినాన అల్లాహుతాలా మన లెక్క తీసుకుంటారు.

ఇంటర్‌నెట్‌లో Mathematical Miracles of Qur'an (ఖుర్‌ఆన్‌లో గణితశాస్త్ర అద్భుతాలు) అంటూ చాలా వ్యాసాలు, అసంఖ్యాకమైన వెబ్‌సైట్‌లలో కనిపిస్తాయి. అయితే, అందులో ఏ వెబ్‌సైట్లను ముస్లిములు నడుపుతున్నారు? ఏ వెబ్‌సైట్లను 'ఇస్లాం వ్యతిరేకులు' నడుపుతున్నారో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

ఖుర్‌ఆన్ ఓ అద్భుత గ్రంథం. కాబట్టి ఎన్నో అద్భుత సూచనలు అందులో కనుగొనడంలో ఆశ్చర్య పడనవసరం లేదు. ఖుర్‌ఆన్‌లో ఈజిప్టు రాజుని 'రాజు' అని మరియు కొన్నిచోట్ల 'ఫిరౌన్' అని సంభోదిస్తూ రెండు పదాలున్నాయి. యూసుఫ్ (అస) ప్రవక్తగారి కాలంలో ఈజిప్ట్ రాజును 'రాజు' అని, మూసా(అస) ప్రవక్తగారి కాలంలో ఈజిప్టు రాజుని 'ఫిరౌన్' అని పిలవడం జరిగింది. ఫిరౌన్ అనే రాజవంశావళి యూసుఫ్(అస) వారి కాలంలో లేదు.

ఈ ప్రవక్తల తరువాత వేల సంవత్సరాలకి ముహమ్మద్(స)వారు పుట్టారు.

'చరిత్ర' గురించి జ్ఞానమున్నవారు ఈ చిన్ని తేడాను వెంటనే గమనిస్తారు. అదే మనిషి వ్రాసిన పుస్తకం అయితే, 'ఇప్పుడు ఈజిప్ట్ రాజును ఫిరౌన్ అంటున్నారు కాబట్టి, ఈజిప్టు రాజుని పూర్వం కూడా అలాగే పిలిచి ఉండవచ్చు' అనుకుని తప్పుగా వ్రాసే అవకాశం ఉంది.

కాని ఖుర్‌ఆన్ గ్రంథంలోని వాక్యాలు : సకలలోకాలకు సృష్టికర్త, ప్రభువు, పోషకుడు అయిన అల్లాహ్ యొక్క మాటలు. అవి ఖచ్చితంగా స్పష్టంగా ఉంటాయి.

అయితే ఈ విషయం అంత అవసరమా? అని అడిగితే, ఎవరికి ఏది అవసరమో మేము చెప్పలేం.

కొంతమందికి సైన్స్ సబ్జక్టు అంటే భయం. కొందరికి మేథ్స్ అంటే భయం. ఒకొక్కరూ ఒక్కొక్క సబ్జక్టు అంటే చాలా ఇంట్రెస్ట్ చూపిస్తారు. శాంతిబాట అందరి కోసం కనుక, అన్ని విషయాలని అందించాలని ప్రయత్నిస్తున్నాము.

ఖుర్‌ఆన్ అద్భుతగ్రంథం. ఇతర ప్రవక్తలు చూపినట్లు మీరు కూడా ఓ అద్భుతాన్ని చూపండని ముహమ్మద్(స)వారిని అడిగిన అవిశ్వాసులకు సమాధానంగా, ఆయన(స) ఖుర్‌ఆన్‌ను వారి ముందుంచారు. వారికి స్పష్టంగా అర్థమైంది. అందుకనే ఖుర్‌ఆన్‌ను ముహమ్మద్(స)వారి అద్భుతంగా చెబుతారు.

ఖుర్‌ఆన్ గ్రంథాన్ని తప్ప, ఆ అరబ్బులకి మరే మహిమ చూపించినా నమ్మరు. దానికి ఓ ముఖ్య కారణం ఉంది. ఆ వివరాలు కూడా వీలు కుదిరినప్పుడు అందిస్తాం.

గ్రంథ ప్రజలకు కూడా ఖుర్‌ఆన్ అద్భుతమని అర్థమైంది.

ఎందుకూ పనికిరారు అనుకున్న 'అరబ్బులు', ఈ ఖుర్‌ఆన్ గ్రంథం వలన ఒక్క శతాబ్ద కాలంలో ప్రపంచంలోని సగ భూభాగానికి చక్రవర్తు లయ్యారు. దాని ద్వారా ఖుర్‌ఆన్ అద్భుతం ప్రపంచ ప్రజలకు అర్థమైంది.

ఈ ఖుర్‌ఆన్ గ్రంథం చరిత్రకారులకు, గణితశాస్త్రజ్ఞులకు, శాస్త్రవేత్తలకు, ... మొదలైన ఎందరో మేధావులకు ఓ గొప్ప అద్భుతమే!

గేరీ మిల్లర్‌గారు వ్రాసిన వ్యాసంలో, మరో ముఖ్య విషయముంది.

ఓ మతస్థుని నీవు ఆ మతస్థుడిగా ఎందుకున్నావు అని అడిగితే, అతను చెప్పే సమాధానం : "మరణించిన వ్యక్తి తిరిగి లేచారు. అది అద్భుతం. అందుకని నేను ఆ మతాన్ని విశ్వసించాను." అది అతని గీటురాయి. ఆ అద్భుతం జరిగి 2000 సంవత్సరాలు కావస్తుంది.

ఓ ముస్లిమ్‌ని, 'నీ సంగతేమిటి? నీ అద్భుతం ఏమిటి? నీవెందుకు ముస్లిముగా ఉన్నావు? నీ అద్భుత మెక్కడ?" అని అడిగితే, అతను వెళ్ళి ఇంటిలో నుండి ఖుర్‌ఆన్‌ను తీసుకువస్తాడు. ఇది ఒకప్పటి అద్భుతమే కాదు, ఇప్పుడూ అద్భుతమే! ఈ అద్భుతం సజీవంగా ఉంది. ఉంటుంది కూడా. ఇది ముస్లిమ్ యొక్క గీటురాయి.

అర్థం చేసుకునే జ్ఞానం కలవారు ఖుర్‌ఆన్ చెప్పిన విధంగా, సూచనలను పొందుతున్నారు. అయితే ముందుగా చెప్పుకున్నట్లు అవి అతని విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి అల్లాహ్ నుండి లభించిన అనుగ్రహంగా భావించాలి. ఆ సూచనలు మిగిలిన వారికి ఉపయోగపడవచ్చు లేదా ఉపయోగం లేదని కొందరికి అన్పించనూ వచ్చు.

సోదరులు తెలిపిన అద్భుత సూచనలను మేము ఖండించడం లేదు. కాని 'అల్లాహ్ ధర్మం వైపు ప్రజలను పిలవడానికి', ముహమ్మద్(స)వారు అద్భుతాల గురించి చెప్పి పిలవలేదు.

ఆయన(స) చేసిన అద్భుతాలు చాలానే ఉన్నాయి. కాని వాటిని ఉపయోగించలేదు. ఆ అద్భుతాలను చూసిన అనుచరులలో విశ్వాసం మరింత ధృడంగా మారింది. అందుకోసమే, దావాలో అద్భుతాలను ఉపయోగించ వద్దని మేము చెప్పడానికి కారణం. ఇవి విశ్వాసుల విశ్వాసానికి పోషకాలు కావచ్చని మా అభిప్రాయం.

ఏ ధర్మాన్ని కించపరిచే ఉద్దేశ్యం మాకు లేదు. అన్ని ధర్మాలను గౌరవిస్తున్నాం

# టెర్రరిజం

- క్రైస్తవ టెర్రరిజం ?
- సిఖ్ఖు టెర్రరిజం ?
- యూదు టెర్రరిజం ?
- కమ్యూనిస్ట్ టెర్రరిజం ?
- హిందూ టెర్రరిజం ?
- ఇస్లామిక్ టెర్రరిజం ?

తీవ్రవాదానికి, మత ధర్మానికి ఏ విధమైన సంబంధం లేదు. ✓

## టెర్రరిజం అనేది ముస్లిములకే స్వంతమన్నట్లు, మీడియా ఎందుకు ముస్లిములనే టార్గెట్‌గా పెట్టుకుంది?

తీవ్రవాదాన్ని 'ముస్లిము'లుగా మేము ఖండిస్తున్నాం. మానవులకు అపకారాన్ని తలపెట్టే ఏ పనినైనా మేం వ్యతిరేకిస్తాం. మానవులందరూ ఒకే జంట యొక్క వారసులని, ఖుర్'ఆన్ ద్వారా తెలుసుకుని ప్రపంచ ప్రజలందరినీ వారు హిందువులైనా, క్రైస్తవులైన లేక మరే ధర్మానికి చెందిన వారైనా సరే, వారిని మా సోదరులుగానే భావిస్తున్నాం. మా సోదరులపై జరిగే ఎటువంటి హింసనైనా నిర్ద్వందంగా ఖండిస్తున్నాం. కాని మీడియా వారి రెండు నాలుకల ధోరణిని వివరించాలనేది ఈ శీర్షిక యొక్క ప్రధానోద్దేశం కాబట్టి ఈ శీర్షికలో మీడియా భాషనే వాడుతున్నాం. మా భాష మాత్రం కాదు. వేరే ధర్మం వారి ఎవరికైనా బాధ కలిగితే, మీడియా వారి వలన ముస్లిములకు కూడా అంతే బాధ కలిగిందని అర్థం చేసుకుని, కొంత మంది ప్రోద్బలంతో మీ తోటి ముస్లిం సోదరులపై అనాగరికంగా వ్రాస్తున్న మీడియా వ్రాతలను ఖండించమని కోరుతున్నాం.

**4**

### 20వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన తీవ్రవాద దాడులు
### (1950 నుండి 1959ల మధ్య కాలంలో జరిగిన దాడులు)

1. ఈ దశాబ్దం మరియు తరువాతి దశాబ్దంలో Ku Klux Klan తిరిగి ఏర్పడింది. వారి వ్యూహాలలో కొన్ని - ఉరితీయడాలు, శిలువను కాల్చడాలు మరియు దౌర్జన్యంగా హత్యలు గావించడం (అమెరికా)
2. నవంబర్ 1, 1950 : అమెరికా అధ్యక్షుడిని హత్య గావించాలని Puerto Ricon జాతీయులు పన్నిన పథకం ఫెయిలయ్యింది.
3. పాకిస్తాన్ ప్రధానమంత్రి 'లియాఖత్ అలీఖాన్' రావల్పిండిలోని మున్సిపల్ పార్క్ వద్ద ముస్లిమ్ సిటీ లీగ్ పబ్లిక్ మీటింగ్‌లో హత్యగావించబడ్డాడు. అతని ఎదపై 2 సార్లు సాద్ అక్బర్ బబ్రక్ అనే వ్యక్తి కాల్పులు జరిపాడు. ఇతడు జద్రాన్‌లోని పచాఖాన్ జద్రాన్ తెగకి చెందిన ఆఫ్ఘనిస్తాన్ జాతీయుడు.
4. అమెరికా శాసనసభా భవనం వద్ద జరిగిన కాల్పుల సంఘటన : Puerto Ricon జాతీయులు, 5గురు అమెరికన్ కాంగ్రెస్‌మెన్‌ని గాయపరిచారు.
5. ఎయిర్ ఇండియా విమానం - 'కాశ్మీర్ ప్రిన్సెస్' ఇండోనేశియా, నాతునా ద్వీపాలదగ్గర సముద్రంలో కూలిపోయింది. ఆ దుర్ఘటనలో 16మంది మరణించారు. ఇండోనేశియాలోని Bandung ప్రాంతంలో జరిగే సమావేశానికి అధికారిక ప్రతినిధి వర్గాన్ని తీసుకువెళ్ళడానికి, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ప్రభుత్వం, ఈ విమానాన్ని అద్దెకు తీసుకుంది. ఈ ఘటనకు కారకులైన వారిలో చైనీస్ నేషనలిస్ట్ పార్టీకి చెందిన Kuomintang సీక్రెట్ ఏజెంట్ కూడా ఉన్నట్లు అనుమానించారు. ప్రయాణంలో హాంకాంగ్ దగ్గర ఇతడు విమానంలో బాంబును అమర్చాడు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ప్రధానమంత్రి Zhou Enlai ని చంపడానికి ఈ బాంబింగ్ జరిగింది.
6. మిస్సిస్సిపి (అమెరికా)లో Emmette Louis Till ఉరితీత.
7. Phillippeville పట్టణంలో పౌరులను సామూహికంగా వధించారు. దీనికి కారకులు అల్జీరియా FLN సభ్యులు.
8. Algiers లోని ఎయిర్ ఫ్రాన్స్ ఆఫీస్ వద్ద మరి ఇతరచోట్ల FLN బాంబుదాడులను చేసింది.
9. జార్జియాలోని అట్లాంటా (అమెరికా) హెబ్రూ Benevolen Congregation దేవాలయంపై బాంబుదాడి జరిగింది. కారకులు ఇద్దరు శ్వేత వేర్పాటువాదులు (White Separatists).

***Source :** Internet [http://en.wikipedia.org/wiki/List_of_terrorist_incidents]*

**ఖుర్'ఆన్ గ్రంథ అవతరణ మొదలైన తరువాత 1380 సం॥ల వరకూ 'ఇస్లామిక్' తీవ్రవాదం అనే పదం ఎక్కడా ఉపయోగించలేదు. గత 20 సంవత్సరాలుగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారు. 'ఇస్లాం'కి తీవ్రవాదానికి అసలు సంబంధమే లేదని వివేకం గలవరికి సులభంగా అర్థమౌతుంది.**

### ఒకరు తప్పు చేస్తే వేరొకరికి శిక్ష వేయవచ్చా? లేక అవమానించవచ్చా?

ఎవరైనా నేరం చేస్తే, అతనికి బాగా దగ్గరి వారైన అతని కుటుంబ సభ్యులకు శిక్షవేసే అధికారం ఎవరికీ లేదు. కోర్టు మాత్రమే కాకుండా, సభ్య సమాజం కూడా నిందితుని కుటుంబ సభ్యులను తప్పుపట్టదు.

## దాడి చేసినవాడి రక్తసంబంధీకులకే ఆ దాడితో సంబంధం లేనప్పుడు, దాడిచేసిన వాడెవడో కూడా తెలియకపోయినా ఎక్కడో దూరంగా బ్రతుకుతున్న అదే మతధర్మం వారిని అనుమానించడం న్యాయమా?

## ఇలా చేయడం సంస్కారమనిపించుకుంటుందా?

**దేశాభిమానం :** లౌకిక రాజ్యంలో ప్రతీ మతధర్మం వారికి సమాన స్వేచ్ఛ ఉంది. వారి స్వేచ్ఛకు ఆటంకం కలిగించడం అంటే రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లే! ఓ గీతాన్ని పాడలేదని ముస్లిములు రాజ్యాంగ ఉల్లంఘన చేస్తున్నారంటూ, ముస్లిముల స్వేచ్ఛకు భంగం కల్గించేవారే వాస్తవానికి రాజ్యాంగాన్ని ఉల్లంఘించేవారు.

తమ గుర్తింపు కోసం కొందరు ప్రకటనలు చేస్తుంటారు. వాటికి పెద్ద ప్రాముఖ్యత లేకపోయినా సరే, 'మీడియా' వాటిని సంచలన వార్తగా మలచుకోవడానికి దొరికిన ఏ చిన్న అవకాశాన్ని వదులుకోదు. జాతీయగీతం పాడితేనే దేశాభిమాని, లేకపోతే దేశద్రోహి అంటూ మరి కొందరు ఉన్మాదంతో ఊగిపోతారు. ఆ ఉన్మాదం కోసమే మీడియా ఎదురుచూస్తూ ఉంటుంది.

పబ్లిక్‌లో ఏది ప్రకటించాలో, ఏది ప్రకటించకూడదో కొందరికి తెలియదు. వాటికోసం అనవసర చర్చలు. ముస్లిములను ప్రశాంతంగా ఉండనివ్వరా? ఇస్లాం ధర్మం గురించి తెలిసినవారు విగ్రహారాధన చేయరు. అందుకొరకు ప్రత్యేకంగా ఫత్వాలు జారీ చేయనవసరం లేదు. 'టెర్రరిజం' పేరుతో ఇస్లాం ధర్మాన్ని అవమానించినప్పుడు, మన ఆవేదనను పబ్లిక్‌గా ప్రకటించవచ్చు. మిగిలిన విషయాలను సర్క్యులర్ రూపంలో మస్‌జిద్‌లకి పంపిస్తే సరిపోతుంది కదా!

సానియా మీర్జా డ్రెస్ కోడ్‌ను విమర్శిస్తారు. ఎంతమంది సినిమా హీరోయిన్లు ముస్లిమ్ అనే పేరుతో ఎంత అశ్లీలమైన బట్టలు వేసుకుంటున్నారో వీరికి తెలియదా? ముస్లిమ్‌లు ఇలాగే డ్రెస్ చేసుకోవాలని గాని సానియా మీర్జా అని ఉంటే వీరు విమర్శించవచ్చు.

ఇస్లాం ధర్మం గురించి తెలిసినవాడు, ఖుర్ఆన్ మరియు సున్నత్‌ల ప్రకారం జీవిస్తాడు. అతనికి వచ్చే సందేహాలను అవి తీర్చగలవు. రోజుకి 5 సార్లు నమాజ్ చేయాలి. ముస్లిమ్‌లందరూ చేస్తున్నారా? వీళ్ళు ఆ విషయంలో ఫత్వా జారీ చేస్తారా? ఫత్వా జారీ చేయవలసిన అవసరం ఎప్పుడొస్తుంది. జాతీయగీతం పాడకూడదని ఫత్వా ఇచ్చారు. మరి అశ్లీల సాహిత్యంతో కూడిన సినిమా పాటల సంగతి మరచిపోయారా? అవి వినవచ్చా? పాడవచ్చా?

ఇస్లాం ధర్మంపై అవగాహన కల్పిస్తే చాలు. ఏమి చేయాలో, ఏమి చేయకూడదో వారికే తెలుస్తుంది. ఇదంతా పబ్లిసిటీ స్టంట్.

ఇస్లాం అంటే కనీస అవగాహన లేకుండా, ముస్లిముల క్షేమం కోసం, వారి సంక్షేమం కోసం ఉద్యమాలు చేస్తున్నామంటూ ప్రకటిస్తూ పబ్లిక్‌లో పరపతి, ఓ గుర్తింపు కోసం కొందరు ప్రయత్నిస్తుంటే, ఫత్వాల ద్వారా ముస్లిములకు మేలు చేసేస్తున్నట్లు కొందరు అతి చేస్తున్నారు.

ఒకరి ఉనికి గురించి తెలియపరచు కోవడానికి, ఇచ్చే ప్రకటనలు వ్యక్తిగతంగా ఇచ్చుకోవాలి. వాటికి 'ఇస్లాం', 'ముస్లిమ్' పదాలను మాత్రం తగిలించవద్దని మా మనవి.

### ఓ గీతం పాడకపోతే దేశాభిమానం లేకుండా దేశద్రోహం చేసినట్లా? లేక చట్టాన్ని ఉల్లంఘించినట్లా?

ఓ నాలుగు బాంబులను విసిరేసి పదిమందిని చంపితేనే దేశద్రోహం అని లేకపోతే కాదు అనుకోవడం సరికాదు. నకిలీ మందులను తయారుచేసి, ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేయడం దేశద్రోహం కాదా? నకిలీ స్టాంపులు, కుంభకోణాలు ఇవన్నీ మోసాలు కాదా? ఈ దేశంలో 2 ఎకరాలు మాత్రమే భూమి ఉన్నవాడు కూడా వేలకోట్లను సంపాదించ గలుగు తున్నాడు. ఎలా? దేశాన్ని మోసం చేసి!

మరి వీరందరూ కూడా జాతీయ గీతాన్ని పాడతారు కాబట్టి వీరంతా దేశాభిమానులేనా? వీరంతా చట్టాన్ని ఉల్లంఘించినవారు కాదా?

మనదేశ గవర్నమెంట్‌కి కట్టవలసిన ఇన్‌కమ్‌టాక్స్‌ను ఎగ్గొట్టడం మోసమే! లంచాలు తీసుకుంటూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని తగ్గించడం, ప్రభుత్వాన్ని మోసం చేయడమే! ధనవంతులు పేదవారిగా సర్టిఫై చేయించుకోవడమూ మోసమే!

అనుక్షణం సమాజంలో ఎన్నో మోసాలు జరుగుతున్నాయి. ఈ దేశాభివృద్ధికి అడ్డుపడుతున్నాయి. హర్షద్ మెహతాలాంటి వారెందరో ఉన్నారీ దేశంలో. దేశాన్ని అవినీతిమయం చేసేవారు దేశభక్తులుగా చలామణి అవుతున్నారు.

దేశం మీద అభిమానమున్నవాడు ఎట్టి పరిస్థితులలోనూ దేశాన్ని మోసం చేయడు. ఈ మోసాన్ని చేసే వాళ్ళలో అన్ని మతధర్మాలకు చెందిన కుటుంబాలలో పుట్టిన వాళ్ళున్నారు.

ఆగష్టు 15వ తేదీన (లేదా) జనవరి 26వ తేదీన ఓ గీతాన్ని పాడితే ఓ మోసగాడు దేశాభిమాని అయిపోతాడా? ఆ గీతాన్ని పాడకపోయి నంత మాత్రాన నిజమైన దేశాభిమాని కూడా 'దేశద్రోహి' అయిపోతాడా? అతనికి దేశం మీద అభిమానం లేనట్లా?

మనం మన తల్లితండ్రులను ప్రేమిస్తాం. అందుకని వారంటే మనకు ఎంతో ప్రేమ అని చెబుతూ, సినిమాలో చూపించినట్లు ఓ పాట పాడి వారికి వినిపిస్తే సరిపోతుందా? వారిని ప్రేమగా చూసుకోవాలి. అలాగే దేశాన్ని కూడా ఎంతగానో ప్రేమించాలి. పాటలు పాడటం దేశాభిమానానికి కొలమానం కాదు.

ఈ దేశం మీద అభిమానమున్న ప్రతీవాడు, ప్రభుత్వాన్ని మోసం చేయకూడదు. మన దేశాభివృద్ధికి పాటుపడాలి. భారతదేశంలో ఏ ఒక్కడైనా ద్రోహానికి పాల్పడితే, వాడు భారతీయులందరికీ ద్రోహం చేసినట్లే. అంతేగాని ఓ మతధర్మం వారిని దోషిగా నిలబెట్టడం అనైతికం.

జాతీయగీతాన్ని పాడకపోవడాన్ని విమర్శించిన ఓ ప్రముఖ రాజకీయ పార్టీ, జాతీయ భాషయైన హిందీని ముంబయిలో అవమానిస్తే ఏం చేయగలిగారు?

సమస్త మానవులకి మూలం ఒకే జంట అని ఖుర్ఆన్ స్పష్టం చేసింది. కాబట్టి మానవులందరూ ఒకరికొకరు బంధువులే! ఒకే జంటనుండి మానవులు ఉద్భవించారు.

అబ్దుల్ కలామ్ మరియు ఎందరో ముస్లిమ్ శాస్త్రవేత్తలు, నిపుణులు, ఇతర ఉద్యోగాలు చేసేవారు ఈ దేశం మీద అభిమానంతో దేశసేవ చేస్తూనే ఉన్నారు.

'అబ్దుల్ కలామ్' లాంటి వారిని చూసి ముస్లిమ్‌లంతా ఆయన వలే విద్యావంతులు అని అనగలరా? నిస్సందేహంగా అలా అనరు. 'బిన్‌లాడెన్' విషయానికొస్తే మాత్రం ముస్లిమ్‌లందరూ బిన్‌లాడెన్ లాంటి వారేనని అనగలుగుతారు. ఈ రెండు నాలుకల ధోరణి తప్పు అని ఎప్పుడు తెలుసుకుంటారో! ముస్లిమ్ అంటే బిన్‌లాడెన్ కాదు. ఇస్లాం అంటే పాకిస్తాన్ కాదు. ఇస్లాం అంటే బంగ్లాదేశ్ కాదు. అది సర్వమానవాళికి అందిన దైవ ధర్మం. కాబట్టి ఇస్లాం ధర్మాన్ని అనుసరిచే ముస్లిముల యొక్క దేశాభిమానాన్ని శంకించడం అనైతికం.

సత్యాన్ని తెలుసుకుని సమైక్యంగా ఉంటే, విద్రోహక శక్తులనుండి మనదేశాన్ని కాపాడుకోవచ్చు. 'మేము దేశాభిమానులం' అని చెప్పుకోవలసిన దౌర్భాగ్యం ముస్లిములకు లేదు. **ముస్లిములు ఎక్కడున్నా దేశాభిమానులే!**

అమెరికా వాని రాక్షస నీతి అందరికీ తెలుసు. అందరినీ మోసం చేయడం అమెరికాకు అలవాటు. ప్రతీసారి మోసపోవడం ప్రపంచ ప్రజలకు అలవాటు. నవంబర్ నెలలో అమెరికన్ల నుండి వింత వింత ప్రకటనలు వచ్చాయి. 'బిన్‌లాడెన్'ను అమెరికా సైన్యం చుట్టుముట్టిందట. కాని అతనిని చంపకుండా వెనక్కి వచ్చేశారట. ఎందుకు వెనక్కి వచ్చేశారు? అతన్ని చంపాలనే కదా, ఆఫ్ఘనిస్తాన్‌ని బాంబింగ్ చేసి నాశనం చేశారు.

పాకిస్తాన్‌లో ఉన్నాడని ఒకరోజు, ఇప్పుడెక్కడున్నాడో తెలియదని ఆ తరువాతి రోజు ప్రకటించారు. ప్రపంచ ప్రజలను వెర్రివాళ్ళుగా భావించి, వారు ప్రకటనలిస్తుంటే, ప్రపంచ మేధావులు ఏమి చేస్తున్నారు? తీవ్రవాదం పేరుతో ప్రపంచంలో తాము కోరుకున్న దేశాలను అమెరికా నాశనం చేస్తుంటే, ఆ దేశానికి చెందిన అధ్యక్షుడికి 'శాంతి బహుమతి'తో సత్కరిస్తున్నారు. మరి ఆ శాంతిదూత అశాంతిని పారద్రోలడానికి యుద్ధాలు తప్పనిసరి అంటున్నారు.

బిన్ లాడెన్ బ్రతికి ఉన్నాడా? మరణించాడా? ఎవరికీ తెలియదు. కాని అమెరికా ఏ దేశంపై దాడి చేయాలనుకుంటే మాత్రం ఆ దేశంలో అతను ఉన్నట్లే. అసలు బిన్ లాడెన్ ఎటువంటివాడు, అతని ఎన్ని దాడులు చేశాడు, ఎందుకు చేస్తున్నాడు మొదలైన విషయాల గురించి ఎవరికీ స్పష్టంగా తెలియదు. మీడియా కూడా ఆ వాస్తవాలను తెలియజేయదు. అమెరికా వాడు ఏది చెబితే, అదే మీడియాలో వస్తుంది.

తీవ్రవాదం అంటే బిన్‌లాడెన్ కాదని, సెప్టెంబర్ 11 కాదని, అమెరికాలో జరిగిన తీవ్రవాద దాడులు కోకొల్లలని, సెప్టెంబర్ 11 కంటే ఘోరమైన దాడులు అమెరికాలో ఎన్ని జరిగినా సరే, వాటి గురించి అస్సలు ఎవరూ మాట్లాడరు. ఇదంతా మత విద్వేషంతో కూడుకున్నది. 'పెట్రోలియం'పై పడిన అమెరికా డేగకన్ను. ఏదో ఒక వంకతో దేశాలను ఆక్రమించడం, కొల్లగొట్టడం పాశ్చాత్యులకు వెన్నతో పెట్టిన విద్య. నాడు వ్యాపారం వంకతో ఇండియాను వశపరచు కోవడం, నేడు విధ్వంసకర ఆయుధాలున్నాయంటూ ఇరాఖ్‌పై దాడిచేసి, అక్కడ తిష్ఠ వేశారు. వీరి నీచమైన నైజంలో మార్పు రాలేదని స్పష్టమౌతుంది. రాక్షసత్వం పాశ్చాత్యుల నైజం. కాని దానిని 'శాంతి' ధర్మానికి ఆపాదించారు.

ఓ టాక్సీ డ్రైవర్ మాటలను నమ్మి ఇరాఖ్‌పై యుద్ధం చేశారట. 13 లక్షల మందికి పైగా ఇరాఖీయుల మరణానికి కారకులు వీరు.

ప్రపంచంలో ఉగ్రవాదాన్ని పోషించేది అమెరికా. దాని వలన నష్టపోయేది వేరే ప్రాంతం వారు. ప్రపంచాన్ని కలుషితం చేసేది వారు. కాని బాధలకు గురయ్యేవారు వేరొకరు.

సెప్టెంబర్ 11, 2001న అమెరికాలో జరిగిన దాడిని తీవ్రవాదులు చేయలేదని, అది అమెరికా కుట్రేనని ఎందరో అమెరికన్ మేధావులు సాక్ష్యాలతో నివేదికలను తయారుచేశారు. ఆలోచించే పాఠకుల కోసం ఆ వివరాలను తెలుగులో ఇన్షాఅల్లాహ్ అందించాలని అనుకుంటున్నాం.

## ముస్లిమ్ ఎడ్వకేట్ సోదరులకు ప్రత్యేక విజ్ఞప్తి

నవంబర్ 19, సాయంత్రం 7.30 నుండి 8.00 వరకూ సాక్షి టివి ఛానల్‌లో ఓ చర్చా కార్యక్రమం జరిగింది. ఒకాయన సినిమా పాటలలో ఉంటున్న బూతు సాహిత్యాన్ని తొలగించాలని, కోర్టులో పిటిషన్ వేసినట్లు ప్రకటించారు. మీ ఒక్కరి వలన ఇది సాధ్యమా? అని అడిగితే, ఎంత పెద్ద ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని సమాధానమిచ్చారు. తన వంతు కృషి తను చేస్తానని చెప్పడాన్ని స్వాగతిస్తున్నాము.

ప్రపంచ ముస్లిమ్ జనాభాలో కనీసం 0.1 శాతం కూడా టెర్రరిస్టులు కానప్పుడు, 'ఇస్లాం తీవ్రవాదం' అంటూ, ఇస్లాం ధర్మాన్ని మీడియాలో అవహేళన చేస్తుంటే, ఇటువంటివి మీడియా నుండి నిషేధించాలని, తీవ్రవాదానికి 'ఇస్లాం (శాంతి)' పదాన్ని తగిలించకుండా మీరు ఎందుకు ఒక అడుగు ముందుకు వేయకూడదు?

ప్రజాస్వామ్యంలో న్యాయం కోసం శాంతియుతంగా ప్రయత్నించడం లో తప్పుగాని, హానిగాని, మరే ఇతర నష్టం గాని లేదు కదా!

ఈ మధ్యనే పార్లమెంట్‌లో గౌరవ మంత్రివర్యులు 'చిదంబరం'గారు 'హిందూ తీవ్రవాదం' అని అనగానే, ఒక రాజకీయ పార్టీ ప్రతిఘటించింది. తీవ్రవాదానికి ఒక మత ధర్మాన్ని తగిలించడాన్ని మేము కూడా వ్యతిరేకిస్తాం.

ఎంతోమంది ముస్లిమ్ ఎడ్వకేట్‌లు, ముస్లిమ్ M.L.A. లు, ముస్లిమ్ M.P. లు ఉన్నారీ దేశంలో. కనీసం ఒక్కరైనా ముందడుగు వేసి, మీడియా నుండి ఈ పదాన్ని తొలగించడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాము.

ఎక్కడైనా తీవ్రవాద దాడులు జరిగితే, ఆ సంస్థల పేర్లకు ఆల్ఫా, బీటా, గామా లాంటి బీజాక్షరాలని ఉపయోగిస్తారు. కాని ముస్లిములను అవహేళన చేయడానికి, వారిని ఆవేదనకి గురిచేయడానికి మాత్రం తీవ్రవాదం పేరుకు 'ఇస్లాం'ను తగిలిస్తున్నారు.

**ప్రపంచంలోని మేధావులు, ఇప్పటికైనా అర్థం చేసుకుని ఇస్లాం ధర్మంపై జరుగుతున్న చెడుప్రచారాన్ని నమ్మకుండా, మీ తోటి ముస్లిం సోదరులను అర్థం చేసుకోండి.**

- డా. నాగిరెడ్డి శ్రీనివాసరావు

## బాలబాలికలకు ప్రత్యేకం

ప్రతీ స్త్రీ లేదా పురుషునికి తొలి బడి అమ్మ ఒడి. గొప్ప గొప్ప జ్ఞానులు, మేధావుల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంటుంది. తొలి గురువులు తల్లిదండ్రులే. ఆ తరువాతనే, పాఠశాలలో చేరిన దగ్గరనుండి, మిగిలిన గురువులు పరిచయమౌతారు. వీరందరినీ మీరు గౌరవించాలి. అయితే వీరందరికీ జ్ఞానాన్ని ఇచ్చిన సృష్టికర్త విశ్వమంతటికీ గురువు - ఆయనే 'అల్లాహ్'. ఏ గురువు చెప్పినా అర్థం కాకపోయినా లేక మరేదైనా చెప్పుకోలేని సమస్య మీకొస్తే డైరెక్టుగా అల్లాహ్‌నే అడగండి. ఆయన వింటాడు. మీకు జవాబు కూడా వస్తుంది.

అయితే ఇక్కడ ఓ ముఖ్యవిషయాన్ని మీకు ఓ ఉదాహరణ ద్వారా చెబుతాను. సెల్‌ఫోన్‌లో మాట్లాడేటప్పుడు, మీ వైపు సిగ్నల్ సరిగ్గా లేకుంటే, అవతలి వ్యక్తి మాటలు మీ సెల్‌కు చేరవు కదా! అలాగే 'అల్లాహ్' ఇచ్చిన సమాధానం మీకు అర్థమవ్వాలంటే, మీ సిగ్నల్ బలంగా ఉండాలి. సెల్‌ఫోన్ సిగ్నల్ కాదు. అల్లాహ్‌పై మీ మనస్సులో ఉన్న విశ్వాసం చాలా బలంగా ఉండాలి. ఖుర్'ఆన్‌ను, ముహమ్మద్(స) వారి బోధనలను (హదీసులను) అర్థం చేసుకుని, వాటి ప్రకారం మీరు ఆచరిస్తే, క్లాసులో మీరే టాప్ రేంకర్స్. విజయులు మీరే. అలా కాకపోతే అడగండి!

**4**

### ఖుర్'ఆన్

మనుష్యులందరి కోసం 'అల్లాహ్' పంపిన దివ్య గ్రంథమే 'ఖుర్'ఆన్'. ప్రతీ విషయంపై చాలా ఖచ్చితమైన వివరాలను ఖుర్'ఆన్ మనకు అందిస్తుంది. అది ఖచ్చితంగా అందించడానికి గల కారణం ఏమిటంటే, ఈ గ్రంథం (పుస్తకం)లోని ప్రతీ ఆయత్(వాక్యం)కూడా సర్వశక్తిమంతుడైన 'అల్లాహ్' యొక్క ప్రసంగమే! (speech)

ఖుర్'ఆన్ గ్రంథంలోని 6,236 వాక్యాలు (sentences) ఒకేసారి అందలేదు. అవి అన్నీ దాదాపు 23 సంవత్సరాల కాలంలో కొద్ది కొద్దిగా మన ప్రియప్రవక్తగారైన ముహమ్మద్(స)వారికి దైవదూత జిబ్రీల్ ద్వారా అందాయి. అయితే ఇప్పుడు మన కాలంలో ఉన్నటువంటి సైన్స్ అండ్ టెక్నాలజీ, ఖుర్'ఆన్ అవతరణ జరుగుతున్న కాలంలో లేదు.

కాబట్టి ఈ మధ్యకాలం వరకూ, ఖుర్'ఆన్‌లో చెప్పబడిన వివరాలపై పరిశోధన చేయలేదని చెప్పవచ్చు. కాని నేడు సైన్స్ అండ్ టెక్నాలజీలో చాలా అభివృద్ధి జరిగింది. సైన్స్‌లో జరిగిన అభివృద్ధి ఖుర్'ఆన్ ఇచ్చే వివరాలతో ఏకీభవిస్తుంది.

ఉదాహరణకు, ఆకాశాలు మరియు భూమి (అంటే మొత్తం యూనివర్స్ - విశ్వం) అన్నీ కూడా ప్రారంభంలో కలిసి ఉండేవని, కాని వాటిని తరువాత అల్లాహ్ విడదీశారని ఖుర్'ఆన్ మనకు వివరిస్తుంది.

ఖుర్'ఆన్ గ్రంథంలో ఈ శాస్త్రీయ సత్యం (scientific fact) ఇలా వివరించబడింది :

**"ఏమీ? ఈ సత్య తిరస్కారులకు తెలియదా? వాస్తవానికి భూమ్యాకాశాలు (ఒకే ఒక్క భౌతికాంశంగా) కలుసుకుని ఉండేవనీ, అయితే! మేమే వాటిని వేరుచేశామనీ?"** (ఖుర్'ఆన్ 21:30)

"Do those who are disbelievers not see that the heavens and the earth were sewn together and then we unstitched them" (Surat Al-Anbiya: 30)

మనం ఈ వాక్యాన్ని పరిశీలిద్దాం:

పైన చెప్పిన వాక్యంలో heavens అంటే పైన ఉండే ఆకాశాలన్నీ - అంటే బాహ్యంగా ఉండే అంతరిక్షం (outer space).

ప్రారంభంలో విశ్వంలో ఉండే ప్రతీది కలిసి ఉండేదని 'The heavens and the earth were sewn together' స్టేట్ మెంట్ తెలియజేస్తుంది. చివరిగా, 'we unstitched them' అంటే విశ్వం ప్రేలుడు వలన ముక్కలుగా బ్రద్దలైందని స్పష్టం అవుతుంది. ఇక్కడ 'we' (మేము) అనేది బహువచన పదం కాదు. Royal Plural. ఏకవచన పదమే! 'We' అనే పదం అల్లాహ్ కొరకు ఉద్దేశించి చెప్పబడింది.

ఈ ఉదాహరణను బట్టి ఖుర్'ఆన్ ఇచ్చే సందేశం ఎప్పుడూ చాలా ఖచ్చితంగానే ఉంటుందని తెలుస్తుంది. ఈ విశ్వాన్ని సృష్టించినది 'అల్లాహ్'యే కనుక, ఆయనకే కదా తెలుస్తుంది విశ్వం ఎలా ఉంటుందో!

అల్లాహ్ యొక్క అనంతమైన శక్తికి, జ్ఞానానికి సజీవ సాక్ష్యం వంటి ఈ విశ్వం ఎలా ఉంటుందీ. దాని యొక్క అద్భుతాలను వచ్చే నెల నుండి క్రమం తప్పకుండా తెలుసుకుందాం. అంతవరకూ శలవా మరి!

**(హరున్-యహ్యా వారికి కృతజ్ఞతలతో)**

(ఇంకా ఉంది)

| మీకు స్కూలులో ఇలా నేర్పి ఉంటారు | కాని మీరు తెలుసుకోవల్సిన అసలు నిజం ఏమిటంటే .. |
|---|---|
| 1. రసాయన శాస్త్రాన్ని (కెమిస్ట్రీ) 17వ శతాబ్దంలో ఆవిర్భవింప జేసినవారు రాబర్ట్ బోయ్‌ల్. | 1. అర్రజీ, అల్-జరీర్, అల్-బిరూని, అల్-కిందీ మొదలైన ముస్లిమ్ రసాయన శాస్త్రజ్ఞులు కెమిస్ట్రీలో శాస్త్రీయ ప్రయోగాలను బోయ్‌ల్ కంటే 700 సం॥ల ముందే నిర్వహించారు. ఈ సైన్స్‌లో ప్రయోగ విధానాన్ని ముస్లిములే పరిచయం చేసారని Durant వ్రాశారు. ముస్లిమ్‌లను కెమిస్ట్రీ వ్యవస్థాపకులుగా హంబోల్ట్ పరిగణించారు. |

*Robert Boyle, in the 17th century, originated the science of chemistry.*

*A variety of muslim chemists, including Ar-Razi, Al-Jabr, Al-Biruni and Al-Kindi, performed scientific experiments in chemistry some 700 years prior to Boyle. Durant writes that the muslims introduced the experimental method to this science. Humboldt regards the muslims as the founders of chemistry.*

2. 17వ శతాబ్దపు గెలిలియో ప్రపంచపు గొప్ప ప్రయోగశాలి.

2. నిజానికి ప్రపంచపు తొలి గొప్ప ప్రయోగాలు చేసిన వ్యక్తి అల్-బిరూని (11వ శతాబ్దం). ఆయన చేసిన ఖచ్చితమైన ప్రయోగాల గురించి ఆయన వ్రాసిన 200 పైగా పుస్తకాలు తెలియజేస్తాయి. ఆయన వ్రాసిన శాస్త్రీయ విజ్ఞాన సాహిత్యం దాదాపు 13000 పేజీలు. గెలిలియోనే కాకుండా, గెలిలియో మరియు న్యూటన్‌ల వర్క్‌లను కలిపినా కూడా, వారి కంటే అల్-బిరూని శాస్త్రీయ విజ్ఞాన సాహిత్యమే ఎక్కువ.

*Galileo (17th century) was the world's great experimenter.*

*Al-Biruni (d.1050) was the world's first great experimenter. He wrote over 200 books, many of which discuss his precise experiments. His literary output in the sciences amounts to some 13,000 pages, for exceeding that written by Galileo or, for that matter, Galileo and Newton combined.*

3. 19వ శతాబ్దానికి చెందిన పాల్ ఎర్హ్‌లిచ్ మైక్రోబ్‌లను చంపడానికి ప్రత్యేకమైన మందులను ఉపయోగించి చంపే 'డ్రగ్ కెమోథెరపీ'ని ఆరంభించినవాడు.

3. వివిధ రకాల ప్రత్యేకమైన పదార్థాలను మైక్రోబ్‌లను చంపడానికి ముస్లిమ్ ఫిజీషియన్లు ఉపయోగించేవారు. వారు *scabies mite*ని చంపడానికి సల్ఫర్‌ను ఉపయోగించేవారు. మెర్క్యురీ (పాదరసం) సమ్మిళితాలను *topical anticeptics* గా 10వ శతాబ్దంలో అర్రజీ ఉపయోగించారు.

*Paul Ehrlich (19th century) is the originator of drug chemotherapy, that is the use of specific drugs to kill microbes.*

*Muslim physicians used a variety of specific substances to destroy microbes. They applied sulfur topically to kill the scabies mite. Ar-Razi (10th century) used mercurial compounds as topical antiseptics.*

---

## మీ చిన్నారులకి క్రింది దువా నేర్పించండి.

# رَبِّ زِدْنِيْ عِلْمًا

## రబ్బి జిద్‌నీ ఇల్మా

## O Allah! increase my knowledge

## ఓ అల్లాహ్! నా జ్ఞానాన్ని ఎక్కువ చెయ్యి

**జ్ఞానం ఎంత ఎక్కువయితే, మనిషి అంత ఎక్కువగా అల్లాహ్‌కు భయపడి, మంచి పనులు చేయడానికి అవకాశముంది. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి, ఈ సమాజానికి, ఈ దేశానికి మంచి పౌరులను అందించిన వారవుతారు.**

# ఖుర్'ఆన్‌ని అర్థం చేసుకుంటూ చదువుదాం

**"(ప్రవక్తా!) మేము ఎంతో శుభవంతమైన ఈ గ్రంథాన్ని నీ పై అవతరింపజేశాము, ప్రజలు దాని వాక్యాలను గురించి ఆలోచించాలనీ, బుద్ధిమంతులూ, ఆలోచనాపరులూ దానినుండి గుణపాఠం నేర్చుకోవాలనీని" (దివ్య ఖుర్'ఆన్ 38:29)**

**ముహమ్మద్ (స) ఇలా చెప్పారు: "మీలో శ్రేష్ఠులు ఎవరంటే ఖుర్'ఆన్‌ని నేర్చుకునేవారు మరియు నేర్పించేవారు" (బుఖారి)**

ఖుర్'ఆన్‌లో దాదాపుగా 77,800 పదాలున్నాయి. అందులో దాదాపు 83 శాతం అంటే 64,282 పదాలను తీసుకుంటే, అందులోని కొన్ని పదాలే మాటి మాటికి వస్తూ ఉంటాయి. కాబట్టి ఈ 83 శాతం పదాలను నేర్చుకోగలిగితే, మీరు చదువుతున్నప్పుడే దాని అర్థం కూడా మీ పఠనంతో పాటుగా అర్థమైపోతూ ఉంటుంది.

ఒక సంవత్సరంలో 83శాతం పదాలను నేర్చుకునే విధంగా ప్రతీ నెల కొన్ని పదాలను అందించాలని ఈ శీర్షిక ప్రారంభించాము. కాని పాఠకుల సౌలభ్యం కోసం ఈ శీర్షికను 30 నెలలకు మార్చడమైనది.

ఈ శీర్షికకు సంబంధించిన ఇతర ముఖ్య వివరాలను మొదటి సంచికలో వివరించాము.

ఇక్కడ ముఖ్యంగా మీరు గమనించవలసింది ఏమిటంటే, అరబీ పదాలకు సర్వసామాన్యంగా ఉండే అర్థాన్ని మాత్రమే ఇవ్వడం జరిగింది. వాస్తవానికి ఆ పదానికి ఇంకా ఎక్కువ అర్థాలు ఉండవచ్చు. సందర్భాన్ని బట్టి ఇతర అర్థాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. కాని అటువంటి పదాల సంఖ్య తక్కువే. పదాలను అక్షరాల క్రమంలో (alphabetical order) ఇవ్వడం వలన అర్థాలు వెతకడం సులభమౌతుంది.

**అరబీ పదాలకు సరిపోయే ఖచ్చితమైన ఉచ్చారణను తెలుగులో ఇవ్వడం చాలా కష్టం. అందుకని ఈ పదాలను ఉచ్చరించడం కోసం మేమిచ్చిన ఉచ్చారణను కాకుండా, మీ దగ్గరలోని హాఫిజ్, మౌలానాలను లేదా అరబీ చదువగలిగిన వారిని సంప్రదించమని మనవి చేసుకుంటున్నాం.**

## ఇతర విషయాలు

| | | | |
|---|---|---|---|
| (వస్తువుకు) **సంబంధించిన వ్యక్తి** | = | (జూ, జా, జీ) | ذُو ، ذا ، ذِي (పు) |
| (వస్తువుకు) **సంబంధించిన వ్యక్తి** | = | (జాత) | ذَات (స్త్రీ) |
| (వస్తువుకు) **సంబంధించిన వ్యక్తులు** | = | (ఊలూ, ఊలీ) | أُولُوا، أُولِي (పు, స్త్రీ) |
| **బంధువులు** | = | (అహ్‌ల) | أَهْل |
| **కుటుంబం, బంధువులు, ప్రజలు** | = | (ఆల) | آل |
| **వద్దు** (అని హెచ్చరికగా చెప్పడం) | = | (అలా) | أَلَا |
| **ఎంత మంచిదో** | = | (ని' మ) | نِعْمَ |
| **ఎంత చెడ్డదో** | = | (బి' స) | بِئْسَ |
| **ఎంత చెడ్డ పని** | = | (బి'సమా) | بِئْسَمَا |
| **ఇటువంటి**(పోలికను చెబుతూ) | = | (మిస్‌ల) | مِثْل |
| **ఉదాహరణ** | = | (మసల్) | مَثَل (أَمْثَال) pl |
| **వారినుండి, వారి కంటే** | = | (మిమ్మన్) | مِمَّنْ (مِنْ + مَنْ) |

## ఎప్పుడు?

| | | | |
|---|---|---|---|
| **ముందు** | = | (ఖబ్‌ల) | قَبْلَ |
| **తరువాత** | = | (బ' ద) | بَعْد |
| **అప్పుడు** | = | (హీన్) | حِين |
| **అప్పుడు** (for past) | = | (ఇజ్) | إِذْ |
| **అప్పుడు** (for future) | = | (ఇజా) | إِذَا |
| **తరువాత** | = | (సుమ్మ) | ثُمَّ |
| **అప్పుడు, ఆవిధంగా, కాబట్టి** | = | (ఫ) | فَ |
| **అలా కాదు** (ఒకరి మాటలను ఖండించే విషయంలో ఉపయోగపడుతుంది) | = | (బల్) | بَل |
| **దగ్గర, తో** | = | (ఇన్‌ద, లద, లమన్) | عِنْدَ، لَدَى، لَدُنْ |
| **లేదు కాని** | = | (ఇన్ ... ఇల్లా) | إِنْ . . . إِلَّا |
| **కాదు కాని** | = | (మా ... ఇల్లా) | مَا . . . إِلَّا |
| **అది కాదు** | = | (అల్లా) | أَلَّا (أَنْ + لَا) |

**కొంతమంది సోదరులు, తమకు అరబీ చదవడం రాదని, కాబట్టి అరబీ అక్షరాల దగ్గర నుండి మొదలు పెడితే వారికి ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఆసక్తి ఉన్నవారికి అరబీ చదవడం నేర్చుకోవడానికి 7 రోజులు చాలు. అరబీ మొదటి నుండి నేర్పడం ఈ శీర్షిక యొక్క ఉద్దేశ్యం కానప్పటికిని, సోదరుల కోరికను కొంతమేరైనా తీర్చాలనే సంకల్పంతో 2వ సంచికలో అరబీ అక్షరాలను, వాటి గుణింతాలను ఇచ్చాము.**

# గుడ్డి నమ్మకాలు

'బనీ ఇస్రాయీల్' జాతి 72 వర్గాలుగా విడిపోయారని, ముహమ్మద్(స) వారి ఉమ్మత్ 73 వర్గాలుగా విడిపోతుందని, అందులో ఒక వర్గమే స్వర్గాన్ని చేరుకుంటుందని తెలియజేసే హదీస్‌ను కొందరు అపార్థం చేసుకున్నారు.

ఇలా 73 వర్గాలుగా ఏ సమయంలో కానుందో ప్రవక్త(స)వారు చెప్పలేదు. అందుకని ప్రతీకాలంలోనూ 73 తెగలుంటాయని భావించడం సమంజసం కాదు. 73 అవుతాయి అన్నారు కదా అని, కొందరు మరో కొత్త వర్గాన్ని తయారు చేసుకుని మా వర్గమే స్వర్గానికి వెళుతుంది అని చెప్పుకుంటే, అది వారి అజ్ఞానానికి పరాకాష్ఠ. అసలు ప్రవక్త(స) చెప్పిన వర్గమంటే ఏమిటి?

వర్గమంటే ఈ ప్రపంచంలోనే వేరుగా ఓ ప్రత్యేక పేరుతో ఉన్నట్లా? లేక తీర్పుదినంనాడు అలాంటి వ్యక్తులందరూ వేర్వేరు వాటి నుండి ఎంచబడి ఒక వర్గంగా అక్కడ వేరుచేయబడతారా? లేక అల్లాహ్‌కి, ఆయన ప్రవక్త(స) వారికి సంపూర్ణ విధేయతను చూపించే వారందరూ ఓ వర్గంగా నిలబెట్ట బడతారా?

ఉదాహరణకు ఒక ఊరిలో మూడు స్కూళ్ళు ఉన్నాయి. ఒకటి మున్సిపల్ హైస్కూల్, రెండవది ఓ ప్రయివేట్ హైస్కూల్, మూడవది ఓ కార్పోరేట్ హైస్కూల్. ఈ 3 స్కూళ్ళలోనూ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ప్రతిపాదించిన సిలబస్‌ను, ఒకే పాఠ్య పుస్తకాల నుండి బోధించడం జరిగింది. 3 స్కూళ్ళలోనూ 10వ తరగతి పరీక్షలు నిర్వహించారు. ప్రశ్న పేపర్ కూడా మూడు స్కూళ్ళకి ఒక్కటే. ఈ మూడు స్కూళ్ళలోనుండి పాసయిన విద్యార్థులు, ఇంటర్‌లో జాయిన్ కావడానికి ఆ ఊరిలోనున్న ఓ జూనియర్ కాలేజీలో అప్లై చేశారు.

కాలేజీలో ఎవరికి సీటు వస్తుంది? వారి మార్కులను బట్టి కాలేజీలో సీటిస్తారా? లేక ఓ ప్రత్యేకమైన స్కూల్ వారికే, వారికి మార్కులు వచ్చినా, రాకపోయినా సరే ఇస్తారా? ఆలోచించండి.

అంతేకాకుండా, ఆ విద్యార్థులలోని ఏ విద్యార్థినయినా, నీవు ఏం చదువుతున్నావు, బాబూ! అని అడిగితే '10వ తరగతి' అని చెబుతాడు గాని, నేను 'మున్సిపల్ హైస్కూల్ 10వ తరగతి', లేదా 'ప్రైవేట్ స్కూల్ 10వ తరగతి' లేదా 'కార్పోరేట్ స్కూల్ 10వ తరగతి' అని చెబుతాడా?

ఒకే సిలబస్, ఒకే ప్రశ్నపేపర్, ఒకే పేరు - అది '10వ తరగతి విద్యార్థి'. అలాగే ప్రపంచ ముస్లిములందరికీ ఖుర్‌ఆన్ ఒకటే, ఏకైక ఆరాధ్యుడు ఒక్కడే (అల్లాహ్‌యే), దైవ సందేశహరులు-ముహమ్మద్(స)వారే. అలాగే వారి ఏకైక పేరు ఒకటే - 'ముస్లిం'.

ఓ వ్యక్తి ప్రసంగం (స్పీచ్) చాలా ఆకర్షణీయంగా, అనర్గళంగా సాగింది. ప్రజలు అతనిని అభిమానిస్తారు. అతని నియ్యత్ (సంకల్పం) మాత్రం ప్రజలకు తెలియదు. అందులో స్వార్థం ఉండవచ్చు లేదా నిస్వార్థం, నిజాయితీయే ఉండవచ్చు. ఈ వ్యక్తికంటే ఇంకా బాగా ఆకర్షణీయంగా చెప్పేవారిని మరింతగా అభిమానిస్తారు. ఈ వ్యక్తి నియ్యత్‌కూడా మనకు తెలియదు.

ముహమ్మద్(స)వారిని బహిరంగంగా వ్యతిరేకించి, అల్లాహ్‌ను, ఆయన గ్రంథాన్ని తిరస్కరించిన అవిశ్వాసులలోని ముగ్గురు, రాత్రిపూట ముహమ్మద్(స)వారు ఖుర్‌ఆన్‌ను పఠించేటప్పుడు, ఆ శ్రావ్యమైన, అతి మధురమైన ఖుర్‌ఆన్ పారాయణాన్ని చీకటిలో నక్కి నక్కి వినేవారు.

అవిశ్వాసులనే ఆకర్షించిన సుమధుర వాణి ఆ మహనీయునిది. సుగుణాలలో ఆయన(స)ను మించినవారు లేరు. కాబట్టి మన అభిమానానికి, ప్రేమకు పాత్రులవడంలో ఆయనను మించిన వక్తలు మరెవరున్నారు? ఆయననే మనమందరం అనుసరించాలి. అలా చేయమని అల్లాహ్ నుండి ఆదేశం కూడా వచ్చింది.

కొందరు వ్యక్తులు జ్ఞానం సంపాదించుకుని, చాలామంది అభిమానాన్ని పొంది, చివరిలో తామే ప్రవక్తలమని చెప్పుకోవడం, వారి అభిమానులు ఓ వర్గంగా మారడం జరుగుతూనే వస్తుంది.

ఇలా ఓ వ్యక్తిపై **గుడ్డి నమ్మకాన్ని** ఉంచుకుంటే, ఫలితంగా ఏర్పడేది - మరో వర్గం మరియు మరో పేరు. అందరూ ముహమ్మద్(స)వారి విధానాలను మాత్రమే అనుసరిస్తే ఒకే మార్గం, ఒకే పేరు.

ఖుర్‌ఆన్ చదివిన వారికి చాలా స్పష్టంగా ఓ విషయం తెలుస్తుంది. ఖుర్‌ఆన్‌లో చాలా చోట్ల మీరు ఆలోచన చెయ్యరా? అని మనల్ని ఆలోచించమని సూచనలు కనిపిస్తాయి. ఆలోచించి అర్థం చేసుకుంటే, ఆ విశ్వాస బలం చాలా గొప్పగా ఉంటుంది.

ఖుర్‌ఆన్ వాక్యాలను వివరించడానికి చాలామంది సోదరులు ఉదాహరణలతో వివరణలిస్తారు. అందులో ఎంతో సదుద్దేశ్యం ఉన్నప్పటికిని, మానవ సహజ దోషాలు ఒకొక్కసారి స్పష్టంగా కనిపిస్తాయి. ఆ దోషాలను గనుక మనం గుర్తిస్తే, వారికి చెప్పవలసిన బాధ్యత మనపై ఉంది. ఆ వ్యక్తిగనుక పబ్లిక్‌లో చెప్పిఉంటే, తన పొరపాటును తెలుసుకుని పబ్లిక్‌గా ఆయన ప్రకటన చేయవలసి ఉంటుంది.

చెప్పిన వ్యక్తి ఎన్నో సంవత్సరాల నుండి ప్రసంగాలిస్తూ అనుభవాన్ని సంపాదించినవాడు అని సందేహించాల్సిన అవసరం లేదు. అలా కాకుండా 'అతను గొప్పజ్ఞానం కలవాడు, నేనేమో చిన్నవాణ్ణి, అతను చెప్పినట్లే నేను చెప్పవలసి ఉంది' అని అనుకుంటే, ఆ క్షణం నుండే మన పతనం మొదలవుతుంది.

బహుభార్యాత్వం విషయంలో చాలామంది వక్తలుగాని, రైటర్స్‌గాని ఇచ్చిన వివరణలు చాలా వరకూ కనీసం వినడానికి కూడా బావుండవు. కొద్దిమంది అయితే కొంత సమాచారాన్ని, లెక్కలను ఇచ్చి వివరణనిచ్చారు. అయితే ఆ సమాచారం ఖచ్చితమైనదేనా? ఎక్కడి నుండి వాటిని గ్రహించారు? మొదలైన విషయాలు చాలా ముఖ్యం. వాటిని విన్నవారు ఆ లెక్కలను మరోసారి చెక్ చేసుకుని, పూర్తిగా నిర్ధారణ చేసుకున్న తరువాతనే అటువంటి విషయాలను తమ ప్రసంగాలలో ఉపయోగించుకోవాలి.

కేవలం ఒక ప్రముఖ వ్యక్తి చెప్పాడు కాబట్టి అది నిజమై ఉంటుందని **గుడ్డి నమ్మకం**తో ఉంటే, మనకు తెలియకుండానే 'ఇస్లాం' ధర్మానికి నష్టం కలిగించడానికి ప్రయత్నించిన వాళ్ళమవుతాం.

ముహమ్మద్(స)వారి తరువాత, ఖలీఫాల కాలంలో, సమావేశంలో కూర్చున్న వారిలో ఖలీఫా ఎవరో చెప్పేవరకూ, కొత్తవారికి ఆ వ్యక్తి ఎవరో అసలు తెలిసేది కాదు. విశాల భూభాగానికి నాయకుడైన వ్యక్తిని మించి ప్రముఖ వ్యక్తి ఎవరుంటారు? అలాంటి నాయకుడు కూడా దైవభీతి వలన

**(తరువాయి భాగం కోసం 25వ పేజీ చూడండి)**

# పాఠకుల అభిప్రాయాలు

ఓ రోజు ఉదయం **'జ్ఞానం-అజ్ఞానం'**, **'హదీస్‌లపై అపోహలు'** వంటి శీర్షికలను 'శాంతిబాట'లో ప్రచురించవలసిన అవసరముందో, లేదో ఓసారి పునరాలోచించుకోమని అనుభవజ్ఞులైన సోదరులు చెన్నయ్ నుండి సలహా ఇచ్చారు. ఈ పత్రిక ప్రారంభం నుండి 'శాంతిబాట' పత్రిక శ్రేయస్సు కోరుతూ, వారు తమ అమూల్యమైన సలహాలను అందిస్తూనే ఉన్నారు. అదేరోజు సాయంత్రం హైదరాబాద్ నుండి టీచర్ వృత్తిలో నున్న ఓ సోదరుడు 'జ్ఞానం-అజ్ఞానం' శీర్షిక నచ్చిందని చెప్పారు. ఫిరంగిపురం నుండి 'శాంతిబాట' శ్రేయోభిలాషియైన మరో సోదరుడు ముహమ్మద్(స)వారి బోధనలను మరింత మెరుగ్గా అందించాలని సలహాలనిచ్చారు.

ఈ సారి కూడా 'శాంతిబాట' పత్రిక అందరినీ ఆకట్టుకుంది అని పాఠకుల ఫోన్‌కాల్స్ ద్వారా తెలిసింది. ఇది అంతా అల్లాహ్ 'శాంతిబాట'పై చూపే కరుణవలననే సాధ్యమైంది అని మా ప్రగాఢ విశ్వాసం.

తొలి సంచికలలో 'శాంతిబాట' బ్యాక్‌గ్రౌండ్ గురించి అంచెలంచెలుగా చెప్పవలసిన బాధ్యత మాపై ఉంది. అప్పుడే మా పాఠకులకు మా గురించి ఒక అవగాహన ఏర్పడుతుందనేది మా వ్యక్తిగత అభిప్రాయం. అందులో భాగంగా, మా భద్రత కోసం, మాపై ఎటువంటి ముద్రగాని పడకుండా 3వ సంచికలో 'శాంతిబాట టీమ్'కి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని ఎవరెవరితో సంబంధం లేదో తెలియజేయడం జరిగింది. అలాగే 'శాంతిబాట టీమ్' పాలసీని కూడా వివరించడం జరిగింది. మా గురించి చెప్పుకున్న విషయాలను మరోలా అర్థం చేసుకొని ఒకరిద్దరు ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. **'గుమ్మడికాయ దొంగ అంటే భుజాలుతడుము కున్నాడట'** వెనుకటికి ఎవరో.

పత్రికలు సత్యాన్నే చెప్పాలి. అందులోనూ సత్యధర్మాన్ని అందించే పత్రిక మరియు 'అల్లాహ్'పై మాత్రమే భరోసా నుంచుకుని ప్రారంభించ బడిన 'శాంతిబాట' లాంటి పత్రికలో సత్యాలను ప్రచురించడంలో శాంతిబాట టీమ్, ఇన్షా అల్లాహ్, వెనుకంజవేయదని, శ్రేయోభిలాషులైన మా పాఠకుల కందరికీ తెలియజేసుకుంటున్నాము.

**అల్లాహ్‌కు, ఆయన ప్రవక్త ముహమ్మద్(స)వారికి విధేయత చూపుతూ, తదనుగుణంగా జీవితాన్ని గడిపే వారందరూ 'శాంతిబాట టీమ్' యొక్క సభ్యులే!**

మీ సలహాలను, సద్విమర్శలను పంపిస్తూ ఉండండి.

ఆదరిస్తున్న పాఠకులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాము.

ఒక తప్పును తప్పు అని చెప్పడానికి ప్రతి ఒక్కరూ విద్వాంసులు కానవసరం లేదు. కనీస జ్ఞానముండాలి. ఉమర్(రజి)వారు మహర్ విషయంలో హద్దును నియమించబోతే ఓ వృద్ధురాలు ఆయన(రజి)ను అందరిలో నిలదీశారు. రెండు రెళ్ల నాలుగు అనడానికి బదులు ఒకవేళ ఎవరైనా రెండు రెళ్ళు ఆరు అంటే, విన్నవాడు చిన్న పిల్లాడయినా సరే, అది తప్పు అంటాడు. అలా అనకుండా, ఆ కుర్రాడు ఓ గణిత విద్వాంసున్ని తీసుకువచ్చి, అతని చేత చెప్పించవలసిన అవసరం లేదు.

దేవుడు లేడని చెప్పే నాస్తికునికి, మన 'శాంతిబాట'లోని **'నాస్తికుని ప్రశ్న'**, **'జ్ఞానం-అజ్ఞానం'** శీర్షికలు అసహనానికి గురిచేసినా ఆలోచింప జేస్తాయి. ముస్లిములను టెర్రరిస్టులుగా ప్రచారం చేసే అవినీతిపరులు, **'టెర్రరిజం'** శీర్షికను చదివితే తట్టుకోలేరు. డార్విన్ సిద్ధాంతాన్ని నమ్మేవారికి, శాంతిబాటలో ఆ సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తూ ఆధారాలతో చూపిస్తున్న వ్యాసాలు వారి అహాన్ని దెబ్బతీస్తాయి.

నిజం నిష్ఠూరంగా ఉంటుంది. ఎవరో బాధపడతారని సత్యాన్ని దాచలేము. తోటి సోదరునికి ముల్లు గ్రుచ్చుకున్నప్పుడు, దానిని మనం తీస్తుంటే, మన సోదరునికి కొద్దిగా బాధ కూడా కలుగుతుంది. అతనికి ఆ స్వల్ప బాధను కలిగించే ఉద్దేశ్యంతో ముల్లును తీయడానికి ప్రయత్నించలేదు కదా! మన సోదరునికి మేలు జరగాలనేది మన సంకల్పం.

అయినా సరే, ఎలాంటి విమర్శనైనా పంపండి. పంపే ముందు ఓసారి ఆలోచించండి.

సందేహాలను తీర్చుకోవడానికి కొందరు సోదరులు ఫోన్ చేస్తూ ఉంటారు. వ్యక్తులను దృష్టిలో పెట్టుకోకుండా, వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని సమాధానం ఇవ్వడం జరుగుతుంది. కాని ఆ సమాధానం ఆ వ్యక్తి కొరకు మాత్రమే. అందరి కొరకే అయితే, ఆ విషయాన్ని పత్రికలోనే అందిస్తాము. కాని ఓ వ్యక్తి మేమిచ్చిన సమాధానంలో, కొంత భాగం చెప్పకుండా దాచి, మిగిలినది మాత్రమే చెప్పి 'శాంతిబాట' టీమ్ గురించి దుష్ప్రచారం చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది.

'కాకిపిల్ల కాకికి ముద్దు' అన్న సామెత అందరికీ తెలిసిందే. బిడ్డ ఏ రంగులో నున్నా సరే, ఎలా ఉన్నా సరే ఏ తల్లికైనా తన బిడ్డ ముద్దుగానే ఉంటుంది.

కొన్ని సందర్భాలలో ఈ సామెతను వాడటం జరుగుతుంది. ఏ సామెతలనైనా, ఉపమానాలనైనా చెప్పేది భావాన్ని వ్యక్తం చేయడానికే. అంతేగాని తల్లి కాకిలా ఉందని, ఆ బిడ్డ 'కాకిపిల్ల'లా ఉందని చెప్పినట్లు కాదు. ఆ విధంగా కూడా వితండవాదం చేసేవారున్నారు.

ఓ ప్రముఖుడు స్టేజిపై తన బిడ్డచేత పాడిస్తే, వెంటనే వేరే దాయీలు అదే పనిచేస్తున్నారు అని చెప్పిన విషయంలో, ఎంత గుడ్డిగా సదరు వ్యక్తిని అనుకరణ చేస్తున్నారో, ఆ అనుకరణ ఏ స్థాయిలో ఉందో తెలియజేయాలని చెప్పడం జరిగిందిగాని పిల్లల చేత స్టేజీపై ఏమీ చెప్పించకూడదని మేము అనలేదు. మరోసారి శాంతంగా చదివితే ఆ విషయాన్ని అర్థం చేసుకో గలుగుతారు.

**అభిప్రాయాలను పర్సనల్‌గా తెలియజేయాలనుకునేవారు**

**డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు (అబ్దుల్ కరీమ్)ని ఫోన్‌లో సంప్రదించడంగాని (నెం. 9491103017) లేదా**

velugubaata@gmail.com, srinagireddi@gmail.com **కు మెస్సేజ్ పంపండి.**

ఇలాంటివన్నీ ఓ ప్రత్యేకమైన చోటనుండే వస్తున్నాయి. వాటిని పెద్దగా పట్టించుకోనవసరం లేకపోయినప్పటికిని, వివరణనిస్తున్నాము.

ఎవరైనా ఓ వ్యక్తి తప్పుగా చెప్పకపోయినా, అతనిపై చెడుగా ప్రచారం జరిగితే, ఆ ప్రచారాన్ని మనం ఖండించాలి. అలాగే ఆ వ్యక్తి తప్పు చేస్తే, అప్పుడు కూడా ఆ వ్యక్తి తప్పును చెప్పగలగాలి. ఉదాహరణకు క్రిందటి సంవత్సరం డా॥ జాకిర్ నాయిక్‌గారు టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్నారంటూ ఓ వ్యక్తి 'ది హిందూ' అనే ఇంగ్లీష్ పేపర్‌లో సెంటర్ పేజీలో ఇచ్చిన వ్యాసంలో విమర్శించారు. అది నిజం కాదని, సందర్భాన్ని వదిలేసి, డా. జాకిర్ నాయిక్ గారి మాటలను అతను వక్రీకరించాడని వివరిస్తూ 'ది హిందూ' ఎడిటర్ గారికి ఈ శాంతిబాట టీమ్‌లోని ఓ సభ్యుడు లేఖ పంపించడం జరిగింది. వారు దాన్ని ఇన్‌బాక్స్‌లో పబ్లిష్ చేయడం కూడా జరిగింది.

అదే వ్యక్తి పబ్లిక్ స్పీచ్‌లో పొరపాటుగా ఏదైనా మాట్లాడితే, ఆ తప్పును ఎత్తి చూపించడానికి కూడా వెనుకాడమని తెలియజేస్తున్నాము. ఒక టీచర్ తప్పుగా చెబితే, ఆ విషయం స్టూడెంట్‌కు తెలియకపోవచ్చు. 'మా టీచరుగారు బాగా చదువుకున్నవారు, జ్ఞానమున్నవారు, వారు తప్పు చెప్పే అవకాశం లేదు'అనే భావనలో ఉంటాడు. ఆ స్టూడెంట్ మైండ్‌లో టీచర్ చెప్పిన తప్పు అలాగే ఉండిపోతుంది. ఒక ఎక్కాన్ని (table) తప్పుగా నేర్చుకుంటే, అతను చేసే లెక్కలన్నీ తప్పులే అవుతాయి. ఆ తప్పును సరిదిద్దితే అతనికి మేలు చేసినవారం అవుతాము.

అంతేగాని ఆ 'టీచర్'ని, ఆ స్టూడెంట్ దృష్టిలో చులకన చేయాలని మన భావం కాదు. ఆ టీచర్ దృష్టికి కూడా ఆ తప్పును తీసుకెళ్లాలి. వివేకమున్న టీచర్, స్టూడెంట్స్ ముందు తన తప్పును వివరిస్తాడు. తప్పులను అందరూ ఒప్పుకోకపోవచ్చు. కొందరు ఒప్పుకున్నా ఆచరణలో పెట్టక పోవచ్చు. కాని మన ప్రయత్నం మనం చేయాలి. ఇది ప్రతీ ముస్లిమ్‌పై అల్లాహ్ పెట్టిన బాధ్యత. మన ముఖం బావుండకపోతే అద్దాన్ని నిందించ కూడదు.

ఒక విశ్వాసి మరో విశ్వాసికి అద్దం లాంటి వాడని ఇస్లాం తెలియజేస్తుంది. అద్దం మనం ఎలాగున్నామో అలాగే చూపిస్తుంది. అది మనల్ని వెక్కిరించదు.

తప్పును ఖండించినా, ఒప్పును సమర్ధించినా, అది అంతా అల్లాహ్ కొరకే. ఇస్లాం ధర్మం ఒకరి సొత్తు కాదు. ధర్మాన్ని ప్రేమించే వారు మా వ్రాతలను అర్థం చేసుకుంటారు. వ్యక్తిగత అభిమానాలకు పోయేవారు, మా వ్రాతలను అపార్థం చేసుకోవచ్చు. ఒకవేళ ఏ వ్యక్తిపైనైనా గాని, లేదా వ్యక్తులపైగాని విమర్శిస్తూ వ్రాయవలసి వస్తే వారి పేరును ప్రస్తావించడం మా పాలసీ కాదు. కాని టి.వి., ప్రింట్ మీడియాలో ఇస్లాంపై బురద చల్లే కార్యక్రమం జరిగితే మాత్రం, అందుకు కారకులు ఎవరైనా సరే, వారి పేర్లను వివరాలను వ్రాయడం జరుగుతుంది.

'దావా' పేరుతో జరుగుతున్న కార్యక్రమాలలోని లొసుగుల గురించి మాట్లాడితే, 'వీరిలో కూడా ఇటువంటివి ఉంటాయా?' అని అనుకునే అవకాశాన్ని ముస్లిమేతరులకు కలుగజేసినట్లుంది అని ఓ సోదరుడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. శాంతిని కోరే ముస్లిములను టెర్రరిస్ట్‌లు అనడం కంటే ఘోరమైన మాటలు ఇంకేమున్నాయి? అసలు ఇస్లాం ఉన్నదే అపార్థాలనే గాఢ మబ్బుల్లో. ఇందులో ఇటువంటి లొసుగు లున్నాయని, కాని వాటికి ఇస్లాం ధర్మానికి ఎటువంటి సంబంధం లేదని చెప్పగలిగినప్పుడు, అది తెలుసుకున్న ముస్లిమేతరులకి, ఇస్లాం ధర్మంపై అభిమానం పెరుగుతుంది. మాకు వ్యక్తులు ముఖ్యం కాదు. ధర్మం ముఖ్యం. వ్యక్తులు కొంతకాలమే ఉంటారు. కాని ధర్మం ఎల్లప్పుడూ ఉంటుంది. కాబట్టి కొందరి వలన ధర్మంపై మచ్చ పడుతుంటే చూస్తూ, నిశ్శబ్దంగా ఉండలేము. అల్లాహ్ మాకిచ్చిన శక్తి మేరకు, అలాంటివాటిని మేము నిరోధించడానికి ప్రయత్నిస్తాము.

మంచిని బోధించడమే కాదు, చెడును నిరోధించడం కూడా మన బాధ్యతే! స్వర్గానికి సంబంధించిన శుభవార్తలే కాదు, నరకం విషయంలో హెచ్చరికలు కూడా తెలపాలి. ఈ విషయాన్ని ఖుర్'ఆన్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని, మరోసారి ఖుర్'ఆన్‌ను చదవమని సంబంధిత సోదరులకు మనవి చేసుకుంటున్నాము.

అభిప్రాయాలు తెలపడానికి ఫోన్ నెంబర్‌ను, ఎడ్రస్‌ను ఇవ్వడం జరిగింది. ప్రత్యక్షంగా మాతో మాట్లాడవచ్చు. లేదా పరోక్షంగా తమ అభిప్రాయాన్ని పేపర్‌పై వ్రాసి పంపవచ్చు.

ఓ వ్యక్తి గాని, ఓ టీమ్ గాని ఫోన్‌లో ఫలానా విధంగా చెప్పారు అని విన్నప్పుడు, నిజంగా వాళ్ళు అన్నారా? లేదా? అనే విషయాన్ని తెలుసు కోవలసి ఉంది. ఇస్లాం ధర్మంపై కనీస జ్ఞానమున్నవారు ఎవరైనా అదే చేస్తారు. ఒకవేళ అలా చేయకుండా శాంతిబాట టీమ్‌ను అపార్థం చేసుకుంటే, ఆ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము. ఎవరెవరి నియ్యత్ ఎలాంటిదో అల్లాహ్‌కే తెలుసు.

పై విషయాలను పాఠకులందరికీ చెప్పడానికి గల కారణం: 'శాంతిబాట' ఇప్పుడే మొలకెత్తిన ఓ చిన్న మొక్కలాంటిది. ఈ మొక్క ఖుర్'ఆన్ మరియు సున్నత్‌లపైనే ఆధారపడింది. అన్ని వైపరీత్యాలను తట్టుకుంటూ, మహా వృక్షంగా మారి అందరికీ నీడనివ్వాలనేది మా కోరిక. మా కోరికను అల్లాహ్ మన్నిస్తారనే విశ్వాసముంది. మీరు కూడా దువా చేయండి.

**- శాంతిబాట టీమ్**

**Printed by** Md. Athaharullah, **Published by** Md. Athaharullah **Owned by** Velugubaata Educational Society (Regd.No. 569/2008), Samalkot and **Printed at** '*Akash Industries*', G-14, Industrial Estate, Samalkot - 533440 and **Published at** 2-8-31, Kota Bazar, Samalkot - 533440,
**Editor:** Md. Athaharullah , Phone : 9347046090, Email: velugubaata@gmail.com, RNI Title Code APTEL11019

# ఖుర్'ఆన్ అద్భుతాలు




మొదటి భాగం

త్వరలో

హై క్వాలిటీ డివిడిని తెలుగులో మీ కందిస్తున్నవారు :

## ట్రూవిజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ

7-13-11, Opp. AU Outgate (down), 3rd Lane on Left, Chinna Waltair, Visakhapatnam - 17

(Regd. No. 466/2008)

SAANTHIBAATA MONTHLY NOVEMBER 2009 Samalkot-533440 (East Godavari Dist.)
RNI Title code APTEL11019, Dt. 31.03.09

حَدَّثَنَا يَحْيَى بْنُ يَحْيَى قَالَ : قَرَأْتُ عَلَى مَالِكٍ عَنْ سُمَيٍّ، مَوْلَى أَبِي بَكْرٍ، عَنْ أَبِي صَالِحٍ، عَنْ أَبِي هُرَيْرَةَ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ : ((بَيْنَمَا رَجُلٌ يَمْشِي بِطَرِيقٍ، وَجَدَ غُصْنَ شَوْكٍ عَلَى الطَّرِيقِ، فَأَخَّرَهُ، فَشَكَرَ اللهُ لَهُ، فَغَفَرَ لَهُ)).

అబూహురైరా(రజి) ఉల్లేఖనం ప్రకారం అల్లాహ్ యొక్క సందేశహరులు (ముహమ్మద్-స) ఇలా అన్నారు : ఓ వ్యక్తి దారిన పోతుండగా, మార్గంపై ఓ ముళ్ళ కొమ్మను చూశాడు. దానిని తీసివేశాడు. దానిని (ఆ సత్కార్యాన్ని) అల్లాహ్ మెచ్చుకుని, అతనిని క్షమించాడు. (సహీహ్ ముస్లిమ్, నెం. 6669, సంపుటి 6, అధ్యాయం 36)

حَدَّثَنَاه أَبُو بَكْرِ بْنُ أَبِي شَيْبَةَ : حَدَّثَنَا عُبَيْدُ اللهِ : أَخْبَرَنَا شَيْبَانُ عَنِ الْأَعْمَشِ، عَنْ أَبِي صَالِحٍ، عَنْ أَبِي هُرَيْرَةَ عَنِ النَّبِيِّ ﷺ قَالَ : ((لَقَدْ رَأَيْتُ رَجُلًا يَتَقَلَّبُ فِي الْجَنَّةِ، فِي شَجَرَةٍ قَطَعَهَا مِنْ ظَهْرِ الطَّرِيقِ، كَانَتْ تُؤْذِي النَّاسَ)).

అబూహురైరా(రజి) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త(స) ఇలా చెప్పారు : "ప్రజలకు ఇబ్బందిని కలిగించే మార్గంలోని చెట్టును నరికినందుకుగాను, స్వర్గంలో ఆనందిస్తున్న ఓ మనిషిని నేను చూశాను."
(సహీహ్ ముస్లిమ్, నెం. 6671, సంపుటి 6, అధ్యాయం 36)

